RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 20 నవంబర్ 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:143

# ఇందిరమ్మ స్ఫూర్తితో

## మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది

### ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిన సమయంలో ఇందిరా గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎంతో కృషి చేశారు

బ్యాంకుల జాతీయకరణ, అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తెచ్చి పేదలకు భూములు పంచినా, పేదలకు ఇండ్లు కట్టించినా అది ఇందిరమ్మకే సాధ్యమైంది.

పాకిస్థాన్ తో యుద్ధం సమయంలో ధీటుగా నిలబడి ఎదుర్కొన్న ధీశాలి ఇందిరమ్మ

దేశానికి బలమైన నాయకత్వం అందించిన ఘనత ఇందిరాగాంధీ గారిది.

ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది

మహిళలకు పెట్రోల్ బంక్ లు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం

ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలని యజమానులను చేశాం

మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం

ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం

రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం

కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులని చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తుంది

తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలని భావించాం

అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం

ఇందిరమ్మ జయంతి రోజున ప్రారంభించిన ఈ కార్యక్రమం డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేస్తాం

మార్చి 1 నుంచి 8 న మహిళా దినోత్సవం వరకు పట్టణ ప్రాంతాల్లో పంపిణీ చేస్తాం

ఎవరూ ఆందోళన చెందొద్దు.. ప్రతీ ఆడబిడ్డకు చీరను అందిస్తాం

మొదటి విడతలో 65 లక్షల చీరలు పంపిణీ చేయబోతున్నాం

చీరల ఉత్పత్తికి సమయం పడుతున్న నేపథ్యంలో రెండు విడతలుగా చీరలను పంపిణీ చేస్తున్నాం

మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి

మీరే బ్రాండ్ అంబాసిడర్ గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలి..

## మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్‌కు

### అమెజాన్‌తో ఒప్పందానికి సంప్రదింపులు

వార్తా 3 లో

## తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీల అమలుకు కృషి

# మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాబలం ప్రతినిధిహైదరాబాద్ నవంబర్ 19** తెలంగాణ బిసిసంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఉద్యమ నాయకుడు పొన్నం ప్రభాకర్ ని కలిసి తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీల అమలు పై చర్చించటం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నేను తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ సభ్యుడిని అని హామీల అమలు భాధ్యత నా పైన ఉన్నది ఇప్పటికే ఆలస్యం అయినది ఇప్పుడు తప్పకుండా ముఖ్య మంత్రి తో త్వరలోనే మాట్లాడి హామీల అమలు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర కమిటీ డా.చీమ శ్రీనివాస్ చైర్మన్. సురేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి జగన్ యాదవ్. వీరస్వామి. భాను ప్రకాశ్ రెడ్డి. జానకి రెడ్డి. పుట్నాల కృష్ణ.ఇందర్ కుమార్.మాణిక్యం. జగన్. శ్రీధర్ తస్దితరులు పాల్గొన్నారు.



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** ఏఐసీసీ ఇంచార్జ్ కార్యదర్శి సచిన్ సావంత్ కి స్వాగతం పలికిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్..

ఏఐసీసీ ఇంచార్జ్ గా సచిన్ సావంత్ నియామకం అయ్యాక మొదటిసారి హైదరాబాద్ కు విచ్చేసిన సందర్భంగా ఆయనను కలిసి సత్కరించి తెలంగాణ కు స్వాగతం పలికిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

## మైనారిటీ సోదరులు బీజేపీ లో చేరిక ద్వారా పార్టీకి మరింత శక్తి : రాంచందర్ రావు



హైదరావ్బాద్ నవంబర్ 19 ,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, మైనారిటీ మోర్చా అధ్యక్షుడు . జగమోహన్ నాయకత్వంలో, మైనారిటీ సోదరులు బీజేపీ లో చేరారు. ఈ చేరిక ద్వారా పార్టీకి మరింత శక్తి లభిస్తుందని విశ్వసిస్తున్నట్లు రాంచందర్ రావు పేర్కొన్నారు. వారి మద్దతుతో, పార్టీలో నూతన జోష్, ఉత్సాహం తీసుకువస్తుందన్న ఆశ బావాన్ని వ్యక్తం చేసారు..పార్టీలో చేరిన ప్రతి సభ్యుడిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామన్నారు.

# ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన.. మహేష్ కుమార్ గౌడ్ , ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట ప్రజాబలం ప్రతినిధి:** భారత రత్న, ఉక్కు మహిళ మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారి జయంతి సందర్భంగా... అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన.. టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ,శ్రీ మహేష్ కుమార్ గౌడ్

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట పట్టణంలో దివంగత నేత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన... టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు , అచ్చంపేటకు నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా వారికి క్యాంప్ ఆఫీస్ కు ఆహ్వానించి ఘన స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మరియు పార్టీ శ్రేణులు...

అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల అలంకరణ కార్యక్రమ%శీ% అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడడం జరిగింది ...

ఇందిరమ్మ... ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతం. ఈ ప్రజా పాలనకు... ఆమెనే స్ఫూర్తిదాయకం.

ఉక్కు మహిళ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా... ఆ మహానాయకురాలికి ఘన నివాళి..

పేదల అభ్యుదయం, దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కుమహిళ, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆ మహనీయురాలికి ఘనంగా నివాళు లర్పించారు.

స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి రోజున జరుపుకునే 'జాతీయ సమైక్యతా దినోత్సవం' సందర్భంగా ప్రజలందరికీ ముఖ్యమంత్రి గారు శుభాకాంక్షలు తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్,

ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి, దర్గా కమిటీ చైర్మన్ రఫీ

విజయ డైరీ చైర్మన్ నర్సాయా యాదవ్ మాజీ ఎంపీపీ రామనాథం

మండల పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి , వెంకట్ రెడ్డి, పట్టణ నాయకులు మున్సిపాలిటీ కౌన్సిలర్లు స్థానిక సీనియర్ నాయకులు వివిధ మండలాల నాయకులు , పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

భారత్ రత్న, మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ గారి 108వ జయంతి సందర్భంగా అచ్చంపేట లో ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గాంధీ కుటుంబం లేకుండా దేశానికి స్వాతంత్ర్యం లేదు అని నేడు బీజేపీ కేంద్ర ప్రభుత్వం గాంధీ, నెహ్రూ కుటుంబ చరిత్రపై అపవాదులు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇందిరా గాంధీ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మహిళగా గుర్తింపు పొందారని మన శత్రు దేశమైన పాకిస్తాన్ పై ఇందిరమ్మ విజయం సాధించి బాంగ్లాదేశ్ ఏర్పాటు చేయడంలో విజయం సాధించారని, ఆమె ప్రపంచంలో శక్తి వంతమైన మహిళగా గుర్తింపు పొందడం దేశంలో అపార ఖాలిగా వాజపేయి లాంటి ప్రతిపక్ష నేతలు సైతం మెచ్చుకునే స్థాయిలో పాలన సాగించారని అన్నారు.

ఇందిరమ్మ తన పాలనా కాలంలో గరిబీ హఠావో నినాదంతో పేదలకు మంచి చేసేందుకు ఎంతో కృషి చేశారని బ్యాంక్ ల జాతీయకరణ, భూముల పంపిణీ, రాజ భరణల రద్దు, 20 సూత్రల పథకం, పేదలకు కూడు, గూడు, గుడ్డ లాంటి కనీస అవసరాలను తీర్చడం లాంటి అనేక అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. నేడు మోడీ, షా నేతృత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం గాంధీ, నెహ్రూ కుటుంబలపై దుష్ప్రచారం చూస్తున్నాయి, తప్పుడు సమాచారం తో యువత ను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన విమర్శించారు.

నెహ్రూ, గాంధీ లేకుండా వారి త్యాగాలు లేకుండా నేడు భారత దేశానికి స్వాతంత్ర్యం రాలేదని ఆయన అన్నారు..

నేటి యువత కు కాంగ్రెస్ పార్టీ చరిత్ర, ఇందిరమ్మ త్యాగాలు, నెహ్రూ, గాంధీ కుటుంబాల గురించి తెలుసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ హత్యకు గురై నాలుగు దశాబ్దాలు దాటినా కూడా ఇంకా దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని అన్నారు. ప్రజల నుంచి గాంధీ కుటుంబాన్ని విడదీయలేరని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు మంచి చీరలు అందించడం హర్షణీయమని అన్నారు.

## దేశానికి రోల్ మోడల్ తెలంగాణ:

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్ డిజిటల్ పాలనలో దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ ను నిలబెట్టాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మెటా–మీసేవ భాగస్వా మ్యంతో రూపొందించిన మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్ ప్లాట్‌ఫామ్‌ను ఆయన బంజారాహిల్స్ తాజ్ కృష్ణాలో ప్రారంభించారు. గవర్నెన్స్ అనేది ప్రజలను దూరంగా ఉంచే రాచరిక ధోరణి కాదని, ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేస్తూ ప్రతి సేవను వారి గృహాల ముందువరకు తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ దిశ శ్రీధర్ బాబు అన్నారు. గత బీఆర్ఎస్ పాలన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నడిచిందని, ప్రజల భాగస్వా మ్యంతో టెక్నాలజీ ఆధారిత గుడ్ గవర్నెన్స్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. టెక్నాలజీని కేవలం సాఫ్ట్‌వే ర్‌గా కాకుండా సమానత్వ సాధనంగా చూస్తున్నామని, రాష్ట్రంలోని చివరి వ్యక్తి వరకూ టెక్నాలజీ ప్రయోజ నాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏటా 10 లక్షల మంది యువతకు ఏఐ శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని చెప్పారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో తెలంగాణ ఇప్పటికే బెంచ్‌మార్క్‌గా నిలిచిందని మంత్రి వివరించారు.దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారంగా తెలంగాణ డిజిటల్ ఎక్స్ఛేంజ్, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుచేసినప్రత్యేకతతెలంగాణదేనని అన్నారు.

ప్రజాబలం

20 నవంబర్ 2025 గురువారం

## ఐబొమ్మ రవి ప్రశ్నలకు సమాధానం ఏదీ

రవి అలియాస్ ఐబొమ్మ రవి అరెస్టు తర్వాత ఆయన చుట్టూ సోషల్ మీడియాలో విపరీతంగా చర్చ నడుస్తోందిపైరసీ, డాటా చోరీ, కాపీ రైట్ వంటి నేరాలకు రవి పాల్పడినట్టు పోలీసులు చెబుతుండగా, చిత్రంగా అదే సమయంలో ఆయనకు మద్దతుగా సోషల్ మీడియాలో పోస్టులు పెద్ద సంఖ్యలో వస్తున్నాయి నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి, అదీ సినిమా పైరసీ, డాటా చోరీ వంటి నేరాలకు పాల్పడ్డాడని చెబుతున్న ఇమంది రవికి మద్దతుగా నెటిజన్లు పోస్టులు పెట్టడం ఇప్పుడు పెద్దఎత్తున చర్చనీయాంశంగా మారింది.ముఖ్యంగా సోషల్ మీడియాలో " సపోర్టు రవి, వియ్ సపోర్టు రవి" అంటూ కామెంట్లు పెడుతున్నారు..ఐ బొమ్మ, బప్పం వెబ్‌సైట్ల నిర్వాహకుడు ఇమంది రవిని అరెస్టు చేసి ఆయన దగ్గర్నుంచి హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు, ల్యాప్ టాప్ లు స్వాధీనం చేసుకుని విశ్లేషించగా.. కీలక విషయాలు తెలిశాయని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రకటించారు."రవి వద్ద 21వేల సినిమాలు, 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డాటా ఉంది" అని సజ్జనార్ చెప్పారునేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి అరెస్టు అయితే, ఇలా పాజిటివ్ కామెంట్లు రావడం, పోస్టులు పెట్టడంపై సోషల్ మీడియాలోనూ చర్చ నడుస్తోంది.సినిమా పైరసీని సమర్థించడం లేదని చెబుతూనే, సినిమా టికెట్ రేట్ల అంశాన్ని ప్రస్తావిస్తున్నారు నెటిజన్లు.సినిమా టికెట్ల రేట్లు ఎక్కువగా ఉంటున్నాయని, సినిమా విడుదలైన రెండు వారాలపాటు రేట్లు పెంచడం కారణంగా థియేటర్లకు వెళ్లి చూడటం భారంగా ఉంటోందని సోషల్ మీడియాలో పోస్టు పెడుతున్నారు యూజర్లు.ఇక థియేటర్ కు వెళ్లినప్పుడు అక్కడ పాప్ కార్న్ రేట్లు, కూల్ డ్రింక్స్ రేట్లు ఎక్కువగా ఉంటున్నాయనేది నెటిజన్ల నుంచి వస్తున్న వాదన.సినిమా టికెట్ రేట్లు అందుబాటులో ఉంటే, ప్రజలు పైరసీవైపు వెళ్లే పరిస్థితి ఉండదు కదా.. అని వాదిస్తున్నవారూ ఉన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ప్రభుత్వం నుంచి అనుమతి తెచ్చుకుని మొదటి రెండు వారాలపాటు టికెట్లు రేట్లు పెంచుకునేందుకు వీలుంటుంది. అలాగే పాప్‌కార్న్ రేట్ల విషయంలోనూ జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గిస్తూ 2023లోనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అయినప్పటికీ, పాప్‌కార్న్, బెవరేజస్ లూజ్ సేల్స్ పేరుతో రూ.150 నుంచి రూ.300 వరకు విక్రయిస్తున్నారని చెబుతున్నారు సినీ ప్రేక్షకులు.'రూ.30 ఉండే పాప్ కార్న్ రూ.700 వరకు అమ్ముతుంటే, సినిమాలు ఏ విధంగా చూసేది' అని ప్రభాకర్ చౌటి అనే వ్యక్తి ట్విటర్(ఎక్స్)లో ట్వీట్ చేశాడు.ఇదే విషయంపై సోమవారం మీడియా సమావేశంలో సినీ ప్రముఖులని ప్రశ్నించగా.. వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. ఈ విషయంపై వారు స్పందించకుండానే మీడియా సమావేశం నుంచి వెళ్లిపోయారు.అయితే, సినిమా టికెట్ల రేట్లు అందుబాటులో ఉండాలనేది మా అభిప్రాయం కూడా అని బీబీసీతో చెప్పారు నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు."సినిమా టికెట్ల రేట్లు తగ్గించడానికి మావంతుగా ఎఫ్‌డీసీ తరఫున ప్రయత్నిస్తాం. టికెట్ల రేట్ల విషయంలో అందరితో మాట్లాడి అభిప్రాయం తీసుకుంటాం. టికెట్ రేట్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని మేమూ కోరుకుంటున్నాం" అని చెప్పారు దిల్ రాజు.సినిమా టికెట్ రేట్లను చూపిస్తూ పైరసీ సినిమాలు చూస్తామని చెప్పడం ఏ మాత్రం సహేతుకంకాదని రాజు అన్నారు.మరోవైపు, రవికి మద్దతుగా మీమ్స్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు కొందరు యూజర్లు. శివాజీ సినిమాలో.. రజనీకాంత్ అరెస్టు అయ్యాక పోలీసులు కొడుతున్న సీన్‌ను స్పూఫ్ చేసి.. రవిని కొట్టలేమంటూ చెబుతున్నట్లుగా మీమ్స్ చేసి పెట్టారు కొందరు సోషల్ మీడియా యూజర్లు.మీమ్స్, సోషల్ మీడియాలో రవికి మద్దతుగా పోస్టులు పెట్టడాన్ని స్వయంగా హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ మీడియా సమావేశంలో ప్రస్తావించారు."అతను సినిమాలు పైరసీ చేసి ఉచితంగా మీకు చూపిస్తున్నారని అనుకుంటున్నారు. కానీ, వెబ్‌సైట్ల ద్వారా మీ వ్యక్తిగత డాటాను తీసుకోవడంతో సైబర్ క్రైమ్స్, ఏదో ఒక క్రైమ్‌కు గురయ్యే అవకాశం ఉంటుంది" అని చెప్పారు.సమాచారం అంతా డాటా వెబ్‌లో ఉంటుందని, సైబర్ నేరగాళ్లు డాటా వాడుకునే అవకాశం ఉందంటూ హెచ్చరించారు సజ్జనార్.రవి అరెస్టుపై సినీ ప్రముఖులు స్పందించారు. పైరసీ కారణంగా సినీ పరిశ్రమ ఎంతో నష్టపోతోందని చెప్పారు."నకిలీ విత్తనాలు, నకిలీ మందులు ఎలా హానికరమో, పైరసీ సినిమాలు అదే స్థాయిలో హానికరం. ఉచితంగా సినిమాలు చూస్తున్నామని జనం భావిస్తున్నారు. కానీ, దాని చాటున వ్యక్తిగత డాటాను వారు సేకరిస్తున్నారు. ఈ విషయం గుర్తించాలి" అని బీబీసీతో చెప్పారు నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు.ఐబొమ్మ రవి సినిమా పైరసీ కాపీలను వెబ్‌సైట్లలో పెడుతున్నాడనీ, వేరొకరి సొత్తును చోరీ చేస్తున్నాడనీ అన్నారాయన. ఈ విషయంలో అతనేమీ రాబిన్ హుడ్ కాదని అభిప్రాయపడ్డారు.తెలుగు చిత్ర పరిశ్రమ తరఫున తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ యాంటీ పైరసీ సెల్ నుంచి సినిమా పైరసీకి వ్యతిరేకంగా పోరాడుతున్నట్లుగా చెప్పారు నిర్మాత దిల్ రాజు."ప్రతి సినిమాకు ఎంతో కష్టం ఉంటుంది. దాన్ని ఇల్లీగల్‌గా చూడటం మానేసి మూడు వారాల తర్వాతనో, నాలుగు వారాల తర్వాతనో ఓటీటీలో కూడా చూడొచ్చు" అని దిల్ రాజు చెప్పారు.లైట్‌మెన్ నుంచి థియేటర్ బయట వాచ్‌మెన్ వరకు ఎంతోమంది సినీ ఇండస్ట్రీ మీద ఆధారపడి జీవిస్తున్నారని నటుడు చిరంజీవి అన్నారు. అలాంటివారి శ్రమను దోచుకోవడం సరికాదని చెప్పారు.ఐబొమ్మ రవి అరెస్టు సినిమా సూపర్ హిట్ సీన్‌లా ఉందని దర్శకుడు రాజమౌళి అన్నారు. తనను పట్టుకోలేరని ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకులు పెట్టిన పోస్టును ప్రస్తావించారు.వారు సవాల్ చేస్తే, పోలీసులు చాలెంజింగ్‌గా తీసుకుని రవిని అరెస్టు చేశారని అన్నారు రాజమౌళి."ఏదీ ఉచితంగా రాదు. సినిమాలు ఉచితంగా చూస్తున్నామని ప్రజలు అనుకుంటున్నారు. వెబ్‌సైట్ల నిర్వాహకులకు డబ్బును ప్రజలే ఇస్తున్నారు. పర్సనల్ డాటాను విక్రయించడం ద్వారా ఇస్తున్నారు. పేరు, ఫోన్ నంబరు, ఆధార్ నంబరు ఇవ్వడం ద్వారా వాటిని నేరగాళ్లకు అమ్ముకుంటున్నారు" అని అన్నారు రాజమౌళి.సినిమా పరిశ్రమకంటే కూడా ప్రజలే ఎక్కువ నష్టపోతున్నారని రాజమౌళి అభిప్రాయపడ్డారు.రవిని అరెస్టు చేసిన పోలీసులు ఆయనపై బీఎన్ఎస్, ఐటీ, కాపీరైట్ చట్టాల కింద కేసులు నమోదు చేశారు.వీటి కింద నేరం రుజువైతే ఉల్లంఘన తీవ్రతనుబట్టి మూడేళ్ల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానాలు పడే అవకాశం ఉంది.ఇమంది రవిపై ఐటీ యాక్టులోని 66సీ, 66ఇ కింద కేసులు పెట్టారు పోలీసులు. భారత న్యాయ సంహితలోని 318(4) ఆర్/డబ్ల్యూ 3(5), కాపీ రైట్ యాక్టు 63, 65 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.మోసపూరితంగా వేరొకరి ఐడెంటిటీని దొంగిలించడం.. డిజిటల్ సిగ్నేచర్, పాస్‌వర్డ్, ఇతరత్రా ముఖ్యమైన ఐడీలు దొంగిలించారనే అభియోగాలపై ఐటీ యాక్టులోని 66సీ సెక్షన్ కింద కేసు పెడతారు. నేరం రుజువైతే మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.లక్ష వరకు జరిమానా పడే అవకాశం ఉంది.ఐటీ చట్టంలోని సెక్షన్ 66ఇ అనేది గోప్యతకు సంబంధించినది. ఎవరైనా వ్యక్తి అనుమతి లేకుండా వారి ప్రైవేటు ఫోటోలు తీసుకోవడం, వేరొకరికి పంపించడం ఈ సెక్షన్ కింద నేరంగా పరిగణిస్తారు.దీనికింద నేరం రుజువైతే మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా రూ.2లక్షల వరకు జరిమానా లేదా రెండూ కలిపి విధించే అవకాశం ఉంది.బీఎన్ఎస్ చట్టంలోని 318(4) సెక్షన్ మోసానికి సంబంధించినది. తప్పుడు పద్ధతుల్లో వ్యక్తులను ప్రభావితం చేసి వారి ఆస్తిని తీసుకుని ఎవరికైనా అప్పగించడం ఈ నేరం కిందకు వస్తుంది.318(4) సెక్షన్ కింద నేరం రుజువైతే గరిష్ఠంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది.కాపీరైట్ చట్టం సెక్షన్ 63 ఉల్లంఘించినట్లుగా నేరం రుజువైతే కనిష్ఠంగా ఆరు నెలలు, గరిష్ఠంగా మూడేళ్ల వరకు జరిమానాతో కలిపి శిక్ష పడే అవకాశం ఉంది.ఇక ఇదే చట్టంలోని సెక్షన్ 65 కింద నేరం రుజువైతే రెండేళ్ల వరకు జైలు, జరిమానా పడే అవకాశం ఉంది.

## జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి లో ఘనంగా ఇందిరా గాంధీ 108 వ జయంతి వేడుకలు



**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** ఈ ప్రపంచం గుర్తించిన గొప్ప నేత ఇందిరా గాంధీ

ఆమె కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం

సంగారెడ్డి, మెదక్ జిల్లా ప్రజలకు ఇందిరా గాంధీ గారి తో ప్రత్యేక అనుబంధం ఉంది

మెదక్ పార్లమెంట్ నుండి ఎంపి గా గెలిచి ప్రధాని అయ్యారు

అప్పటి మెదక్ జిల్లా కాంగ్రెస్ అగ్ర నేతలు రామ్ చంద్రా రెడ్డి, బాగా రెడ్డి ల కోరిక మేరకు ఇక్కడి నుండి ఎంపి గా పోటీ చేసి గెలిచారు

ఇందిరా గాంధీ గారు ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలి, ఉద్యోగాలివ్వాలనే సంకల్పం తో సంగారెడ్డి కి ఆర్డినెన్సు ఫ్యాక్టరీ తెచ్చారు

( భారత్ డైనమిక్స్ లిమిటెడ్) తెచ్చారు, ఇక్రిశాట్ తెచ్చారు

ఈ దేశం లో ప్రధాన మంత్రి గా ఇందిరా గాంధీ గారు చేపట్టిన సంస్కరణలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయి.

గరిభి హాటావో నినాదం తో ఈ దేశం లో పేదరికాన్ని పారదోలారు.

ఈ దేశం లోని భూమి లేని నిరుపేదలకు , రైతుల కు భూములు పంచారు

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు పంచారు

రోటీ , కపడా ఔర్ మకాన్ నినాదం తో దేశం లోనినిరుపేదల స్థితిగతులను మార్చే కృషి చేశారు.

బీజేపీ నాయకులను నేను ఒకటే ప్రశ్నించదలుచుకున్న

చాలా సార్లు మోడీ , అమిత్ షా, బీజేపీ నేతలు మాట్లాడు తుంటారు

ఈ దేశం కోసం రక్తం ఇస్తా ప్రాణం ఇస్తాం అని బీజేపీ నేతలు అంటారు.

కానీ ఏ బీజేపీ నాయకుడు ఇంతవరూ ఎవరు ఈ దేశం కోసం రక్తం ఇవ్వలేదు, ప్రాణం ఇవ్వలేదు ఈ దేశం కోసం తన రక్తాన్ని , ప్రాణాలను ఇవ్వడానికి తాను సిద్ధం అని ఇందిరా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు

కేవలం మాటలు చెప్పడం కాదు ఆమె అన్నట్లుగానే

ఈ దేశం కోసం తన రక్తాన్ని, ప్రాణాలు అర్పించిన వ్యక్తి ఇందిరా గాంధీ

దేశం కోసం బీజేపీ నాయకులు ఎవరైనా తన రక్తాన్ని , ప్రాణాలను అర్పించారా?

## తెలంగాణలో మహిళా సాధికారతకు నూతన దిశ

### ప్రజాభవన్‌లో చారిత్రక ఉమెన్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ మంత్రి సీతక్క సారథ్యంలో మేధావుల సమాలోచన





ప్రజాభవన్‌లో తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దానసరి అనసూయ సీతక్క జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద, బాలల హక్కుల కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఉమెన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, హైదరాబాద్ కలెక్టర్ హరి చందన, సీనియర్ ఐఏఎస్ అధికారులు సీతాలక్ష్మి, అనిత రామచంద్రన్, జి సృజన, శృతి ఓజా, ఐ&పీఆర్ కమిషనర్ ప్రియాంకా ఆల, అదనపు D.G. అభిలష్ బిస్త్‌తో పాటు పలువురు మహిళా IPSలు, బాలల హక్కుల కమిషన్ సభ్యులు, నిపుణులు, మేధావులు, సామాజికవేత్తలు పాల్గొన్నారు.

ఈ కాన్ఫరెన్స్‌లో మహిళలకు ఉపాధి అవకాశాలు, వివక్ష నిర్మూలన, లింగ సమానత్వం, మహిళల భద్రత, ఆరోగ్యం, పోషకాహారం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. నిపుణుల అభిప్రాయాలు, సూచనలు, అనుభవాలను ప్రభుత్వం తెలుసుకుని భవిష్యత్ విధానాల్లో ప్రతిబింబింపజేయాలనే ఉద్దేశంతో రౌండ్ టేబుల్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను పూర్తిగా తొలగించేందుకు నిపుణులు, మేధావులు, అధికారులు ఇచ్చే సూచనలు అత్యంత ఉపయోగకరమవుతాయని పేర్కొన్నారు. మహిళా సంక్షేమం, భద్రత కోసం చట్టాలు ఉన్నప్పటికీ, సమాజపు పోకడల కారణంగా అవి ప్రాక్టికల్‌గా అమలుకావడంలో సమస్యలు వస్తున్నాయనీ, పని ప్రాంతాల్లో మహిళలు ఎదుర్కొనే సమస్యలను చెప్పుకునే అవకాశాలు కోల్పోతున్నారని వివరించారు. ఈ చర్చ రాజకీయ కార్యక్రమం కాదని, మహిళల భవిష్యత్తును నిర్ణయించే చారిత్రక ఘట్టం అని మంత్రి స్పష్టం చేశారు.

విద్య, ఉపాధి, ఉద్యోగాలు, భద్రత వంటి రంగాల్లో మహిళలకు ఏలాంటి సౌకర్యాలు అవసరమో తెలుసుకుని, సమగ్ర నివేదిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో వచ్చిన సూచనలు, సలహాలు ఆధారంగా త్వరలో విస్తృత స్థాయి సదస్సును ఏర్పాటు చేసి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 నాటికి ఒక కొత్త మహిళా విధానాన్ని రూపకల్పన చేస్తామని వెల్లడించారు.

ఆడపిల్లల ఆరోగ్యం, వంద శాతం విద్య సాధన, మహిళల ఆర్థిక స్వావలంబన, మాతృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలో అమలయ్యేలా చూడటం, తండ్రులూ పిల్లల పెంపకంలో భాగస్వామ్యం కావడం వంటి అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. పాఠశాలల్లో అమ్మాయిలను గౌరవించే సంస్కారాన్ని పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. మహిళలు "నా ఆరోగ్యం %-% నా బాధ్యత" అనే భావనతో ముందుకు రావాలని, వారికి తగిన ఆరోగ్య అవగాహన కల్పించే దిశలో చర్యలు తీసుకుంటామని అన్నారు.

నిపుణులతో సబ్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి, ప్రత్యేక సమస్యలు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, వాటి పరిష్కార మార్గాలను గుర్తించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ రోజు జరిగిన సమావేశం తెలంగాణలో మహిళా సాధికారతకు పునాది వేసే తొలి మెట్టుగా నిలిచిపోతుందని మంత్రి సీతక్క విశ్వాసం వ్యక్తం చేశారు.

రేపటి తరం కోసం నేటి మేధోమదనం ఎంతో అవసరమని పేర్కొంటూ, తెలంగాణను మహిళా సాధికారతలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ సమావేశం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి వివేక్ వెంకట స్వామి





**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 19:** మందమర్రి పట్టణంలో బాధిత కుటుంబాలను బుధవారం తెలంగాణ కార్మిక మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ముందుగా షిర్కె ప్రాంతానికి చెందిన తాళ్ల రమేష్ అనారోగ్యం తో చనిపోగా ఆటో డ్రైవర్ సంఘం పట్టణ అధ్యక్షుడు మొయ్య రాంబాబు సతీమణి మొయ్య లావణ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోగా బిజెపి నాయకులు రామటేంకి దుర్గరాజు కుమారుడు గుండెపోటుతో చనిపోవడం జరిగింది. అంగడి బజార్ ప్రాంతానికి చెందిన దూలం కనకయ్య గౌడ్ సతీమణి అనారోగ్యంతో చనిపోగా వీరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకులు నోముల రమేష్ గౌడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుదారి శ్రీనివాసును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, బత్తుల రమేష్, పుల్లూరి లక్ష్మణ్, గుడ్ల రమేష్, మాయ తిరుపతి, సట్ల సంతోష్, సోతుకు ఉదయ్, ఆకారం రమేష్, బండి శంకర్ గౌడ్, ఎండీ జేమిల్, సుకూర్, మంకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్‌కు అమెజాన్‌తో ఒప్పందానికి సంప్రదింపులు

మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్‌లు, సోలార్ ప్లాంట్లు, బస్సులు
తెలంగాణ సంప్రదాయానికి అనుగుణంగా చీరెల పంపిణీ
మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి పేరిట
ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ
మహిళా సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్‌లో
ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి







**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్: తెలంగాణవ్యాప్తంగా మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వివిధ వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌సీ) సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు. తెలంగాణలోని ఆడ బిడ్డలకు పుట్టింటి వాళ్లు.. అన్నదమ్ములు సారె చీరె పెట్టడం సాంప్రదాయమని... అలాగే రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డను తోబుట్టువుగా భావించి తమ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి మహిళకు చీర అందిస్తుందని సీఎం అన్నారు. తెలంగాణలోని అర్హులైన కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు సీఎం తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి పేరిట చీరల పంపిణీ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని... ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సీఎం సూచించారు. నవంబరు 19 నుంచి డిసెంబరు 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లోని 18 ఏళ్లు నిండిన మహిళలకు చీరల పంపిణీ పూర్తి చేయాలని.. ఇందుకు 65 లక్షలు అందుబాటులో ఉంచామని సీఎం తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు 35 లక్షలు చీరలు పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారు.

అర్హులైన ప్రతి మహిళకు చీర అందుతుందని... ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన సామాజక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సీపెక్) డాటాను దగ్గర పెట్టుకొని ప్రతి మహిళకు చీర అందెలా చూడాలని.. చీర అందించే సమయంలో ఆధార్‌ను తీసుకోవాలని.. ముఖ గుర్తింపు చేపట్టాలని సీఎం కలెక్టర్లకు సూచించారు.

అవకాశం ఉన్నచోటల్లా మహిళలకు ప్రోత్సాహం..

మహిళల ఉన్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం వడ్డీలేని రుణాల విషయంలో నిర్లక్ష్యం వహించిందని... తాము వడ్డీలేని రుణాలు ఇవ్వడంతో పాటు అందుకు సంబంధించిన నిధులు విడుదల చేసిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానులను చేశామని సీఎం తెలిపారు. యూనిఫాంలు కుట్టే బాధ్యతను అప్పజెప్పడంతో మహిళా సంఘాలకు రూ.30 కోట్ల ఆదాయం సమకూరిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో రూ.534 కోట్ల పనులు చేపట్టామని, ధాన్యం కొనుగోళ్లు మహిళా సంఘాలకే అప్పజెప్పామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శిల్పారామం పక్కన రూ.వందల కోట్ల విలువైన 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని సీఎం అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలనే లక్ష్యంతో అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళల గౌరవం పెంచాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతోందన్నారు. రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ చీరలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక క్రమశిక్షణతో బ్యాంక్‌లు రుణాలు ఇచ్చేందుకు సంఘాల దగ్గరకు వస్తున్నాయని తెలిపారు. 98 శాతం రుణ చెల్లింపుతో సంఘాలు తమ క్రమశిక్షణను చాటుతున్నాయని కొనియాడారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపైనా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని.. వాటిని తిప్పికొట్టాలని సూచించారు. ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలనే ఉద్దేశంతో ఆకాశం రంగును చీరలకు ఎంచుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

మీ పెట్రోల్ బంక్ ఎలా నడుస్తోంది..:

మీ సంఘం ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్ ఎలా నడుస్తోందని నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అధ్యక్షురాలు అరుంధతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగారు. బాగా నడుస్తోందని.. నెలకు రూ.4 లక్షల రాబడి వస్తోందని ఆమె సీఎంకు తెలియజేశారు. ఇతర జిల్లాల నుంచి సంఘాలను అక్కడకు తీసుకెళ్లి వారి పని తీరు.. రాబడిని ప్రత్యక్షంగా చూపాలని కలెక్టర్లకు సీఎం సూచించారు..

డిజైన్లు ఎంతో బాగున్నాయి...

తమకు ఇస్తున్న చీరల డిజైన్లు ఎంతో బాగున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 9 మీటర్లు, 6 మీటర్ల చీరలు తమకు నచ్చినట్లు ఉన్నాయని.... తమకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె సీఎంకు తెలియజేశారు.

మాకు యూనిఫాం ఇచ్చినట్లు ఉంది....

ఇందిరామహిళా శక్తి చీరలు ఇవ్వడం ద్వారా తమకు యూనిఫాం వచ్చిందనే సంతోషం ఉందని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి తెలిపారు. ఈ చీరలు ధరించడం ద్వారా తమ సంఘాల మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఆమె అన్నారు.

## సచివాలయం లో మెగా హార్ట్ హెల్త్ క్యాంప్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని డా. B R అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లోని మూడో అంతస్థులో సెక్రటేరియట్ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం రేనోవా హాస్పిటల్స్ సౌజన్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన AI Based మెగా కార్డియాక్ హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు.

ఈ హెల్త్ క్యాంపు కు దాదాపు 40 మంది రెనోవ హాస్పిటల్ వైద్య సిబ్బంది హాజరై అత్యాధునిక ఎక్విప్ మెంట్ సాయం తో BP , GRBS , ECG , 2D Echo మొదలగు పరీక్షలను నిర్వహించారు . కార్డియాలజీ , జనరల్ ఫీజిషన్ సేవలను free కన్సల్టేషన్ సేవలను ఉద్యోగులకు అందించారు . సచివాలయ ఉద్యోగులు మరియు అధికారులు కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు పెద్ద ఎత్తున హాజరై తమ గుండె పనితీరును తెలియజేసే పరీక్షలను నిర్వహించుకొని , డాక్టర్ల సలహాలు సూచనలు తీసుకున్నారు..

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ..మారుతున్న జీవన శైలిలలో భాగంగా ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు . ఉద్యోగుల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానికుందన్నారు.. సచివాలయ ఉద్యోగులకు హెల్త్ క్యాంపు పెట్టి వైద్య సేవలను , పరీక్షలను ఉచితంగా అందించిన రేనోవా ఆసుపత్రి వైద్య సిబ్బంది ని మరియు ఈ మెగా క్యాంప్ ఏర్పాటుకు కృషిచేసిన సచివాలయ సంఘం ప్రతినిధులను మంత్రి దామోదర్ రాజనర్సింహా అభినందించారు. అలాగే ఎంపీ బలరాం నాయక్ పాల్గొని అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకొని క్యాంపు జరుగిన పనితీరును అభినందించారు..

ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీగిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్ మరియు కార్యవర్గ సభ్యులు, రెనోవా హాస్పిటల్స్ డైరెక్టర్ టీవీ నగేష్ గారు, డాక్టర్ సోహెబ్ అహ్మద్, డాక్టర్ జవహర్ కార్డియాలజిస్టులు, మిస్టర్ రవీంద్రనాథ్ సి ఓ ఓ, డాక్టర్ శివకుమార్, కుమారి నితిజ్ఞ హర్కరా, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ స్టేట్ IT హెడ్, రాఘవేందర్ రెడ్డి ఏఐపిసి, తదితరులు హాజరయ్యారు..

## కోఠి ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిండు గర్భిణీ మిస్సింగ్

హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా మంచాల మండలం , కాగజ్ ఘాట్ విలేజ్ నుండి భర్త శివకుమార్, తల్లి పారేష తో కలిసి గర్భిణీ స్వప్న (25) మంగళవారం డెలివరీ కోసం కోఠి ప్రసూతి హాస్పిటల్ కు వచ్చింది. తరువాత ఆమె ఆసుపత్రి నుండి బయటకు వెళ్లిపోయింది. 24 గంటల్లో డెలివరీ ఉండగా కనిపించకండ వెళ్ళిపోవడంతో కుటుంబ సభ్యులు అందోళనలో పడ్డారు. సుల్తాన్ బజార్ పోలీసులు భర్త శివకుమార్ ఫిర్యాదు తో కేసు నమోదు చేసి , దర్యాప్తు చేస్తున్నారు.

## భారత్, రష్యాలది దశాబ్దాల స్నేహం

వ్యవసాయం, విద్యుత్తు, డిఫెన్స్, సహకార బ్యాంకు రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం
రష్యా బృందంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



భారత్, రష్యా దేశాల మధ్య దశాబ్దాలుగా స్నేహబంధం కొనసాగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు రష్యా బృందం ఆసక్తి చూపడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తుందని, ఆసక్తిని కనబరుస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం సాయంత్రం ప్రజాభవన్లో ఆయన గ్లోబల్ ట్రేడ్ మరియు టెక్నాలజీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (%GTTCI ), VTB% రష్యన్ బ్యాంక్ ప్రతినిధులతో చర్చించారు. వ్యవసాయం, విద్యుత్తు, టెక్నాలజీ రంగాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని డిప్యూటీ సీఎం రష్యా ప్రతినిధి బృందానికి సూచించారు. ఒక సీజన్ లో 1.40 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని వివరించారు. ఫార్మా, ఐటీ రంగాలకు హబ్ గా తెలంగాణ రాష్ట్రం నిలిచిన విషయాన్ని లెక్కలతో డిప్యూటీ సీఎం వివరించారు. మైనింగ్ రంగంలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని 100 సంవత్సరాల పైబడిన చరిత్ర కలిగిన ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి, 45 వేల మంది ఉద్యోగులతో కొనసాగుతున్న విషయాన్ని వివరించారు. సింగరేణి సంస్థ విస్తరణ లో భాగంగా క్రిటికల్ మినరల్ మైనింగ్ దిశగా ముందుకు పోతున్న విషయాన్ని వివరించారు. డిఫెన్స్ రంగంలోనూ హైదరాబాద్ దేశంలోనే ముందంజలో ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామం లాంటిది ఇక్కడ మంచి వాతావరణం, పరిశ్రమలు నెలకొల్పడానికి అవసరమైన భూమి, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, పెద్ద సంఖ్యలో ఇంజనీరింగ్ కళాశాలలు, మంచి నైపుణ్యం ఉన్న తక్కువ ధరకు లభించే మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని డిప్యూటీ సీఎం రష్యా బృందానికి తెలిపారు. 1940 నుంచి ప్రభుత్వ రంగ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా కొనసాగుతుందని, వ్యూహాత్మకంగా హైదరాబాద్ సురక్షిత ప్రాంతమని తెలిపారు. దృఢమైన సహకార బ్యాంకు వ్యవస్థలో టెక్నాలజీ, పెట్టుబడులకు సాదరంగా ఆహ్వానిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. మా శాఖల అధికారులతో కూర్చుని చర్చించి మెరుగైన ఒప్పందాలు జరిగేలా ముందుకు వెళ్లాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని వివరించారు. 2047 విజన్ డాక్యుమెంట్, మూడు ట్రిలియం డాలర్ల ఎకానమీ లక్ష్యసాధన, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మూసి పునర్జీవనం వంటి ప్రణాళికలను రష్యా బృందానికి డిప్యూటీ సీఎం వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రష్యా బృందానికి శుభాకాంక్షలు తెలియజేయాలని వివరించినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, ప్రతినిధి బృందంలో వోల్గా భాష, రష్మీ సలూజ, సంజయ్ కౌశిక్, మోనికా bhanot తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత వరద రహిత నగరంగా అమరావతి

విజయవాడ, నవంబర్ 19, అమరావతిని శాశ్వత వరద రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రణాళికలు రచించింది. అందులో భాగంగా రూ. 2062 కోట్ల అంచనా వ్యయంతో.. గతంలోనే వరద నిర్వహణ పనుల డిజైన్లకు ఆమోదం తెలిపింది. తాజాగా, రూ. 595 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రెండో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించింది. 8,400 క్యూసెక్కుల గరిష్ఠ సామర్థ్యంతో దీన్ని నిర్మించనున్నారు. గతంలో మొదటి పంపింగ్ స్టేషన్‌ను ఉండవల్లి ప్రాంతంలో నిర్మించిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిని శాశ్వత వరద రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం గతంలోనే నిర్ణయం తీసుకుంది. అందుకోసం అమరావతిలో వరద నిర్వహణ పనులకు రూ. 2062 కోట్ల అంచనా వ్యయంతో డిజైన్లకు ఆమోదం తెలిపింది. టీడీపీ మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడే ఈ మేరకు అడుగులు పడ్డాయి. అప్పట్లో 100 సంవత్సరాల వర్షపాతాన్ని ప్రామాణికంగా తీసుకుని.. కొండవీటి వాగు, పాల వాగుల వెడల్పు, లోతులను పెంచాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా మూడు పంపింగ్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించింది. 2014-19 మధ్య ఉండవల్లి వద్ద మొదటి పంపింగ్ స్టేషన్ నిర్మించారు. తాజాగా ఈ రెండో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) టెండర్లు ఆహ్వానించింది.

అమరావతి వరద నివారణ ప్రణాళికలో భాగంగా ఈ రెండో పంపింగ్ స్టేషన్‌ను రూ. 595 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. 8,400 క్యూసెక్కుల సామర్థ్యంతో పనిచేసే ఈ పంపింగ్ స్టేషన్.. ఉండవల్లి పంపింగ్ స్టేషన్ పక్కనే నిర్మిస్తారు. పంపింగ్ స్టేషన్ నిర్మాణంతో పాటు 15 ఏళ్ల నిర్వహణను కూడా గుత్తేదారు సంస్థ చూసుకునేలా నిబంధనలు పొందుపరిచారు. ఈ రెండో పంపింగ్ స్టేషన్‌లో 6 వేల హార్స్‌పవర్ సామర్థ్యం గల.. 13 మోటార్లు ఉండనున్నాయి.అమరావతికి వరద ముప్పు అరికట్టాలంటే ఈ పంపింగ్ స్టేషన్లు కీలకం కానున్నాయి. కొండవీటివాగు అమరావతి మీదుగా ప్రవహించి ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. వర్షాలు కురిసినప్పుడు అమరావతి ఎగువ ప్రాంతాల నుంచి పాలవాగు వంటి ఇతర చిన్న వాగులు.. కొండవీటి వాగులో కలుస్తాయి. అయితే కృష్ణా నదికి వరద లేనప్పుడు.. కొండవీటి వాగులో ఎంత ప్రవాహం వచ్చినా నదిలోకి వెళ్లిపోతుంది. కృష్ణాలో కూడా వరద నీరు భారీగా ఉంటే.. కొండవీటి వాగులోకి వెనక్కి తన్నుతుంది. అప్పుడు వరదలు సంభవిస్తాయి.ఇలా రాజధాని ప్రాంతం వరద ముంపుకు గురికాకుండా.. వరద నివారణ ప్రణాళికను ఏపీసీఆర్‌డీఏ తయారు చేసింది. మిగతా వాగులు, వంకల నుంచి కొండవీటి వాగు వచ్చే వరదను గరిష్ఠంగా 23 వేల క్యూసెక్కులుగా లెక్క గట్టారు. వాటిని కృష్ణా నదిలోకి ఎత్తిపోసేందుకు మూడు పంపింగ్ స్టేషన్లు నిర్మించేందుకు ప్రణాళికలు రచించారు. మొదటి పంపింగ్ స్టేషన్‌ను ఉండవల్లి వద్ద 5,000 క్యూసెక్కుల సామర్థ్యంతో 2019కి ముందే ఏర్పాటు చేశారు. తాజాగా రెండో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు.

**మళ్లీ అమరావతి ఉద్యమం**

వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అమరావతి ఎంతలా నిర్వీర్యం అయిందో తెలుసు. ఇప్పటికీ అప్పటి పరిస్థితులను తలుచుకొని ఆందోళనకు గురవుతున్నారు అమరావతి రైతులు. అందుకే మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చేయాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించి.. ఎవరూ కదిలించలేని స్థితికి చేర్చాలని విన్నవిస్తున్నారు. ఆపై అమరావతిపై వైయస్సార్ కాంగ్రెస్ చేసిన ప్రయోగాల నుంచి విముక్తి కల్పించాలని కూడా కోరుతున్నారు. ఇప్పటివరకు కూటమి ప్రభుత్వంపై సానుకూలంగా ఉన్న అమరావతి రైతులు ఈ విషయంలో మాత్రం.. అవసరం అనుకుంటే ఉద్యమించాలని చూస్తున్నారు. ప్రధాన కారణం నాటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలే.2014లో అధికారంలోకి వచ్చింది టిడిపి ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి అయ్యారు చంద్రబాబు. ఆ సమయంలో అందరి ఏకాభిప్రాయంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేశారు. అయితే పాలన గాడిలో పెట్టేందుకు దాదాపు ఏడాది పట్టింది. ఎందుకంటే అది విభజిత ఆంధ్రప్రదేశ్ కాబట్టి. ఏపీకి రాజధాని లేదు. ఎక్కడి నుంచి పాలన చేయాలో తెలియదు. అటువంటి సమయంలో పాలనను గాడిలో పెట్టి.. అమరావతి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఆపై రాజకీయపరంగా ఎన్నెన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఐదేళ్ల పాలనాకాలం ఇట్టే ముగిసిపోయింది. అయితే రాజధానిని ఎంపిక చేసి పనులు ప్రారంభించిన సీఎం చంద్రబాబు దానికి చట్టబద్ధత కల్పించలేకపోయారు. దీంతో తరువాత అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ అమరావతి తో ఎంతలా ఆడుకోవాలో అంతలా ఆడుకుంది.వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల అంశం తెరపైకి వచ్చింది. కేవలం శాసన రాజధానిగా మాత్రమే అమరావతిని పరిమితం చేసింది వైసిపి ప్రభుత్వం. దీంతో అమరావతికి సేకరించిన వేల ఎకరాలను తిరిగి రైతులకు ఇవ్వలేదు. అలాగని మూడు రాజధానులు కట్టలేదు. అయితే ఆర్ 5 జోన్ అంటూ అమరావతి రైతులు ఇచ్చిన భూములను పేదలకు పని చేసేందుకు నిర్ణయించింది కూటమి ప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న పేదలకు అమరావతిలో ప్లాట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ఆర్5 జోన్ కేటాయింపులను రద్దు చేయాలని అమరావతి రైతులు కోరుతూ వచ్చారు. కానీ ఇంతవరకు కూటమి ప్రభుత్వం నుంచి చలనం లేదు. దీంతో వైసిపి హయాంలో యాక్టివ్ గా పని చేసిన అమరావతి ఐక్య కార్యాచరణ సమితి మరోసారి క్రియాశీలకం అయింది. కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని చూస్తోంది.గతంలో చట్టబద్ధత కల్పించి ఉంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతిని కాదని.. మూడు రాజధానులను అస్సలు తెరపైకి తెచ్చే అవకాశం లేదని నమ్ముతున్నారు

అమరావతి రైతులు. అయితే అప్పట్లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా చట్టబద్ధత కాలేదు. కనీసం ఇప్పుడైనా చట్టబద్ధత కల్పిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు రావని అమరావతి రైతులు భావిస్తున్నారు. పైగా ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామి. ఏపీ విషయంలో కేంద్రం ఉదారంగా వ్యవహరిస్తోంది. ఇటువంటి సమయంలో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే చాలా ప్రయోజనం అని అమరావతి రైతులు భావిస్తున్నారు. ఒత్తిడి పెంచేందుకు అమరావతి ఐక్య కార్యాచరణ సమితి రంగంలోకి దిగింది. చూడాలి కూటమి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో.

# ఫస్ట్ ప్రైవేట్ రైల్వేస్టేషన్

భోపాల్, నవంబర్ 19, (న్యూస్ పల్స్) మన దేశంలో ప్రైవేటు రైల్వే స్టేషన్ ఎయిర్‌పోర్ట్‌ను తలదన్నేలా సౌకర్యాలు కలిగి ఉంటుంది. ఇది రైలు ప్రయాణికులకు లగ్జరీ అనుభూతిని ఇస్తుంది. ఏసీ లాంజ్‌లు, హై స్పీడ్ ఎస్కలేటర్లు, అత్యాధునిక ఫుడ్ కోర్టులు, లగ్జరీ రిటైల్ అవుట్‌లెట్లు, కన్వెన్షన్ సెంటర్ సహా అత్యాధునిక సౌకర్యాలు ఈ రైల్వే స్టేషన్‌లో ఉన్నాయి. ఇప్పటివరకు మన దేశంలో రైల్వేలను ప్రభుత్వమే నిర్వహిస్తూ ఉంటుంది. దేశంలో సుదీర్ఘ చరిత్ర కలిగి ఉన్న భారతీయ రైల్వేలకు సంబంధించి.. అన్నీ కేంద్ర ప్రభుత్వమే చూసుకుంటుంది.

అయితే భారతీయ రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖిస్తూ.. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో గల రాణీ కమలాపతి రైల్వే స్టేషన్ దేశంలోనే మొదటి ప్రైవేట్‌గా నిర్వహిస్తున్న స్టేషన్‌గా నిలిచింది.

ఈ స్టేషన్ రైలు ప్రయాణికులకు అందించే సౌకర్యాలు విదేశీ ఎయిర్‌పోర్టుల్లో అందించే లగ్జరీ సౌకర్యాలకు ఏ మాత్రం తీసిపోకుండా ఉన్నాయిఈ రాణీ కమలాపతి రైల్వే స్టేషన్ ను మొట్టమొదట 2017 జూన్‌లో హబీబ్‌గంజ్ స్టేషన్‌గా ప్రారంభించారు. గోండ్ రాణి గౌరవార్థం ఈ స్టేషన్‌కు రాణీ కమలాపతి రైల్వే స్టేషన్ అనే పేరును 2021 నవంబర్‌లో పెట్టారు. ఇక ఈ రాణీ కమలాపతి రైల్వే స్టేషన్ పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) నమూనాలో పనిచేస్తుంది. ఇక ఈ రైల్వే స్టేషన్‌కు యజమాని భారతీయ రైల్వేలు అయినప్పటికీ.. ఆ స్టేషన్ నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను మాత్రం బన్సల్ గ్రూప్ అనే ఒక ప్రైవేటు కంపెనీ పర్యవేక్షిస్తుందిఈ రాణీ కమలాపతి రైల్వే స్టేషన్ లోపలికి అడుగు పెట్టగానే.. సాంప్రదాయ భారతీయ రైల్వే స్టేషన్ల సందడి కనిపించకుండా.. ఎయిర్‌పోర్ట్ తరహాలో సౌకర్యాలు స్వాగతం పలుకుతాయి. రైలు ప్రయాణానికి ముందు ప్రయాణికుల విశ్రాంతి కోసం విశాలమైన, ఎయిర్ కండిషన్డ్ కన్‌కోర్స్‌లు.. వెయిటింగ్ లాంజ్‌లు ఉంటాయి. ప్లాట్‌ఫారమ్‌ల మధ్య సులభంగా రాకపోకలు సాగించడానికి హై స్పీడ్ ఎస్కలేటర్లు, లిఫ్టులు కూడా ఏర్పాటు చేశారు. ఇక ఈ రైల్వే స్టేషన్‌లో అత్యాధునిక ఫుడ్ కోర్టులు, రిటైల్ అవుట్‌లెట్లు, ఒక హోటల్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఆఫీస్ స్పేస్‌లు కూడా స్టేషన్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేశారు.సోలార్ ఎనర్జీతో నడిచే మౌలిక సదుపాయాలు, 24 గంటల పాటు విద్యుత్, అధునాతన సీసీటీవీ సెక్యూరిటీ వ్యవస్థలు ఈ రాణీ కమలాపతి రైల్వే స్టేషన్‌లో ఉన్నాయి. ఈ న్యూఢిల్లీ?చెన్నై ప్రధాన మార్గంలో ఉన్న ఈ రైల్వే స్టేషన్.. భోపాల్ రైల్వే డివిజన్‌కు ప్రధాన కార్యాలయంగా పనిచేస్తోంది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్, రాజధాని ఎక్స్‌ప్రెస్, శతాబ్ది ఎక్స్‌ప్రెస్, దురంతో ఎక్స్‌ప్రెస్ వంటి దేశంలోనే ప్రముఖ రైళ్లకు ఇది ముఖ్యమైన రైల్వే స్టేషన్‌గా కొనసాగుతోంది.రాణీ కమలాపతి స్టేషన్ కేవలం ఒక రైల్వే స్టేషన్ మాత్రమే కాకుండా.. ఇది ఆధునిక భారతీయ రైలు ప్రయాణానికి ఒక నమూనాగా భావిస్తున్నారు. ఈ మొట్టమొదటి ప్రైవేటు రైల్వే స్టేషన్ సక్సెస్ అయిన తర్వాత.. న్యూఢిల్లీ, అహ్మదాబాద్, ముంబై సీఎస్‌టీ వంటి ఇతర ప్రధాన స్టేషన్లలో కూడా ఇదే తరహా అప్‌గ్రేడ్‌లను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ రైల్వే స్టేషన్ అందిస్తున్న సౌకర్యాలు, సామర్థ్యం కారణంగా.. ప్రయాణికులకు ఇక్కడ అడుగడుగునా వీఐపీ అనుభూతిని కలుగుతుంది.

# లొంగిపోవాలానుకోనే లోపే ఎన్ కౌంటర్

విజయవాడ, నవంబర్ 19 మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మా ఎన్కౌంటర్ తర్వాత సంచలన అంశాలు బయటికి వస్తున్నాయి. లొంగిపోయే ప్రయత్నాల్లో ఉండగానే హిడ్మా, అతని భార్య ఎన్‌కౌంటర్ అయ్యారు. కొద్దిరోజుల క్రితమే ఆయుధాలను అడవిని వదిలేసి హిడ్మా జనజీవ స్రవంతిలో కలవాలనుకున్నారు. ఈలోపే ఏపీ పోలీసుల కాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ మడవి హిడ్మా హతమయ్యారు. కొద్దిరోజుల క్రితం ఛత్తీస్‌ఘడ్ బస్తర్‌లో ఉన్న ఒక విలేఖరికి హిడ్మా లేఖ రాశారు.. ఆయుధాలు విడిచే ముందు తాను కొన్ని అంశాలపై చర్చించాలనుకున్నట్లు జర్నలిస్టుకి రాసిన ఆ లేఖలో పేర్కొన్నారు. తమ భద్రతకు భరోసా కల్పిస్తే సరేండర్ అయ్యేందుకు సిద్ధం అన్నట్లు ఆ లేఖ సారాంశం ఉంది. లొంగుబాటుకు సంబంధించి ఎక్కడ..? ఏ ప్రదేశం అన్నది నిర్ణయించాల్సి ఉందని ఆ లేఖలో హిడ్మా పేర్కొన్నారుతనను కలిసేందుకు ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిందిగా ఆ జర్నలిస్టును హిడ్మా కోరారు. హిడ్మా నవంబర్ 10 న ఈ లేఖ రాసినట్లు ఆలస్యంగా బయటపడింది.. అయితే అందరూ లొంగిపోయేందుకు సిద్ధంగా లేరని సైతం ఆ లేఖలో పేర్కొన్నారు.తన ఆలోచనలతోపాటు నిర్ణయాలపై వీడియో రిలీజ్ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు విలేఖరికి రాశారు. నాలుగైదు రోజుల్లో హిందీతో పాటు తెలుగులోనూ ఒక ఆడియో స్టేట్మెంట్ ఇవ్వనున్నట్లు కూడా ఆ లేఖలో ఉంది. ఆయుధాలు విడిచే ముందు కొన్ని అంశాలు చర్చించాల్సి ఉందని లేఖలో సుధీర్ఘంగా హిడ్మా రాసినట్లు తెలుస్తోంది.ఇంతలోనే ఏపీ బలగాల చేతిలో హిడ్మా ఎన్కౌంటర్‌కు గురయ్యారు. మరోవైపు హిడ్మా ఎన్కౌంటర్ తోపాటు.. మావోయిస్టుల అరెస్టుపై ఏపీ పోలీసులు ఈరోజు అధికారికంగా ప్రకటించనున్నారు. రంపచోడవరం ఏరియా హాస్పిటల్ లో హెడ్మాతోపాటు అతని భార్య రాజే అలియాస్ రాజక్క మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించనున్నారు. పోస్టుమార్టం కోసం కాకినాడ వైజాగ్ నుండి ఫోరెన్సిక్ బృందం రంపచోడవడానికి రానుంది.ఇప్పటికే హిడ్మా మరణ వార్తను ఛత్తీస్‌ఘడ్ లో ఉన్న వారి కుటుంబ సభ్యులకు పోలీసులు చేరవేర్చారు. వారందరూ రంపచోడవరానికి చేరుకున్నారు. పోస్టుమార్టం అనంతరం వారి కుటుంబ సభ్యులకు హిడ్మా మృతదేహాన్ని అప్పగించనున్నారు.

## 5 రోజుల్లో 5 వేలు...

విజయవాడ, నవంబర్ 19, ఇటీవల కాలంలో భారీగా పెరిగిన బంగారం ధరలు దిగివస్తున్నాయి.. ఏకంగా లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెట్టిన ధరలు.. ఆ తర్వాత 10 వేల వరకు తగ్గాయి.. ఈ క్రమంలోనే.. తగ్గినట్లే తగ్గిన బంగారం ధరలు.. మళ్లీ పెరిగి.. తగ్గుముఖం పట్టాయి.. అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గుతుండటంతో దేశీయంగా కూడా ధరలు తగ్గుతున్నాయి.. గత ఐదు రోజుల్లోనే.. బంగారం పది గ్రాములపై రూ.5 వేల వరకు ధర తగ్గింది.. మంగళవారం బంగారం 10 గ్రాములపై రూ.1740 మేర ధర తగ్గగా.. వెండి కిలోపై రూ.5వేల వరకు ధర తగ్గింది. సాయంత్రం వరకు ధరలు స్వల్పంగా తగ్గాయి.. అయితే.. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.. వాస్తవానికి బంగారం, వెండి ధరల్లో నిత్యం హెచ్చు తగ్గులు చోటుచేసుకుంటాయి.. ఒక్కో రోజు బంగారం, వెండి ధర తగ్గితే.. మరికొన్ని రోజులు పెరుగుతూ ఉంటాయి.. తాజాగా. బంగారం, వెండి స్వల్పంగా తగ్గింది. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. బుధవారం (నవంబర్ 19 2025) ఉదయం ఆరు గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి.

24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై రూ.10 మేర ధర తగ్గి రూ.1,23,650 గా ఉంది.

22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములపై రూ.10 మేర ధర తగ్గి రూ.1,13,340 గా ఉంది.

వెండి కిలోపై రూ.5వేల మేర ధర తగ్గి రూ.1,61,900 లుగా ఉంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,650 ఉంటే.. 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.1,13,340 ఉంది.. కిలో వెండి ధర రూ.1,69,900 ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,23,650, 22 క్యారెట్ల ధర రూ.1,13,340 గా ఉంది. కిలో వె5డి ధర రూ.1,69,900 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,23,800 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,13,490 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,61,900 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,24,360 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,13,990 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,69,900 లుగా ఉంది.

కాగా.. ఈ ధరలు ఉదయం వరకు నమోదనవి మాత్రమే.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# జగన్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటీ



కడప, నవంబర్ 19, వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బీహార్ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి పెద్దగా మాట్లాడలేదు. ఆపై తెలంగాణలో సైతం ఆయనకు మింగుడు పడని ఫలితాలు వచ్చాయి. బీహార్లో ఎన్డీఏ కూటమి.. తెలంగాణలో కాంగ్రెస్ కు అనుకూల ఫలితాలు రావడం పై జగన్మోహన్ రెడ్డి ఆందోళనతో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ఏ కూటమిలో కూడా లేరు. జాతీయస్థాయిలో ఎన్డీఏ బలంగా ఉండగా.. ఇండియా కూటమి బలహీనం అవుతోంది. అయితే తక్కువ పార్టీలు ఉన్న ఎన్డీఏ ఎక్కువ బలంతో ఉంది. ఎక్కువ పార్టీలు ఉన్న ఇండియా కూటమి మాత్రం బలహీనంగా ఉంది. అయితే జాతీయస్థాయిలో ఇప్పుడు తెలుగుదేశం క్రియాశీలకంగా ఉంది. అందుకే ఏదో ఒక కూటమిలో చేరాల్సిన అని వార్య పరిస్థితి జగన్మోహన్ రెడ్డిలో ఉంది. అయితే మొన్నటి బీహార్ ఎన్నికలతో తాను ఏ కూటమిలో చేరాలన్న దానిపై ఒక క్లారిటీ కోసం ఎదురు చూస్తూ వచ్చారు జగన్మోహన్ రెడ్డి. మరోవైపు మిత్రుడు కేసీఆర్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ద్వారా పుంజుకుంటారని ఆశించారు. అయితే బీహార్ లో ఎన్డీఏ అధికారంలోకి రావడంతో ఇండియా కూటమి మరింత బలహీనమైంది. తెలంగాణలో కెసిఆర్ పార్టీ ఓడిపోవడంతో ఆప్షన్ లేకుండా పోయిందిరాజకీయంగా ఎటువంటి నిర్ణయం తీసుకునే పరిస్థితుల్లో లేరు జగన్మోహన్ రెడ్డి. ఒకవేళ బీహార్ లోఇండియా కూటమి గెలిచి ఉంటే.. కర్ణాటక కాంగ్రెస్ ద్వారా రాజకీయం నడిపేందుకు జగన్ సిద్ధపడ్డారు. బెంగళూరు నుంచి తనదైన రాజకీయాలు నడిపి జాతీయస్థాయిలో ఇతర పార్టీల మద్దతుతో నెగ్గుకు రావాలని భావించారు. మరోవైపు బీహార్లో తేజస్వి యాదవ్ లాంటి నేతలను కలుపుకొని జాతీయస్థాయిలో సైతం చక్రం తిప్పాలని భావించారు. ఇప్పటికే ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తో జగన్మోహన్ రెడ్డికి మంచి సంబంధాలు ఉన్నాయి. అలాగే పక్క రాష్ట్రమైన తమిళనాడు సీఎం స్టాలిన్తో సైతం సన్నిహితంగానే గడుపుతూ వచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే తేజస్వి యాదవ్, అఖిలేష్ యాదవ్, స్టాలిన్, కేటీఆర్, ఒడిస్సాలో నవీన్ పట్నాయక్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వంటి వారితో జత కలవాలని చూశారు. కానీ ఇప్పుడు బీహార్ ఎన్నికలతో పునరాలోచనలో పడ్డారు. ఇప్పుడే జాతీయస్థాయిలో పావులు కదిపితే బిజెపి పెద్దల ఆగ్రహానికి గురికాక తప్పదని భయపడుతున్నారు.వాస్తవానికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు చేయని ప్రయత్నం అంటూ లేదు. 2019లో టిడిపి దారుణంగా ఓడిపోయింది. కేవలం బిజెపితో కటీఫ్ చెప్పడం వల్లే తమకు ఈ పరిస్థితి ఎదురైందని చంద్రబాబు గుర్తించారు. అందుకు అవసరమైన కార్యాచరణను ప్రారంభించారు. వెంటనే టిడిపి రాజ్యసభ సభ్యులు కూడా బిజెపిలోకి వెళ్లిపోయారు. అదే సమయంలో బిజెపికి కోపం వచ్చి ఎటువంటి పని కూడా చంద్రబాబు చేయలేదు. అయితే చంద్రబాబుతో పోల్చుకుంటే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి బిజెపికి దగ్గర ఎందుకు చేసిన ప్రయత్నాలు ఏవి వర్కౌట్ కాలేదు. అలాగని అప్పట్లో చంద్రబాబు విషయంలో బిజెపియేతర పార్టీలు సైతం సానుకూలంగా ఉండేవి. ఏపీలో ఉన్న ప్రత్యేక రాజకీయ పరిస్థితుల నడుమ చంద్రబాబు అలా ప్రవర్తించేసరికి వారు కూడా సర్దుబాటు చేసుకున్నారు. అయితే బిజెపికి చంద్రబాబు దగ్గరైనా.. ఏపీలో మాత్రం మిగతా రాజకీయ పక్షాలు అంతర్గతంగా చంద్రబాబు వైపే నిలబడ్డాయి. జగన్మోహన్ రెడ్డిని ఒక్క పార్టీ అంటే ఒక్క పార్టీ కూడా సమర్థించలేదు. ఇప్పుడు అదే చంద్రబాబు ఎన్డీఏ లో ఉన్న.. దాని వ్యతిరేక కూటమి అయిన ఇండియా కూటమికి చెందిన ఏపీ నేతలు ఎవరు చంద్రబాబును వ్యతిరేకించడం లేదు. అలాగని జగన్మోహన్ రెడ్డిని సమర్థించడం లేదు. ఇది ఒక విధంగా జగన్మోహన్ రెడ్డికి సంకట స్థితి అని చెప్పవచ్చు.

# డిసెంబర్ 1 నుంచి ప్రజాపాలన వారోత్సవాలు

హైదరాబాద్, నవంబర్ 19, తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల అనంతరం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం సమావేశంలో డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ వారోత్సవాల అనంతరం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ పరంగా 42% రిజర్వేషన్లు కల్పిస్తూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. అయితే మొదట గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది ప్రభుత్వం. మార్చి 31లోపు 15వ ఆర్థిక సంఘం కాలపరిమితి ముగియనుండడంతో అప్పటిలోగా ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది. అలా కుదరకపోతే.. గ్రామాలకు రావాల్సిన దాదాపు రూ.3వేల కోట్ల నిధులు కోల్పోతామని భావిస్తోంది ప్రభుత్వం. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించింది. పార్టీ పరంగానూ 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.దీనిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేస్తోంది. మంత్రివర్గ సమావేశంలో గ్రామీణ పాలనను పునరుద్ధరించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకోవడంతోపాటు.. అధికారులు దీనిపై కసరత్తు ముమ్మరం చేశారు.. అంతా సవ్యంగా జరిగితే.. వచ్చే పది రోజుల్లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. డిసెంబర్ 15లోపు మొత్తం ప్రక్రియ పూర్తిచేయాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 23% బీసీ రిజర్వేషన్లను మొత్తం రిజర్వేషన్లు 50%కు లోపే ఉండేలా గ్రామాల వారీగా పునర్విభజన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేక కమిషన్‌కు రిజర్వేషన్ల ఖరారుపై ఆదేశాలు పంపనుంది. ఈ ప్రక్రియకు వారం రోజులు పట్టే అవకాశం ఉందని అంచనా. కమిషన్ నివేదిక వచ్చేనాటికి రెండు?మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడనుంది.పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితం అయినప్పటికీ, పార్టీ తరఫున పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల ఎంపికలో కనీసం 42% బీసీలను ఇవ్వాలని, అవసరమైతే 60% వరకు అవకాశమివ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జ్‌లకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన మంత్రులకు దిశానిర్దేశం చేశారు.ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ఎన్నికలు పూర్తి చేయకపోతే గ్రామీణ సంస్థలకు కేటాయించాల్సిన రూ.3,000 కోట్ల ఆర్థిక సంఘ నిధులు కోల్పోయే ప్రమాదం ఉందన్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ వేగవంతమైన నిర్ణయం తీసుకుందరిజర్వేషన్లలో 50% పరిమితిని దాటకూడదన్న హైకోర్టు, సుప్రీంకోర్టు సూచనల నేపథ్యంగా ప్రత్యేక కమిషన్‌నే రిజర్వేషన్ల ఖరారుకు బాధ్యుల్ని చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 24న హైకోర్టు పరిశీలన అనంతరం వచ్చే క్యాబినెట్ సమావేశంలో మరిన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు.మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులు విడిగా సమావేశమై జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో వచ్చిన విజయంపై చర్చించారు. ఈ గెలుపు ప్రజలు ప్రభుత్వ పనితీరు పట్ల చూపించిన విశ్వాసానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. బీసీలు, ముస్లింలు, సెటిలర్ల ఓటు బ్యాంక్ పార్టీకి మరింత బలం చేకూర్చుతోందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ విజయం సాధించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు.

# బై ఎలక్షన్స్ కు రెడీ...

హైదరాబాద్, నవంబర్ 19 సోమవారం సుప్రీంకోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ మీద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన తర్వాత.. ఆసక్తికరమైన చర్చ మొదలైంది. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై వేటు పడటం ఖాయంగా కనిపిస్తోంది. ఎమ్మెల్యేల మీద వేటుపడితే తెలంగాణ రాష్ట్రంలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయి.ఇటీవల పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బిజెపి ఎమ్మెల్యే అక్కడి అధికార పార్టీలో చేరారు. అతడి వ్యవహారం ఏకంగా సుప్రీంకోర్టు దాకా వెళ్ళింది. సుప్రీంకోర్టు కీలకమైన తీర్పు ఇచ్చింది. అతడి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఒక రకంగా గులాబీ పార్టీకి అనుకూలంగా మారింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల మీద గులాబీ పార్టీ పదేపదే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కింది . దీంతో సోమవారం సుప్రీంకోర్టు ధర్మాసనం కీలకమైన తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ప్రకారం వారం రోజుల్లో గా తెలంగాణ స్పీకర్ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల వ్యవహారం మీద ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా స్పీకర్ ఎమ్మెల్యేల మీద వేటు వేస్తే.. ఆ స్థానాలలో ఉప ఎన్నికలు వస్తాయి. ఉప ఎన్నికల్లో కచ్చితంగా ఆ ఎమ్మెల్యేలకు అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చుకోవాల్సి ఉంటుంది. ఇచ్చుకోవడం మాత్రమే కాదు వారిని గెలిపించుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచిన జోరు మీద ఉన్న అధికార పార్టీ.. ఈ స్థానాలలో ఎలాంటి అస్త్రాలను ప్రయోగిస్తుంది? అనేది ఆసక్తికరంగా మారింది.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష గులాబీ పార్టీ మొదట్లో జోరు చూపించింది.. ఆ తర్వాత రేవంత్ రెడ్డి ఎంట్రీ ఇవ్వడంతో ఒక్కసారిగా వెనక్కి తగ్గింది. ఆ తర్వాత పరిస్థితి మొత్తం మారిపోయింది. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే రేవంత్ రెడ్డి ఈసారి కూడా గులాబీ పార్టీ గతంలో చేసిన తప్పులను తెరపైకి తీసుకొచ్చే అవకాశం ఉంది.2014 నుంచి మొదలుపెడితే 2023 వరకు గులాబీ పార్టీ అనేక పర్యాయాలుగా ఫిరాయింపులను ప్రోత్సహించింది. టిడిపి నుంచి మొదలుపెడితే వామపక్షాల వరకు ఏ పార్టీని కూడా వదిలిపెట్టలేదు. ఒక రకంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షం అనేది ఉండకుండా కేసీఆర్ చూసుకున్నారు. అయితే ఇదే విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రజల్లోకి తీసుకెళ్తారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పది నియోజకవర్గాలలో ఉప ఎన్నికలు రావాలని గులాబీ పార్టీ కోరుకుంటుంటే.. అధికార కాంగ్రెస్ కూడా అలానే భావిస్తోంది. ఒకవేళ ఈ స్థానాలలో గనక కాంగ్రెస్ పార్టీ గెలిస్తే అప్పుడు పరిస్థితి వేరే విధంగా ఉంటుంది.ఇప్పటికే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓడిపోయి గులాబీ పార్టీ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నది. ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి కాస్త అడ్వాంటేజ్ ఉంటుంది. అలాంటప్పుడు ఈ ఉప ఎన్నికల్లో అయ్యే ఖర్చు గులాబీ పార్టీ భరిస్తుందా? జూబ్లీహిల్స్ మాదిరిగా పరిస్థితి ఎదురైతే ఏం చేస్తుంది? ఇప్పుడు ఈ ప్రశ్నలకే సమాధానం లభించాల్సి ఉంది.

రాజీనామా చేయించే యోచనలో సీఎం

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే బీఆర్ఎస్ నేతలు త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది అని వ్యాఖ్యలు చేశారు. మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని బెదిరింపులకు దిగారు. దీంతో అలర్ట్ అయిన రేవంత్‌రెడ్డి.. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఫిరాయింపులకు తెరతీశారు. దీంతో దానం నాగేందర్, కడియం శ్రీహరితో మొదలైన ఫిరాయింపులు పది మంది వరకు జరిగింది. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు పలువురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తర్వాత సుప్రీం కోర్టు తలుపు తట్టారు. విచారణ జరిపి త్వరగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు మూడు నెలల గడువు ఇచ్చింది. కానీ ఇప్పటికీ విచారణ కాకపోవడంతో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో సుప్రీం కోర్టు స్పీకర్‌పై అగ్రహం వ్యక్తం చేసింది. దీంతో తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపు అంశం మళ్లీ వేడెక్కింది.10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. వారిలో కొంతమందికి మాత్రమే రాజీనామా చేయించి ఉపఎన్నికలకు వెళ్లాలనే ఆలోచన కాంగ్రెస్‌లో నెలకొంది. కానీ ఈ వ్యూహంలో ప్రమాదం కూడా ఉంది. ఒకరిరెండు మంది ఓడిపోతే రాజకీయంగా నష్టం, అందరూ ఓడితే ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతీయొచ్చు. ఈ భయంలోనే సీఎం జాగ్రత్త పడుతున్నారని తెలుస్తోంది. ఫిరాయించిన వారిలో ఏడునుంచి ఎనిమిది మంది తాము ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని స్పీకర్‌కు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇదే సమయంలో విచారణ ఆధారంగా బీఆర్ఎస్ పిటీషన్‌ను తిరస్కరించే అధికారం స్పీకర్‌కు ఉంది. కానీ, దానం నాగేందర్, కడియం శ్రీహరితో రాజీనామా చేయించక తప్పని పరిస్థితి నెలకొందిబీఆర్ఎస్ అధ్వర్యంలో స్పీకర్‌కు ఫిరాయింపు కేసులు ఇప్పటికే పెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యంగా దానం నాగేందర్, కడియం శ్రీహరి కేసుల్లో సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. నిర్దిష్ట కాలమానంలో నిర్ణయం ఇవ్వకపోతే నేరుగా కోర్టే జోక్యం చేసుకునే అవకాశం ఉంది. ఇది స్పీకర్‌పై నేరుగా ఒత్తిడి పెంచుతోంది. మరోవైపు రేవంత్ రెడ్డి తన ప్రభుత్వాన్ని బలోపేతం చేసుకోవాలంటే ఫిరాయింపు అంశాన్ని చట్టపరంగా, రాజకీయంగా సమతుల్యంగా నిర్వహించాలి. ఏదైనా తప్పు నిర్ణయం పార్టీకి నష్టం కాకుండా రాష్ట్రస్థాయిలో ప్రతికూలతను తెచ్చే అవకాశం ఉందని విశ్లేషకుల అభిప్రాయం.ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంశం తెలంగాణ రాజకీయాల్లో కేవలం వ్యక్తుల స్థాయికి పరిమితం కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ నైతికత, పాలన స్థిరత్వంపై పరీక్షగా మారుతోంది. స్పీకర్ తీర్పు ఒకవైపు రేవంత్ రెడ్డి నేతృత్వాన్ని బలోపేతం చేసే అవకాశం ఇస్తే, మరోవైపు చట్టపరమైన ముప్పు కూడా తలెత్తవచ్చు.

# ఇక డిజిటల్ వాట్సప్ సేవలు

హైదరాబాద్, నవంబర్ 19, తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు సేవలను మరింత సులభంగా అందించేందుకు ఒక విప్లవాత్మక చర్యగా మీ సేవా సర్వీసులను వాట్సాప్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రవేశపెట్టింది. ఐటీ ,పరిశ్రమల మంత్రి డి. శ్రీధర్ బాబు లాంఛనంగా ఈ సౌకర్యాన్ని ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చాలా సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తోంది. ఫిర్యాదులు, దరఖాస్తులు వాట్సాప్ ద్వారా చేసుకునే అవకాశం కల్పించింది. ప్రభుత్వ సేవలు చాలా వరకు వాటా?సప్‌లో అందుతున్నాయి. తిరుమల సేవల కూడా వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఇక ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో 'మీ సేవ' సేవలను ఆధునికరించడంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పౌరులు మీ సేవ సెంటర్లకు పదేపదే వెళ్లకుండానే వాట్సాప్ ద్వారా దరఖాస్తుల స్థితి, సర్టిఫికేట్లను నేరుగా చెక్ చేసుకోవచ్చు. దరఖాస్తు ఆమోదం పొందిన వెంటనే సర్టిఫికేట్ లింక్ వాట్సాప్‌లో వస్తుంది. పౌరులు ఆ లింక్ ద్వారా డాక్యుమెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ప్రింట్ చేసుకోవచ్చు. ఈ విధానం ద్వారా మీ సేవ సెంటర్లపై ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందించడం వల్ల ప్రజలకు సమయం, ప్రయాణ వ్యయం ఆదా అవుతాయి. అదనంగా ఆధికారులకు కూడా పని సులభం అవుతుంది. దరఖాస్తు స్థితి రియల్‌టైమ్‌లో కనబడటంతో అవినీతి అవకాశాలు తగ్గిపోతాయని భావిస్తున్నారు. ఇది రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు కొత్త ప్రమాణంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ సౌకర్యాన్ని తెలంగాణ ఐటీ, సేవలు శాఖ రూపొందించింది. సేవలు మొబైల్ ఆధారితంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇప్పటికే 'తీ?హబ్', 'తీ?వర్క్స్', 'తీ?వాలెట్' వంటి పథకాలను విజయవంతంగా నడుపుతోంది. వాట్సాప్ మీ సేవ అందించడంతో ప్రజల చేతుల్లో ప్రభుత్వం అనే నినాదం మరో అడుగు ముందుకేసినట్లవుతోంది. సాంకేతికతను పాలనలో వినియోగించడం తెలంగాణ ప్రభుత్వానికి కొత్త విషయం కాదు. అయితే వాట్సాప్ వేదికగా ప్రభుత్వ సర్టిఫికెట్ల డెలివరీ ప్రారంభం కావడం దేశవ్యాప్తంగా అందరికీ ఆదర్శంగా మారే అవకాశం ఉంది. మెటా , మీసేవా సంయుక్త భాగస్వామ్యంతో అమలులోకి వచ్చిన ఈ కొత్త వ్యవస్థ, 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580కి పైగా సేవలను సాధారణ చాట్ ఇంటర్‌ఫేస్ ద్వారా అందుబాటులోకి తెచ్చింది. వాట్సాప్‌లో మీసేవా సేవలు ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల చేతిలోకి తీసుకువస్తున్నామని శ్రీధర్ బాబుతెలిపారు. ప్రభుత్వం టెక్నాలజీ ద్వారా సమయాన్ని ఆదా చేసి, పారదర్శకతను పెంచుతుందన్నారు. ఈ సర్వీస్ త్వరలో తెలుగు, ఉర్దూ భాషల్లో అందుబాటులోకి వస్తుందని, వాయిస్ కమాండ్ ఫీచర్‌తో కూడా ప్రజలు సేవలు పొందవచ్చన్నారు. మీసేవా వాట్సాప్ సర్వీసులు అధునాతన కన్వర్సేషనల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డ్రివెన్ ప్లాట్‌ఫారమ్‌పై ఆధారపడి ఉన్నాయి. ప్రజలు ఒక్క వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ పంపితే హాల్ టికెట్లు, వెదర్ ఇన్ఫర్మేషన్, ప్రభుత్వ అలర్ట్‌లు, బస్ టికెట్ బుకింగ్‌లు వంటి సేవలు చాట్ ద్వారానే పొందవచ్చు. మొత్తం 38 ప్రభుత్వ విభాగాలు రెవెన్యూ, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, ఎడ్యుకేషన్ మొదలైనవి నుంచి 580కి పైగా సేవలు ఇప్పుడు ఈ ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేక వాట్సాప్ బిజినెస్ అకౌంట్ నెంబర్‌ను త్వరలో ప్రకటిస్తారు. ఆ నెంబర్‌కు మెసేజ్ పంపితే ఏఐ చాట్‌బాట్ సేవల లిస్ట్ చూపిస్తుంది. సర్వీస్ కోసం కమాండ్ టైప్ చేసి, అవసరమైతే డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సర్వీస్ పూర్తయిన తర్వాత డిజిటల్ సర్టిఫికెట్ లేదా కన్ఫర్మేషన్ మెసేజ్ వస్తుంది. హాల్ టికెట్లు, వెదర్ అప్‌డేట్‌లు, ప్రభుత్వ అలర్ట్‌లు, బస్ టికెట్ బుకింగ్‌లు మొదలైనవి త్వరలో అందుబాటులోకి వస్తాయి. మీసేవా సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేదు. స సంవత్సరానికి 1.5 కోట్ల ట్రాన్సాక్షన్లు జరిగే మీసేవా వ్యవస్థకు ఇది భారీ ఊరటగా చెప్పుకోవచ్చు. టెక్నాలజీ ఫలాలను రాష్ట్రంలోని మారుమూల ప్రాంతంలో ఉన్న చివరి వ్యక్తి వరకూ చేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు. దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్ ఛేంజ్, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, తెలంగాణ ఇన్నోవేషన్ హబ్ తో 'డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్'లో తెలంగాణ ఒక బెంచ్ మార్కెట్ ను సెట్ చేస్తోందని మంత్రి అన్నారు.మెటా, తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేశాయి. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను సులభంగా అందించడం ద్వారా మేము డిజిటల్ ఇంక్లూజన్‌కు కృషి చేస్తున్నాం. తెలంగాణలో 10 కోట్లకు పైగా వాట్సాప్ యూజర్లు ఉన్నారు, వారందరూ ఇప్పుడు మీసేవా ప్రయోజనం పొందవచ్చు . ఈ సౌకర్యం త్వరలో పూర్తిగా అందుబాటులోకి వస్తుంది.

# ఇక రైతుల ఇంటికే పాస్ పుస్తకాలు...

మహబూబ్ నగర్, నవంబర్ 19, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్లు చేసుకున్న దాదాపు 5 వేలకు పైగా రైతులకు గత మూడు నెలలుగా పట్టాదారు పాసుపుస్తకాలు అందడం లేదు. ఈ జాప్యం వల్ల రైతులు బ్యాంకు రుణాలు, రైతు భరోసా, పీఎం కిసాన్ వంటి సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఆలస్యమైనా పాసుపుస్తకాలు అందరికీ తపాలా ద్వారా సరఫరా అవుతాయని.. రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని కొల్లాపూర్ ఆర్డీవో భన్సీలాల్ హామీ ఇచ్చారు.ప్రస్తుతం భూముల రిజిస్ట్రేషన్లు ఎక్కువగానే కొనసాగుతున్నప్పటికీ.. సంబంధిత రైతులకు సకాలంలో పట్టాదారు పాసుపుస్తకాలు అందకపోవడం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల వ్యాప్తంగా ప్రధాన సమస్యగా మారింది. ఈ ఆలస్యం కారణంగా రైతులు ముఖ్యంగా బ్యాంకుల నుంచి రుణాలు పొందలేక, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత మూడు నెలలుగా భూముల రిజిస్ట్రేషన్లు చేసుకున్న వేలాది మంది రైతులకు పాసుపుస్తకాలు సరఫరా కావడం లేదు. మండల రెవెన్యూ కార్యాలయాల్లోని భూభారతి పోర్టల్ ద్వారా 5 వేలకు పైగా కొత్త రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీరందరికీ కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందాల్సి ఉంది. ఈ పాసుపుస్తకాలు లేకపోతే రైతు భరోసా, పీఎం కిసాన్, పంట రుణాలు , విత్తన రాయితీలు , ఎరువులు, వ్యవసాయ యంత్ర సామగ్రి రాయితీలు వంటి ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రామాణిక పత్రంగా ఉండదు. దీంతో రైతులకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతోంది.సాధారణంగా రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక నెలలోపే తపాలా ద్వారా కొత్త పాసుపుస్తకాలు రైతులకు చేరాలి. కానీ సాంకేతికపరమైన లేదా ప్రింటింగ్ సంబంధిత సమస్యల వల్ల గత మూడు నెలలుగా పాసుపుస్తకాల జారీలో జాప్యం జరుగుతోంది. కొంతమంది రైతులు మీ-సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతూ మళ్లీ దరఖాస్తు చేసుకుని ఆర్థికంగా నష్టపోతున్నారు. మరి కొంత మంది కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్నారు.రైతుల ఆందోళనపై కొల్లాపూర్ ఆర్డీవో భన్సీలాల్ స్పందిస్తూ కీలక ప్రకటన చేశారు. తహసీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకం అందజేయబడుతుందని ఆయన హామీ ఇచ్చారు. పాసుపుస్తకాలు చిరునామాకు తపాలా ద్వారా రావడంలో కొద్దిగా ఆలస్యం జరిగినా.. ఎవరూ ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. సాంకేతిక సమస్యలు పరిష్కారమైన వెంటనే జారీ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు.ప్రభుత్వపరంగా భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమం పూర్తి అయిన తర్వాత కూడా ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కావడం ఆందోళన కలిగిస్తోంది. అధికారులు ఈ జాప్యాన్ని త్వరగా పరిష్కరించి.. రైతన్నలకు రుణాలు, సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

# అసమర్థులకు పెద్ద పీట

కరీంనగర్ నవంబర్ 19, క్రికెట్.. ప్రపంచంలో ఎక్కువ ఆదరణ ఉన్న ఆట. ఇక ఇది మన ఆట కాకపోయిన మన దేశంలో క్రికెట్‌కు ఏ క్రీడకు లేనంత క్రేజ్ ఉంది. దీంతో తమ పిల్లలను క్రికెటర్‌ను చేయాలని తల్లిదండ్రులు.. క్రికెటర్ కావాలని పిల్లలు సాధన చేస్తున్నారు. అయితే సెలక్షన్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎలాంటి పరిస్థితులు ఉంటాయో తాజాగా బయటపడింది. టాలెంట్ ఉన్నవారిని పక్కన పెట్టి.. అసమర్థులకు అవకాశాలు కల్పిస్తున్నారు. తాజాగా కరీంనగర్ జిల్లాలో ఎస్.జీ.ఎఫ్ క్రీడల్లో అవకతవకలపై ఓ క్రీడాకారుడు డీఈవోకు రాసిన లేఖ ఇప్పుడు సంచలనంగా మారింది. సెలక్షన్‌లలో అవకతవకలు జరిగాయని పలువురు యువ క్రీడాకారులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాఉఈ అండర్ 14 క్రికెట్ సెలక్షన్స్ లో భాగంగా నవంబర్ 13న అండర్?14 జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. అయితే ఈ సెలక్షన్‌లో సంబంధం లేని వ్యక్తులు, క్రికెట్ నిపుణులు కానివారు సెలెక్టర్లుగా వ్యవహరించారని ఆరోపణలు వస్తున్నాయి.. ప్రభుత్వ పీఈటీలు పోటీలను పర్యవేక్షించాల్సి ఉండగా, వారు తమ స్నేహితులైన క్రికెట్ అకాడమీల నిర్వాహకులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారని ఆరోపణలున్నాయి.. దీంతో వారు తమ అకాడమీలో క్రికెట్ కోచింగ్ తీసుకుంటున్నవారినే ఎంపిక చేశారని ఓ విద్యార్థి డీఈవోకు లేఖ రాశాడు. తమకన్నా తక్కువ ప్రతిభ కనబర్చిన వారికీ అవకాశం కల్పించారని ఆవేదన వ్యక్తం చేశాడు. మొత్తం 20 మందితో కూడిన ఎస్‌ఏఎఫ్ స్క్వాడ్‌లో 9 మంది ఒకే అకాడమీకి చెందిన క్రీడాకారులను ఎంపిక చేయడం విద్యార్థి లేఖకు ఉదాహరణ. 'మా అకాడమీకి వస్తేనే ఎంపిక చేస్తాం' అని కొందరు నిర్వాహకులు తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేశారని కూడా ఆరోపణలు వచ్చాయి.అర్హులైన ఆటగాళ్లను పక్కనబెట్టి, స్నేహితులు, బంధువులకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల స్థానిక ప్రతిభాజ్యోతులు వెనుకబడిపోయారని క్రీడా వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విధమైన ఎంపికలు క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.పీఈటీల స్నేహితులు, సంబంధిత అకాడమీల నిర్వాహకులే సెలెక్టర్లుగా వ్యవహరించారని క్రీడాకారులు ఆరోపిస్తున్నారు. కొందరు సెలక్టర్లకు క్రికెట్ అంటే ఏమిటో కూడా తెలియదని పేర్కొంటున్నారు.కఠినంగా శ్రమించి శిక్షణ పొందినా, పరిచయం లేకపోతే అవకాశం ఇవ్వడం లేదని పలువురు క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై ప్రభుత్వ క్రీడాశాఖ అధికారుల విచారణ జరిపి పారదర్శకంగా పని చేయాలనే డిమాండ్ చేస్తున్నారు.పక్షపాత ధోరణి కరీంనగర్‌లో మాత్రమే కాక, ఇటీవలి సంవత్సరాల్లో ఇతర విభాగాల సెలక్షన్‌లలో కూడా ఇలాంటి పక్షపాతం ఆరోపణలు ముందుకు వస్తున్నాయి. రాష్ట్ర స్థాయి ఎంపికల్లో న్యాయబద్ధతను కాపాడటానికి కఠిన నియమాలు, స్వతంత్ర ప్యానెల్ అవసరమని క్రీడా సమాజం అభిప్రాయపడుతోంది. ప్రతిభ ఆధారంగా ఎంపిక జరిగితేనే గ్రామీణ యువత అంతర్జాతీయ స్థాయికి ఎదగగలరని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు. ఈ వివాదంపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని, ఎంపిక ప్రక్రియను రద్దు చేసి మళ్లీ పారదర్శకంగా నిర్వహించాలని క్రీడాకారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# 30 వేల ఎకరాల్లో ఫోర్త్ సిటీ...

హైదరాబాద్, నవంబర్ 19, హైదరాబాద్‌లో జరిగిన అర్బన్ డెవలప్‌మెంట్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 30 వేల ఎకరాల్లో నిర్మించనున్న 'భారత్ ఫ్యూచర్ సిటీకి' కేంద్రం నుంచి పూర్తి సహకారం అందించాలని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌ను కోరారు. అంతేకాకుండా.. మూసీ పునరుజ్జీవం, ఆర్ఆర్ఆర్, మెట్రో రైలు విస్తరణ వంటి కీలక ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 9న 'తెలంగాణ విజన్ 2047' విడుదల చేస్తామని.. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం వాటా లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం తెలిపారుతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో జరిగిన పట్టణాభివృద్ధి ప్రాంతీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో పాటు పలు రాష్ట్రాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ అభివృద్ధికి, ముఖ్యంగా ప్రతిష్టాత్మక 'భారత్ ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టుకు కేంద్రం నుంచి తక్షణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భారీ పట్టణాభివృద్ధి ప్రాజెక్టు కేవలం తెలంగాణకే కాకుండా.. యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అన్నారు. అయితే.. ఈ ప్రాజెక్టును విజయవంతం చేయడానికి, ప్రామాణిక అనుమతులు , నిధుల మద్దతు విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం కావాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు.రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఉద్దేశించిన మూడు కీలక ప్రాజెక్టులకు కేంద్ర అనుమతులు తక్షణమే ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు. అందులో మొదటిది మూసీ పునరుజ్జీవం. హైదరాబాద్‌లోని మూసీ నదిని పునరుద్ధరించి, నదీ తీరాన్ని అభివృద్ధి చేసే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు అనుమతి.గర్భంలోనే కవలు మృతి, కాసేపటికే భార్య కూడా.. ఆ బాధను తట్టుకోలేక భర్త ఆత్మహత్య, గుండెలు పిండేసే విషాదంరెండోది రీజినల్ రింగ్ రోడ్డు . నగర శివార్లలో భారీ ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఉద్దేశించిన రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి త్వరగా నిధులు కేటాయించాలని కోరారు. మూడోది మెట్రో రైలు విస్తరణ. నగర రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి మెట్రో రైలు మార్గాల విస్తరణకు అనుమతి.దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. భారతదేశం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలక్ష్యాన్ని చేరుకోవడంలో తెలంగాణ రాష్ట్రం 10 శాతం వాటాను అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాలను చేరడానికి, డిసెంబర్ 9న 'రైజింగ్ తెలంగాణ విజన్ 2047' డాక్యుమెంట్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇంకా.. పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను ప్రోత్సహించడానికి, రాబోయే మూడేళ్లలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులనే నడుపుతామని హామీ ఇచ్చారు. ఈ విధంగా అన్ని రంగాలలో తెలంగాణను ఆదర్శంగా నిలబెట్టడానికి కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు

# తెలంగాణ పోలీసుల చేతిలో బ్రహ్మాస్త్రం

హైదరాబాద్, నవంబర్ 19, మత్తు.. దీనికోసం చాలామంది ఆరాటపడుతుంటారు. మత్తు అనేది తాత్కాలికమైన భ్రాంతి అయినప్పటికీ.. ఇందులో మునిగి తేలాలని చాలామంది భావిస్తుంటారు. ఇందులో భాగంగానే మొత్తం కలిగించే పదార్థాలను తీసుకుంటారు. ఒకప్పుడు మత్తు అనేది సారాయి ద్వారా లభించేది. కానీ ఆ తర్వాత మత్తుకు సంబంధించిన రూపాలు మారిపోయాయి. మద్యం.. ఇతర పదార్థాలు అందుబాటులోకి రావడం పెరిగిపోయింది.కొంతకాలంగా మద్యం తాగడం చాలామందికి ఒక అలవాటుగా మారిపోయింది. తినగా తినగా వేము తీయగా ఉన్నట్టు.. మద్యం అతిగా తాగడం వల్ల చాలామందికి ఆ మత్తు సరిపోవడం లేదు. దీంతో అంతకంటే ఎక్కువ ప్రభావం చూపించేది కావాలని కోరుకుంటున్నారు. అందువల్లే మాదకద్రవ్యాల వైపు చాలామంది వెళు న్నారు. మాదకద్రవ్యాలు అత్యంత తీవ్రమైనవి. ఇవి శరీరం మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంటాయి. మాదక ద్రవ్యాలు తీసుకున్నవారు విపరీతమైన మత్తులో తూగుతూ ఉంటారు. వారిదైన లోకంలో విహరిస్తూ ఉంటారు. సమయానికి ఆ మత్తు పదార్థం దొరకకపోతే తీవ్రంగా ఇబ్బంది పడుతుంటారు.ఆ మత్తులోనే వారు విచిత్రమైన పనులు చేస్తుంటారు. ఘాతుకాలకు కూడా పాల్పడుతుంటారు. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా మత్తు పదార్థాలు తీసుకొని దారుణాలు చేసిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. అయితే ఇవి ఏటికేడు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. గతంలో పోలీసులు మత్తు పదార్థాలు స్వీకరించిన వాళ్ళని తనిఖీలలో పట్టుకునేవారు. అయితే ఈ తనిఖీలు తాత్కాలిక ఫలితాన్ని మాత్రమే ఇస్తున్నాయి. ఈ మత్తు పదార్థాల వినియోగానికి శాశ్వతం ముగింపు పలకాలని తెలంగాణ పోలీసులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే దేశవ్యాప్తంగా ఎక్కడా లేని విధానాన్ని అమలు చేస్తున్నారు.మత్తు పదార్థాలలో గంజాయిని ఇటీవల కాలంలో విరివిగా వాడుతున్నారు. గంజాయి వాడకాన్ని శాశ్వతంగా అరికట్టడానికి పోలీస్ శాఖ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అనుమాన ఉన్న వారిని యూరిన్ టెస్ట్ కిట్ తో పరీక్షించి.. అప్పటికప్పుడు ఫలితాన్ని నిర్ధారిస్తుంది. సిద్దిపేట, సైబరాబాద్, కరీంనగర్, రామగుండం, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో పైలట్ ప్రాజెక్టు నిర్వహించాలని పోలీసులు భావిస్తున్నారు. ఇందులో భాగంగా అన్ని పోలీస్ స్టేషన్లకు యూరిన్ కిట్లను పంపిణీ చేశారు.మత్తు పదార్థం తీసుకున్నాడని అనుమానం వచ్చిన పోలీసులు ఆ వ్యక్తి మూత్రాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత అప్పటికప్పుడు టెస్ట్ కిట్ ద్వారా పరీక్షిస్తారు. వచ్చిన ఫలితం ఆధారంగా చర్యలు తీసుకుంటారు. వాస్తవానికి మత్తు తీసుకున్న వెంటనే వాటి ఆనవాళ్లు శరీరంలో మూత్రం, రక్తం లో ఉంటాయి. ఆ మూత్రాన్ని పరీక్షించి పరిశీలిస్తే అసలు విషయాలు తెలుస్తాయని పోలీసులు భావిస్తున్నారు. ఇటువంటి పరీక్షల వల్ల గంజాయి వాడకం చాలా వరకు తగ్గిపోతుందని పోలీసులు చెబుతున్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి నిమ్మల

విజయవాడ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు బుధవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన తన సతీమణి, కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయంలో జరిగే పవిత్రమైన "పంచ హారతి సేవ"లో సేవా టిక్కెట్టు ద్వారా పాల్గొన్నారు. దర్శనానంతరం, వేద పండితులు మంత్రికి కి వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ ఛైర్మన్ . బొర్రా గాంధీ, కార్యనిర్వహణాధికారి (ఇ.ూ) . వి.కె. శీనా నాయక్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేసారు.

# నేడు ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం




ప్రపంచ బాలల హక్కుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబరు 20 న జరుపుకుంటారు. 1954 డిసెంబరు 14 న ఐక్యరాజ్యసమితి జనరల్ శాసనసభ 1956 నుంచి ప్రపంచ బాలల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం వేడుకగా నిర్వహించాలని అన్ని దేశాలకు సూచించింది. 1959 నవంబరు 20న ఐక్యరాజ్యసమితి జనరల్ శాసనసభ బాలల హక్కుల ప్రకటనను ఆమోదించింది. 1989 నవంబరు 20న బాలల హక్కుల పై కన్వెన్షన్ ఆమోదించింది. చాలా దేశాలు ఐక్యరాజ్యసమితి జనరల్ శాసనసభ సూచించిన నవంబరు 20 న ప్రపంచ బాలల దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ స్వచ్ఛంధ సంస్థల అధ్వర్యంలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించబడుతాయి.బాలల కోసం 1946లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ యునిసెఫ్‌ను స్థాపించింది. మానవతా దృక్పధంతో ఏర్పాటు చేయబడ్డ ఈ సంస్థ బాలల హక్కులను పరిరక్షించడంలోనూ, వారి పురోభివృద్ధి, రక్షణ విషయంలోనూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. బాలల కోసం అహర్నిశలూ శ్రమిస్తూనే ఉంది. ప్రస్తుతం 155 దేశాకు విస్తరించిన ఈ సంస్థ 1965లో నోబెల్ శాంతి బహుమతిని పొందింది. బాలల సంక్షేమం, ఛైల్డ్ వేల్ఫేర్, విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీలు నిర్వహిస్తారు.

# వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్

## పార్కు స్థలానికి రిజిస్ట్రేషన్ వ్యవహారంలో వేటు

హైదరాబాద్ వనస్థలిపురం సబ్ రిజి స్ట్రార్ శివశంకర్ను స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సస్పెండ్ చేసింది. ఒక పార్కు స్థలానికి రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో వేటు వేసింది. కొన్ని నెలల క్రితమే ఇక్కడ పని చేసిన రాజేశ్ అనే సబ్ రిజిస్ట్రార్ అనిశాకు చిక్కడంతో ఈ స్థానం ఖాళీ అయింది. దీంతో సీనియర్ అసిస్టెంట్ శివశంకర్ కు సబ్ రిజిస్ట్రార్ ఇన్చార్జి బాధ్యతలు అప్ప గించారు. హయత్ నగర్ మండలం సాహెబ్ నగర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని 200 సర్వే నంబరులో వివాదానికి కారణమైన పార్కు స్థలం ఉంది. ఈ ప్రాంతంలో పూర్వకాలంలో ఉన్న లే అవుట్(అనధికారిక) ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. పలువురు కోర్టులను ఆశ్రయించి అనుమతులు తీసుకుని రిజిస్ట్రే షన్లు చేయించుకుంటున్నారు. ఇదే క్రమం లోనే పార్కు ఉన్న ప్రాంతానికి కూడా బై నంబరుతో కొందరు రిజిస్ట్రేషన్కు దరఖాస్తు చేయగా సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేశారు. ఈ వ్యవహారంపై స్థానికులు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతుకు ఫిర్యాదు చేశారు.

పార్కు స్థలం రిజిస్ట్రేషన్ విషయంలో విచారణ చేయించగా.. పలు డాక్యుమెంట్లకు ఒకే ప్రాంతం ఫొటోలు చూపించినా రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం, పార్కు స్థలం ఉన్నట్లు స్థానికులు పిర్యాదు చేసినా సభిజిస్ట్రార్ ఉదాసీనంగా వ్యవహరించినట్లు అధికారుల విచారణలో గుర్తించడంతో సస్పెండ్ చేశారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో ఇటీ వల అవినీతి నిరోధక శాఖ దాడుల నేప థ్యంలో కార్యాలయాల్లో ఉన్న లోపాలపై ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తెలిసింది. కీలక సంస్కరణలు తీసుకొస్తున్నప్పటికీ అధికా రులు, సిబ్బంది మారకపోవడంపై అస హనం వ్యక్తం చేసినట్లు సమాచారం.

# సౌదీకి బయలదేరిన బాధిత కుటుంబాలు

శంషాబాద్ సౌది అరేబియాలో బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు వారి దహన సంస్కారాలు చేసేందుకు బయలుదేరి వెళ్ళారు.

బస్సు ప్రమాదంలో మృతి చెందిన తమ వారిని చివరిసారిగా చూసేందుకు బరువెక్కిన హృదయంతో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి వెళ్ళారు. మొత్తం 39 మందిని నాంపల్లి హజ్ హౌస్ నుండి రెండు ప్రత్యేక బస్సులో ఎక్కించుకుని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు వచ్చారు. హైదరాబాద్ - తెలంగాణ నుండి వెళ్తున్న 39 మంది మృతి చెందిన తమ వారి దహన సంస్కారాలు చేసి ముక్క, మదీనాలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని ఎమ్మెల్సీ ఫైయిమ్ ఖురేషి అన్నారు. సౌది అరేబీయాలో బస్సు ప్రమాదంలో మృతి చెందడం బాదకరం అని తెలిపారు. ఉమ్రా బయలుదేరిన 39 మంది ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. వారం రోజుల పాటు వారికి ఏలాంటి ఇబ్బందులు కాకుండా ప్రభుత్వం మాట్లాడనునట్టు తెలిపారు. మృతుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఉమ్రా వెళుతున్న వారిని దగ్గరుండి పంపించారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా భయ్యబాని, ఫైయిమ్ ఖురేషి ఎమ్మెల్సీ, ఎంఐఎం ఎమ్మెల్యే మిర్జా రహిమత్ బేగ్ పాల్గొన్నారు.

# పుట్టపర్తికి మోదీ...

## స్వాగతం పలికిన సీఎం



శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ పుట్టపర్తికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేశ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రశాంతి నిలయానికి చేరుకుని బాబా మందిరాన్ని, మహాసమాధిని దర్శించుకుని నివాళు లర్పించారు. కాసేపట్లో బాబా స్మారక నాణెం, స్టాంపులను విడుదల చేస్తారు.

# విజయవాడలో మావోలు..

## భారీగా ఆయుధాల డంప్ స్వాధీనం




విజయవాడలో మావోల అరెస్టుపై సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కూలీలుగా చెప్పుకుని వారు పెనమలూరులో ఓ భవనాన్ని అద్దెకు తీసుకున్నట్లు సమాచారం. దీన్ని షెల్టర్ జోన్గా మార్చుకుని కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇవాళ ఆక్టోపస్ స్పెషల్ ఆపరేషన్లో పలు ప్రాంతాల్లో 31 మంది మావోలను అరెస్టు చేశారు. ఆటోనగర్ లో ఏర్పాటుచేసుకున్న డంప్లో ఏకే 47 సహా భారీగా డిటోనేటర్లను స్వాధీనం చేసుకున్నారు.

# అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉపాధ్యాయ నగర్ లో ఘటన.

## శ్రీకాకుళం కు చెందిన బాధితుడు శ్రీధర్ గా పోలీసులు గుర్తింపు.

తిరుపతి నెల్లూరు టౌన్ వైయస్సార్ కాలనీలో ఉంటున్న కుటుంబం తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చింది. దర్శనానంతరం కుటుంబసభ్యులు నెల్లూరుకి పోగా... బళ్లారిలో ని ఓ ప్రైవేట్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ రైల్వే స్టేషన్ వెళ్లడానికి బస్టాండ్ సమీపంలో వున్నాడు. శ్రీధర్ ను రాపిడో పేరుతో ఓ వ్యక్తి మాయమాటలు చెబుతూ టూ వీలర్ లో ఉపాధ్యాయ నగర్ ముళ్ళ చెట్లల్లోకి తీసుకెళ్లాడు.

అక్కడే మద్యం సేవిస్తున్న మరి కొంతమంది శ్రీధర్ పై దాడి చేసి మెడలోని చైన్ లాక్కున్నారు. శ్రీధర్ కేకలతో స్థానికుల చొరవతో పోలీసులకు సమాచారం అందింది. పోలీసుల రాకతో ఒకరు పట్టుబడగా మరికొందరు పరారయ్యారు. పట్టుబడ్డ వ్యక్తి సమాచారంతో మరో ఐదుగురి కోసం పోలీసులు గాలిస్తున్నారు. శ్రీధర్ ఫిర్యాదుతో మహేష్, వివేక్, జాఫర్, అఖిల్, ప్రభుదాస్, చందు ల పై కేసు నమోదు చేసారు. నిందితులను పట్టుకునే పనిలో ఎస్సై లోకేష్ ఆధ్వర్యంలో గాలింపు చేస్తున్నారు.

# శబరిమలకు పోటెత్తిన అయ్యప్ప భక్తులు!

హైదరాబాద్ మండల మకర విలక్కు పూజ నేపథ్యంలో కేరళలోని శబరిమల అయ్యప్ప క్షేత్రానికి భక్తులు పోటెత్తుతున్నారు. తొలి రెండు రోజుల్లో సోమ, మంగళ వారాల్లో దాదాపు రెండు లక్షల మందికి పైగా భక్తులు శబరిమలకు విచ్చేశారు.

దీంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయిం ది, పంబ నుంచి సన్నిధానం మార్గంలోనూ విపరీత రద్దీ నెలకొంది.

దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శబరిమలలో రెండు నెలల పాటు జరిగే మండల-మకర విళక్కు యాత్రా సీజన్ గందరగోళంతో ప్రారంభమైంది. విపరీత మైన రద్దీ, కనీస సౌకర్యాల లేమి, అధికారుల వైఫల్యం తో అయ్యప్ప భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.

మంగళవారం, బుధవారం నాడు రద్దీని నియంత్రించేం దుకు దర్శన సమయాన్ని రెండు గంటల పాటు పొడిగించినా పరిస్థితి అదుపులోకి రాలేదు. వర్చువల్ క్యూ, స్పాట్ బుకింగ్ ద్వారా రోజుకు 90 వేల మందికి మాత్రమే దర్శనం కల్పిం చాలని నిర్ణయించినప్పటికీ, సోమవారం నుంచి రోజుకు లక్షకు పైగా భక్తులు వస్తుండటంతో ఏర్పాట్లు సరిపోలేదు.

స్వామివారి దర్శనం కోసం భక్తులు 10 నుంచి 15 గంటల పాటు క్యూలైన్లలో వేచి ఉండాల్సి వస్తోంది.

పవిత్రమైన 18 మెట్ల వద్ద భక్తుల ప్రవాహం గణనీ యంగా మందగించడంతో, సన్నిధానం నుంచి క్యూలైన్లు కిలోమీటర్ల మేర బారులు తీరుతున్నాయి. త్రాగునీరు, ఆహారం అందక, గంటల తరబడి నిల్చోవడంతో చిన్నారులు, వృద్ధులు క్యూలైన్లలోనే సొ మ్మసిల్లి పడిపోతున్నారు. భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడంతో ట్రావెల్ కోర్ దేవస్థానం బోర్డు (టిడీబీ) సిబ్బందికి పోలీసులకు రద్దీ నియంత్రణ తలకు మించిన భారంగా మారింది.. ఆలయ ప్రాంగణంలో ఇంత భారీ స్థాయిలో జన సమూహాన్ని తాను ఎప్పుడూ చూడలేదని టిడిబీ అధ్యక్షుడు కె, జయ కుమార్ తెలిపారు.ఏర్పాట్లు సరిగా లేవని ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు నూతన అధ్యక్షుడు స్వయంగా అంగీకరించారు. త్రాగునీటి కేంద్రాలు, బయో-టాయి లెట్లు, ఆహార సరఫరాలో లోపాలున్నాయని ఆయన తెలిపారు. రద్దీ నియంత్రణ కు అవసరమైన కేంద్ర బలగాలైన ఎన్డీఆర్ఎఫ్, ఆర్ఏఎఫ్ అందుబాటులో లేకపోవడం, కేటాయించిన 18,000 మంది పోలీసులకు గాను కేవలం 3,500 మంది మాత్రమే విధుల్లో ఉండటం తో భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే, గత ఏడాది (2023) నాటి సంక్షోభం పునరావృతం అవుతుందని, ఎంతోమంది భక్తులు యాత్రను మధ్య లోనే విరమించుకోవాల్సి వస్తుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రధానికి ఘన స్వాగతం



తిరుపతి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రానికి ఉదయం 9-50 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు.

పుట్టపర్తి విమానాశ్రయం వద్ద అయనకు భా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర రెవిన్యూ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ, , వైద్యారోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, చీఫ్ సెక్రటరీ విజయానంద్, జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, ఎంపీ బికేపార్థసారథి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎంఎస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, బండారు శ్రావణి, దగ్గుపాటి ప్రసాద్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే కటిన చర్యలు

## అధిక సంఖ్యలో స్కూల్ పిల్లలను తీసుకెళ్తున్నఆటోలపై చర్యలు


## చిల్కలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. జగన్ రెడ్డి







హైదరాబద్ నవంబర్ 19 స్కూల్ బస్‌లు, ఆటో డ్రైవర్లను మరియు ఇతర ప్రయాణికులను ప్రయాణ భద్రత నిబంధనల అనుసరణపై చిల్కలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. జగన్ రెడ్డి ఆద్వర్యం లో అవగాహన కార్యక్రం నిర్వహించారు. ముఖ్యంగా వాహన నిర్ధారణ, అధిక లోడ్ వేసి ప్రయాణించే సమస్యలు, సరైన చోట్ల కూర్చోవడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి విషయాలపై నిబంధనలను వారికి వివరించారు. లాలపేట్ ప్రాంతంలో మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం మరియు అధిక సంఖ్యలో స్కూల్ పిల్లలను తీసుకెళ్తున్న ఆటోలను ప్రత్యేకంగా పరిశీలించే ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. పిల్లలు మరియు ప్రజల భద్రతకు భంగం కలిగించే ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈసందర్భంగా జగన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రత్యేక చర్యలు స్కూల్‌కు వెళ్లే పిల్లల రక్షణ కోసమే కాకుండా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ సమాజంలో రోడ్డు నియమాలను బలోపేతం చేయడంలో తమ నిబద్ధతను చెప్పడానికి చేపట్టాయని తెలిపారు.ప్రజలందరూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని, మీ ప్రాంతంలో ట్రాఫిక్ సజావుగా, సురక్షితంగా సాగేందుకు సహాయపడాలని విజ్ఞప్తి చేసారు.ఈకార్యక్రమం లో చిల్కలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సి. శ్రీధర్ మరియు చిల్కలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి, లాలపేట్ ప్రాంతంలో మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం మరియు అధిక సంఖ్యలో స్కూల్ పిల్లలను తీసుకెళ్తున్న ఆటోలను ప్రత్యేకంగా పరిశీలించే ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు.



# ఏపీలో మరో కొత్త నియోజకవర్గాలు

## కేంద్రం గ్రీన్ సిగ్నల్

విజయవాడ, నవంబర్ 19, ఏపీలో నియోజకవర్గాల పునర్విభజనపై మరోసారి చర్చ ప్రారంభం అయింది. బీహార్ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టించింది. దీంతో కేంద్ర ప్రభుత్వపరంగా నిర్ణయాలు శరవేగంగా తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా జమిలీ ఎన్నికలతో పాటు నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అయితే రాజకీయంగా ముందుగా ఎన్డీఏ పక్షాలకు ప్రయోజనం కల్పించే విషయాలను మాత్రమే పెద్దపీట వేయాలని కేంద్రం భావిస్తోంది. అందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన పూర్తి చేస్తే రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందని అంచనా వేస్తోంది. ఇదే గాని జరిగితే ఏపీలో 50 అసెంబ్లీ నియోజకవర్గాలు పెరిగే అవకాశం ఉంది. విభజన సమయంలోనే రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయని కేంద్రం స్పష్టం చేసింది. అయితే విభజన జరిగి పుష్కరకాలం అవుతోంది. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. అయితే ఇప్పుడు ఎన్డీఏ కూటమిలో టిడిపి కీలక భాగస్వామి కావడం.. రాజకీయంగా అనుకూలమైన వాతావరణం ఉండడంతో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రం పూనుకుంటుందన్న టాక్ వినిపిస్తోంది.ప్రస్తుతం ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 25 పార్లమెంటు స్థానాలు కొనసాగుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మరో 50 అసెంబ్లీ సీట్లు పెరిగే అవకాశం ఉంది. 225 అసెంబ్లీ సీట్లు వరకు వచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. పార్లమెంట్ స్థానాలకు సంబంధించి ఐదు నుంచి ఏడు పెరిగే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే దాదాపు మరో 6 పదవులు పెరిగే అవకాశం ఉంది. మొన్నటి ఎన్నికల్లో పొత్తులో భాగంగా చాలామంది అవకాశాలు కోల్పోయారు. అటువంటివారు పునర్విభజనతో కొత్త నియోజకవర్గాల ఏర్పాటు అవుతుందని భావిస్తున్నారు. తమకు తప్పకుండా ఛాన్స్ వస్తుందని అంచనా వేస్తున్నారు.వాస్తవానికి దేశంలో జన గణన జరగాల్సి ఉంది. చివరిసారిగా 2011 లో జరిగింది. ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన జరగడం ఆనవాయితీగా వస్తోంది. కానీ 2021లో జరగాల్సిన జనగణన కరోనా కారణంగా వాయిదా పడింది. ఇప్పటివరకు జనగణన పూర్తి చేయలేకపోయారు. అది జరిగితే కానీ కులగనన చేయలేరు. అయితే ఇప్పుడు జనగణన జరిగితే కానీ నియోజకవర్గాల పునర్విభజన చేయలేరని వార్తలు వచ్చాయి. అయితే దేశంలో ప్రజల కోసం ఎప్పుడైనా పాలనాపరమైన అంశాల్లో చేర్పులు మార్పులు చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోంది. అందుకే ఇప్పుడు జనగనన లేకుండానే నియోజకవర్గాల పునర్విభజన చేయవచ్చని అంశం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఎన్డీఏ కూటమికి అనుకూల వాతావరణం ఉండడంతో నియోజకవర్గాల పునర్విభజన చేయవచ్చని వార్తలు వస్తున్నాయి.అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పార్లమెంట్ నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఏపీ నుంచి బిజెపి ఆరు ఎంపీ సీట్లను పొత్తులో భాగంగా తీసుకుంది. అసెంబ్లీ సీట్ల పరంగా 10 సీట్లు మాత్రమే తీసుకున్న బిజెపి.. పార్లమెంట్ స్థానాల విషయానికి వచ్చేసరికి సింహభాగం ప్రయోజనాలను కోరింది. ఇప్పుడు కూడా పునర్విభజన ద్వారా పార్లమెంట్ సీట్లు పెరిగితే అది బిజెపికి లాభం. తప్పకుండా చంద్రబాబు పార్లమెంట్ స్థానాలైతే ఇట్టే ఇచ్చేస్తారు. రాష్ట్రంలో అధికారంలో ఉండడం చంద్రబాబుకు ముఖ్యం. కేంద్రంలో అధికారంలోకి రావడం బిజెపికి ప్రధానం. అందుకే పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా రెండు పార్టీలు అడుగులు వేస్తాయి. సహకరించేందుకు జనసేన సైతం సిద్ధంగా ఉంది. దీంతో పునర్విభజన జరిగి తీరుతుందని సంకేతాలు వస్తున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# పరకామణి కేసును తవ్వుతున్న టీటీడీ

తిరుమల, నవంబర్ 19, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మంగళవారం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. గతంలో పెదజీయర్ మఠం ఉద్యోగి రవికుమార్ 900 అమెరికన్ డాలర్లు దొంగిలించిన కేసును లోక్అదాలత్‌లో రాజీ చేసుకుని, ఆ రాజీ భాగంగా 14.5 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల్ని టీటీడీకి విరాళంగా ఇచ్చిన వ్యవహారం వెనుక ఉన్న లోతైన కుట్రను పూర్తిగా బయటపెట్టేందుకు కొత్త క్రిమినల్ ఫిర్యాదు నమోదు చేయాలని బోర్డు ఏకగ్రీవంగా తీర్మానించింది.పెదజీయర్ మఠం ఉద్యోగి రవికుమార్ పరకామణి విభాగంలో విదేశీ కానుకలు లెక్కించే బాధ్యతల్లో ఉండేవారు. ఒక వ్యక్తి హుండీలో పడిన విదేశీ కరెన్సీని దొంగిలించడంతో టీటీడీ విజిలెన్స్ విభాగం పట్టుకుని అతనిపై కేసు పెట్టింది. కానీ కేసు విచారణలో ఉండగానే లోక్అదాలత్‌లో రాజీకి చేసుకున్నారు. ఆ వ్యక్తి నుంచి 14.5 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల్ని టీటీడీకి విరాళంగా తీసుకున్నారు. అప్పటి బోర్డు దాన్ని అంగీకరించింది. కానీ "కేవలం 75 వేల రూపాయల దొంగతనం కోసం 14.5 కోట్ల భూమి ఎందుకు ఇచ్చాడు?" అనే ప్రశ్న ప్రస్తుత టీటీడీ బోర్డుకు వచ్చింది. ప్రస్తుతం ఈ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణలోకి ఉంది. 2025 అక్టోబర్ 7న హైకోర్టు ఆదేశాల మేరకు ఏపీ సీఐడీ డీజీపీ పూర్తి విచారణ జరిపి సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇదే అంశం మరో రెండు కేసుల్లోనూ ప్రస్తావనకు వచ్చింది. ఇంతలో ఈ రాజీకి కారకుడైన అప్పటి అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి సతీష్ అనుమానాస్పదంగా మృతి చెందడంతో ఈ కేసులో మరిన్ని అనుమానాలు బలపడుతున్నాయి. అందుకే మంగళవారం టీటీడీ ట్రస్ట్ బోర్డు సమావేశంలో ఈ విషయం లోతుగా చర్చించారు. పాత కేసు తిరిగి తెరిచినా విచారణ పరిధి చాలా పరిమితం అవుతుందని, అందువల్ల కుట్ర మొత్తం బయటపడదని బోర్డు గుర్తించింది. అందుకే కొత్తగా క్రిమినల్ ఫిర్యాదు చేసి, ఈ రాజీ వెనుక ఉన్న ముసుగులు తొలగించాలని, గతంలో దాచిపెట్టిన ఇతర దొంగతనాలు, దుర్వినియోగాలు కూడా బయటపడేలా చూడాలని నిర్ణయించారు.2023 సెప్టెంబర్ 9న తిరుపతి కోర్టులో జరిగిన లోక్అదాలత్ రాజీని "కుట్రపూరితమైనది" అంటూ పూర్తిగా పక్కన పెట్టేందుకు కూడా బోర్డు సిద్ధమైంది. ఈ చర్య వల్ల ఒకే నేరానికి రెండుసార్లు శిక్ష ఆరోపణ రాకుండా జాగ్రత్తగా తీసుకుంటున్నామని బోర్డు స్పష్టం చేసింది. స్వామివారి హుండీలో పడిన ప్రతి రూపాయి దేవుడిదే, భక్తుల విశ్వాసం దేవుడి మీద ఉందని, ఆ విశ్వాసాన్ని దెబ్బతీసే ఏ చర్యనూ సహించబోమని బోర్డు ప్రకటించింది. ఈ నిర్ణయం పూర్తిగా పరిపాలనాపరంగా, భక్తుల భావాలను, సనాతన ధర్మ పవిత్రతను కాపాడే ఉద్దేశంతోనే తీసుకున్నామని బోర్డు సభ్యులు ఏకగ్రీవంగా పేర్కొన్నారు.

# ఉలిక్కపడ్డ అనకాపల్లి..

## ఇద్దరు విదేశీయుల సంచారం.. కట్‌చేస్తే.

విశాఖపట్టణం, నవంబర్ 19 అనకాపల్లిలో తీవ్ర కలకలం రేగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. కాకినాడ నుంచి వెళ్తుండగా పట్టుకున్నారు. నిఘా వర్గాల కీలక సమాచారం ఇవ్వడంతో అనకాపల్లి పోలీసులు అలర్ట్ అయ్యారు. పట్టుబడిన వారిలో ఒక వ్యక్తి, బాలిక ఉన్నారు. బంగ్లాదేశ్ బోర్డర్ దాటి భారత్‌లోకి ప్రవేశించినట్లు గుర్తించారు. తీవ్ర కలకలం సృష్టించిన ఘటనతో అనకాపల్లి ఉలిక్కిపడింది.అనకాపల్లిలో తీవ్ర కలకలం రేగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. కాకినాడ నుంచి వెళ్తుండగా పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో ఓ వ్యక్తి, బాలిక ఉన్నారు. అనకాపల్లి పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. నిఘా వర్గాల సమాచారంతో ఓ బాలిక, మరో వ్యక్తి అనకాపల్లి రైల్వే స్టేషన్ పాత బుకింగ్ కౌంటర్ వద్ద ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. పట్టుబడిన వ్యక్తి పేరు విక్రమ్ అలీ అలియాస్ మహమ్మద్ తయ్యబ్‌గా పోలీసులు గుర్తించారు. ఇతను 2012లో భారత్‌లోకి చొరబడ్డాడు. ఉత్తర ప్రదేశ్ అలీగడ్‌లో 10 ఏళ్లపాటు నివాసమున్నాడు. ఆ తర్వాత కాకినాడకు మకాం మార్చిన తయ్యాబ్.. మూడేళ్లుగా కాకినాడలోనే నివాసం ఉంటున్నాడు బంగ్లాదేశీ బాలికను పెళ్లి చేస్తానని నమ్మించి బోర్డర్ దాటించాడు తయ్యబ్. ఆ తరువాత ఆమెను తీసుకోచ్చి రెండు నెలలుగా కాకినాడలోని బంధించాడు. ఈ విషయం తెలుసుకున్న నిగా వర్గాలు ఇద్దరి కదలికలను గమనించారు. వారు కాకినాడ నుంచి అనకాపల్లి వరకు వచ్చినట్టు తెలుసుకొని అనాపల్లి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. విక్రమ్ అలియాస్ తయ్యబ్ సహా ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. విచారించి అసలు విషయాన్ని తెలుసుకున్నారు.తయ్యబ్ పై ఫోక్సో, ఫారినర్ యాక్ట్, పాస్పోర్ట్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్టు అనకాపల్లి సిఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. అలాగే అతన్ని కోర్టులో హాజరుపర్చగా కోర్టు తయ్యబ్‌కు 14 రోజుల రిమాండ్ విధించిందని తెలిపారు. బాలికను చిల్డ్రెన్స్ హోమ్‌కు తరలించామన్నారు. ఈ కేసులో మరికొంత సమాచారం సేకరించేందుకు నిందితుడిని కస్టడీకి తీసుకొనే అంశాన్ని పరిశీలిస్తున్నామని పోలీసులు చెప్పుకొచ్చారు.

# భారీగా పెరిగిన కోడిగ్రుడ్లు

గుంటూరు, నవంబర్ 19 కార్తీక మాసం చివరికి వచ్చినా నిత్యవసరాల ధరల మోత తగ్గడం లేదు. మోంథా తుపాను సాకుతో రైతులు కూరగాయల ధరలు మండిస్తున్నారు. ఇక దళారుల సంగతి సరేసరి. వీళ్లు ఆడిందే ఆటగా జోరుగా దందా సాగిస్తున్నారు. కారీక మాసం ఆరంబానికి ముందున్న పరిస్థితులు ప్రస్తుతానికి పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. కిలో రూ.20 అమ్మిన కూరగాయలు ఇప్పుటు సెంచరీ కొడుతున్నాయి. ఓ వైపు పెరిగిన కూరగాయల ధరలు సామాన్య, మధ్య తరగతి జనాలకు చుక్కలు చూపిస్తుంటే.. మరో వైపు కోడిగుడ్ల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి.కూరగాయలు ఎక్కువ శాతం కిలో వంద రూపాయలకు చేరుకుంటే.. కోడిగుడ్డు సైతం తగ్గేదే లే.. అంటూ ఏడు రూపాయలకు చేరింది. దీంతో వినియోగదారులు వీటిని కొనే మార్గంలేక లభోదిభోమంటున్నారు. ప్రస్తుతం కార్తిక మాసం ఉపవాసాలతోపాటు అయ్యప్ప దీక్షలు కూడా తీసుకునే సమయం. ఈ సమయంలో గుడ్ల వినియోగం సాధారణంగా తక్కువగా ఉంటుంది. అయితే ఇందుకు భిన్నంగా ఈసారి గుడ్డు ధరలు ఒక్కసారిగా అమాంతం పెరిగాయి. గత నెలలో రూ.5 నుంచి రూ.6 విక్రయించిన గుడ్డు.. ప్రస్తుతం రూ.7 నుంచి రూ.8 వరకు అమ్ముతుంది. ఇక డజను గుడ్లు రూ.98 వరకు పలుకుతున్నాయి. దీంతో జనాలు గుడ్లు కొనేందుకు ఆలోచిస్తున్నారు.డిమాండ్‌కు తగ్గట్టు సరఫరా లేకపోవడమే ధర పెరుగుదలకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ఇక అక్టోబరులో కిలో చికెన్ రూ.240 నుంచి రూ.260 ఉంటే.. ప్రస్తుతం రూ.20 నుంచి రూ.40 వరకు తగ్గింది. మాంసం ధరలు తగ్గితే గుడ్డురేటు మాత్రం పెరగడం పైపైకి వెళ్లడం విడ్డూరంగా ఉంది. మరోవైపు తెలంగాణలోనూ గుడ్లు, కూరగాయల ధరలు ఇదే మాదిరి చుక్కలు చూపిస్తున్నాయి.

# కావేరి ..సూపర్

## సెహభాష్ అంటూ లోకేష్ కితాబు



రాజమండ్రి, నవంబర్ 19 చేసే పని ఏదైనా అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు దానంతట అదే వస్తుందంటారు. ఎక్కడో మూలన ఉన్నా కూడా మనం చేసే మంచి పని అదే పదిమందిలో సైతం గుర్తింపును తీసుకువస్తుందంటారు. ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న ఇష్టం, వినూత్న విద్యాబోధన చేయాలన్న తాపత్రయం, అంతకుమించి ప్రభుత్వ బడుల్లో పిల్లల్ని కార్పోరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలన్న సంకల్పం.. వెరసి ఆ ఉపాధ్యాయురాలికి మరింత పట్టుదలన తీసుకువచ్చాయి. అందుకే కృత్యాధార విద్యాబోధనతో బట్టీపట్టించడానికి పూర్తిగా స్వస్తి పలికించి వారికి అర్థమయ్యే రీతిలో ఆటపాటల ద్వారా పాఠాలు చెబుతూ పిల్లల్లో విజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు. ఆమె అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట పురపాలక సంఘ పరిధిలో గొల్లపుంత శ్రీ శారద మున్సిపల్ ప్రైమరీ స్కూల్ టీచర్ అమలదాసు కావేరి.. మండపేటలోని గొల్లపుంత వద్దనున్న శ్రీశారద మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో ఏడాది క్రితం వరకు అసలు విద్యార్థులు లేక మూతపడే పరిస్థితి వచ్చిపండింది. సరిగ్గా అదే సమయంలో సింగిల్ టీచర్‌గా అమలదాసు కావేరీ అక్కడ నియమితులయ్యారు పిల్లలు లేరని ఒకింత నిరుత్సాహపడిన ఉన్న ఇద్దరు విద్యార్థులకు వినూత్నంగా విద్యాబోధన సాగించారు కావేరి. దీంతో ఆ పిల్లల సమీపంలోని తల్లిదండ్రులకు ఈ విషయం తెలిసి మా పిల్లల్ని స్కూల్‌కు పంపిస్తామని ముందుకు వచ్చారు. దీంతో ఇప్పుడు 11 మంది విద్యార్థులతో కళకళలాడుతూ కనిపిస్తోంది. పిల్లలు లేక మూతపడే స్థాయి నుంచి అక్కడ చదువుతున్న పిల్లలను చూసిన వారు తమ పిల్లల్ని కూడా ఇక్కడే చేర్పించాలన్నంతగా మార్పు తీసుకువచ్చారు కావేరీ. పిల్లలతో మమేకమై.. వారిలో ఒకరిగా కలిసిపోయి కృత్యాధార బోధనతో ముందుకు నడిపిస్తున్నారామె. ఇలా ఆటపాటలతో వినూత్న పద్ధతుల్లో నేర్పిస్తున్న పాఠాలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయడంతో అవి ప్రజల్లోకి వెళ్లడం.. ఆనోటా ఈనోట టీచర్ కావేరీ డెడికేషన్ గురించి తెలియడంతో పిల్లలు రావడం పెరిగింది. ఈ వీడియోలు ఇన్‌స్టా గ్రామ్‌లో వస్తుండడంతో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వరకు చేరాయి. ఆ టీచర్‌ను అభినందిస్తూ లోకేష్ తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. ఉపాధ్యాయురాలు అమలదాసు కావేరి అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట పురపాలక సంఘ పరిధిలోని గొల్లపుంత శ్రీ శారదా మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో ఎస్‌జీటీగా పనిచేస్తున్నారామె.ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన ఎక్స్ ఖాతాలో టీచర్ కావేరి ని ప్రశంసిస్తూ చేసిన ట్వీట్ వైరల్ అయ్యింది. లోకేష్ తన ఎక్స్ ఖాతాలో కావేరి విద్యార్థులతో ఆడి పాడుతూ బోధిస్తున్న వీడియోను షేర్ చేస్తూ "ప్రయత్నమే తొలి విజయం. జీరో అడ్మిషన్ ఉన్న స్కూల్‌ని 11 విద్యార్థులతో నడిపిస్తున్న కావేరికి అభినందనలు. పిల్లల వయసు, ఆలోచనలకు తగ్గట్లు వినూత్నమైన బోధనా పద్ధతులతో పాఠాలు చెబుతున్న తీరు చాలా బాగుంది.. ఆటపాటలతో చదువు నేర్పిస్తూ నైతిక విలువలు, సంస్కృతి సంప్రదాయాలు, దేశభక్తిని బోధించడం చాలా సంతోషం, ఎఫ్ఎల్ఎన్, టీఎల్ఎం రీల్స్ తయారు చేసి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడం ప్రశంసనీయం పర్యవరణ పరిరక్షణ లక్ష్యంగా కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేసిన మీ కృషి చాలా మందికి స్ఫూర్తినిస్తుందని అంటూ అభినందించారు..

**బోధనలోనూ ప్రత్యేక శైలిలో..**

మండపేట గొల్లపుంతలోని శ్రీ శారద మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో సింగిల్ టీచర్‌గా పనిచేస్తున్న కావేరి పిల్లలకు తనదైన శైలిలో పాఠాలు చెప్పడమే కాకుండా నైతిక విలువలు, సాంస్కృతిక సాంప్రదాయాలు, దేశభక్తి భావాలు కూడా బోధిస్తున్నారు. కేవలం బోధనకే పరిమితం కాకుండా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. పిల్లలతో ఆటపాటల ద్వారా పాఠాలు నేర్పించే ఆమె రీల్స్ ఇప్పుడు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. అంతే కాకుండా ఆడపిల్లలపై జరుగుతోన్న అఘాయిత్యాలపై అప్రమత్తం చేస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి పిల్లల్ని అప్రమత్తం చేయడం, వారిలో ప్రతీ అంశంపై విషయ పరిజ్ఞానాన్ని సమపార్జన చేసేలా బోధించడం ఈ టీచర్ ప్రత్యేకం అంటూ విద్యార్థులు తల్లితండ్రులు కావేరీను అభినందనలతో ముంచెత్తుతున్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ తన ప్రయత్నాన్ని అభినందిస్తూ ఎక్స్‌లో ట్వీట్ చేయడంపై సంతోషం వ్యక్తంచేశారు టీచర్ కావేరి.. పిల్లలకు బట్టీపట్టే విధానాన్ని స్వస్తి పలికించి వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పడం ద్వారా వారిలో మరింత విజ్ఞానం, ఉత్సాహం కలుగుతుందని, అందుకే పిల్లలు స్కూల్‌కు చాలా ఉత్సాహంగా వస్తున్నారని తెలిపింది. లోకేష్ ట్వీట్ తర్వాత శారద మున్సిపల్ స్కూల్ కోసం సోషల్ మీడియాలో మంచి గుర్తింపు లభించింది..

# ప్రతి ఒక్కరికి 25 లక్షల హెల్త్ కవరేజీ

విజయవాడ, నవంబర్ 19, ఆంధ్రప్రదేశ్‌లో యూనివర్సల్ హెల్త్ పాలసీ'ని సంక్రాంతి నుంచి అమలు చేయనున్నారు. జనవరి 2026 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి వస్తున్న ఈ పథకం ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజీ అందించనుంది. పేదలకు ప్రత్యేక వరంగా రూ.5 లక్షల వార్షికాదాయం లోపు కుటుంబాలకు రూ.25 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందుతుంది. ఈ పథకంతో రాష్ట్రంలోని 1.43 కోట్ల పేద కుటుంబాలకు మేలు చేకూరుతుందని మొత్తం 5 కోట్ల మంది ప్రయోజనం పొందుతారని ఏపీ బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ విజయ్ కుమార్ ప్రకటించారు. ప్రస్తుతం 'డాక్టర్ ఎన్‌టీఆర్ వైద్యసేవ' పథకం అమల్లో ఉంది. ఈ పథకం కింద 24 గంటల్లో అందించే ఉచిత వైద్య సేవలను ఈ కొత్త భీమా పథకం ద్వారా 6 గంటల్లోపు అందించనున్నారు. ప్రస్తుతం 3,257 రకాల సేవలు అందుతున్నాయి. కొత్త విధానంలో కూడా ఇవి కొనసాగుతాయి. ఇది కేంద్ర ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేసి, నిధఉలు దుర్వినియోగం కాకుండా సమర్థవంతంగా వినియోగించేలా రూపొందించారు. ఈ పథకం ప్రజలకు వరం అని విజయ్ కుమార్ చెబుతున్నారు. అందరికీ ఆరోగ్య రక్షణను హామీ ఇస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఏడాదికి రూ.25 లక్షల ఆరోగ్య భీమా అందుతుంది. ముఖ్యంగా, వార్షికాదాయం రూ.5 లక్షల లోపు ఉన్న పేద కుటుంబాలకు బీమా సంస్థల ద్వారా రూ.2.50 లక్షల వరకు నగదురహిత చికిత్స అందుతుంది. ఈ పథకంతో 1.43 కోట్ల పేద కుటుంబాలు, మొత్తం 5 కోట్ల ప్రజలు ప్రయోజనం పొందుతారు. ఇది రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని ప్రభుత్వం చెబుతోంది. ప్రధాన ఆరోగ్య కేంద్రాల (ఖఉఅ) , పట్టణ ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి రూ.194 కోట్లు కేటాయించారు. ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ నేతృత్వంలో 30 పాయింట్ల ఆరోగ్య సంస్కరణలు అమలులో ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రజలకు వేగంగా అందించాలని అధికారులకు సూచించారు. "సంక్రాంతి నుంచి ప్రతి పేదవారి ఇంటి ముందు ఆరోగ్య రక్షణ హామీ" అంటూ ప్రభుత్వం ప్రచారం కూడా చేస్తోంది. ప్రజలు ఈ పథకం గురించి మరిన్ని వివరాల కోసం స్థానిక ఆరోగ్య కేంద్రాలు లేదా టోల్ ఫ్రీ నంబర్ 104కు సంప్రదించవచ్చు. ఈ పథకం రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థకు మైలురాయిగా మారనుందని, పేదలకు నిజమైన వరం అవుతుందని విజయ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రధాని మోదీ వాచ్ ఖరీదు ఎంతో తెలుసా

## ఇండియా చిహ్నాలుతో తయారీ

న్యూఢిల్లీ, నవంబర్ 19, ప్రధాని మోదీ ఇటీవల పాల్గొన్న అనేక బహిరంగ కార్యక్రమాల్లో ఆయన ధరించిన చేతి గడియారం ఇప్పుడు నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. దీంతో అది ఏ వాచ్ అని అంతా సెర్చ్ చేస్తున్నారు. ఆ వాచ్‌లో నడుస్తున్న పులితోపాటు 1947 నాటి రూపాయి నాణెం కూడా ఉంది. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో తయారు చేసిన ఈ వాచ్ ధర ఎంత ఉంటుంది. దాన్ని ఏ కంపెనీ తయారు చేసింది. ఆ వాచ్ విశేషాలు ఏంటి అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఇటీవల బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొన్నారు. రోడ్ షోలు, బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ధరించిన రిస్ట్‌వాచ్ అందరి దృష్టిని ఆకర్షించింది. జైపూర్ వాచ్ కంపెనీ తయారు చేసిన ఈ టైమ్‌పీస్ పేరు 'రోమన్ బాగ్'. ఇది కేవలం ఒక వాచ్ మాత్రమే కాకుండా.. భారతీయ కళాత్మకత, వారసత్వం, మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ రోమన్ బాగ్ వాచ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టేది దాని డయల్. దీని మధ్యలో 1947 నాటి అసలు ఒక రూపాయి నాణెం ఉంటుంది. ఈ నాణెంపై భారతదేశపు ప్రత్యేక చిహ్నం అయిన నడుస్తున్న పులి బొమ్మ కూడా ముద్రించబడి ఉంది.ఈ వాచ్‌లోని నాణెంపై ఉన్న 1947 సంవత్సరం.. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన సంవత్సరాన్ని సూచిస్తుంది. ఇది భారతదేశం తనదైన గుర్తింపును పెంచుకుంటూ.. స్వయం సమృద్ధి దిశగా వేసిన శక్తివంతమైన అడుగుకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ డిజైన్.. ప్రధాని మోదీ బలంగా సమర్థించే మేక్ ఇన్ ఇండియా నినాదానికి బలమైన మద్దతుగా కనిపిస్తుంది. అంతేకాకుండా ఈ రోమన్ బాగ్ వాచ్‌ను ఆధునిక ఇంజనీరింగ్‌తో రూపొందించారు.ఈ రోమన్ బాగ్ వాచ్ ను మన్నికైన 316ఎల్ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారు చేసిన 43 మిల్లీమీటర్ల కేస్‌ను కలిగి ఉంది. దీనిలో మృదువైన పనితీరుకు, రోజువారీ కచ్చితత్వానికి పేరుగాంచిన నమ్మదగిన జపనీస్ మియోటా ఆటోమేటిక్ మూవ్‌మెంట్ ఉపయోగించారు. దీనికి గీతలు పడకుండా ఉండేందుకు ముందు, వెనుక భాగాల్లో నీలమణి క్రిస్టల్స్‌ను ఉపయోగించారు. ఇక ఈ రోమన్ బాగ్ వాచ్ ధర సుమారుగా రూ.55 వేల నుంచి రూ.60 వేల మధ్య ఉన్నట్లు తెలుస్తోంది.గౌరవ్ మెహతా స్థాపించిన ఈ జైపూర్ వాచ్ కంపెనీ.. అరుదైన భారతీయ జ్ఞాపకాలు, నాణేలు, స్టాంపులు, సాంప్రదాయ డిజైన్‌లను లగ్జరీ గడియారాలుగా మార్చడంలో ప్రసిద్ధి చెందింది. వరల్డ్ కంపెనీలు ఆధిపత్యం కొనసాగిస్తున్న ఈ చేతి గడియారం మార్కెట్‌లో.. ఈ జైపూర్ వాచ్ కంపెనీ బ్రాండ్ భారతీయ లగ్జరీ డిజైన్‌కు కొత్త నిర్వచనాన్ని ఇస్తోంది. ఇక ప్రధాని మోదీ ఈ స్వదేశీ బ్రాండ్‌ను ఎంచుకోవడం ద్వారా.. భారత్‌లో పెరుగుతున్న దేశీయ బ్రాండ్ల నాణ్యత, క్రియేటివిటీని ప్రపంచ వేదికపై చాటిచెప్పడానికి సిద్ధంగా ఉన్నాయనే సందేశాన్ని పంపారు.

# విశ్వవ్యాప్తంగా సత్యసాయి ట్రస్ట్ సేవలు

పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాల సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె. రత్నాకర్ మాట్లాడారు.

సాయి భక్తులు, సేవాదళ్ సభ్యులు, ప్రపంచం నలుమూల నుండి విచ్చేసిన వేలాది మంది భక్తులకు ఆయన ప్రేమపూర్వక అభినందనలు తెలిపారు.

పుట్టపర్తి భగవాన్ సత్యసాయి బాబా జన్మభూమి మాత్రమే కాదు, ఆయన కర్మభూమి కూడా. ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే మానవతా విలువలను ఇక్కడి నుంచే ప్రసారం చేశారు" అన్నారు.

బాబా భక్తులతో మాట్లాడుతూ ఇచ్చిన మాటలను ఆయన ప్రత్యేకంగా స్మరించుకున్నారు."సాయి భక్తులకు బాబా ఇచ్చిన వాగ్దానం? 'దీవెనలు అందించడానికి వస్తాను' ? నేడు ప్రధాని గారి పునీత సందర్శనతో నిజమైంది" అని పేర్కొన్నారు. సత్యసాయి విద్యాసంస్థల్లో చదివిన వేలాది మంది విద్యార్థులు నేడు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవ చేస్తున్నారని గర్వంగా తెలిపారు. ఆ విద్యార్థుల్లో చాలామంది ఈ శతజయంతి కార్యక్రమాలకు ప్రత్యేకంగా విచ్చేసి సేవలో పాల్గొనడం బాబా బోధనల మహాత్మ్యం అని చెప్పారు. పరమపూజ్య బాబా ప్రసంగాల్లో తరచుగా చెప్పిన ఒక ముఖ్యమైన విషయం గుర్తుచేసుకుంటూ రత్నాకర్ అభినందనతో పేర్కొన్నారు."మా అమ్మ చదవలేదు? నన్ను కూడా చదవించలేదు. కానీ ఆమె ఇచ్చిన విలువలు, బాబా ఇచ్చిన దీవెనలు నన్ను నడిపిస్తున్నాయి. దేశంలోని తల్లులు తమ పిల్లలకు జ్ఞానం, విలువలు అందించాలని బాబా ఎల్లప్పుడూ ఉద్బోధించేవారు" అని తెలిపారు. భగవాన్ బోధించిన ప్రేమ, సేవ, ధర్మం మార్గాన్ని భవిష్యత్ తరాలకు మరింత విస్తరించడం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ యొక్క ప్రధాన ధ్యేయమని, భక్తుల సహకారంతో ప్రపంచమంతటా సత్యసాయి సేవలను మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని రత్నాకర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, ప్రఖ్యాత క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ సినీనటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రముఖులు, భక్తులకు రత్నాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాబ్ మేళా పేరుతో నిరుద్యోగ యువత ను మోసం చేయటం సింగరేణి యాజమాన్యం కు తగదు

### నిరుద్యోగ ఉపాధి మాటలకే పరిమిత మా ...?

### అధికారులు స్థానిక యువతకి స్పష్టమైన ప్రకటన చేయాలి

### మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ

భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు ఏరియాలోని ఈనెల 19న మెగా జాబు మేళ అంటూ సింగరేణి కాలరీస్ యాజమాన్యం నిరుద్యోగ యువతీ యువకులను తప్పుదారి పట్టిస్తూ జాబ్ మేళా పేరుతో మోసం చేస్తోందని మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, నిరుద్యోగ యువత కోసం నవంబర్ 9న స్థానిక ఎమ్మెల్యే ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో "మెగా జాబ్ మేళా" పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించిన అధికారులు, మరుసటి రోజే విలేకరుల సమావేశం పెట్టి మరోసారి పెద్ద ఎత్తున పోస్టర్లు విడుదల చేశారని. నవంబర్ 19వ తేదీన పినపాక ప్రాంతంలోని ఏజెన్సీ ఏరియా యువత కోసం జాబ్ మేళా నిర్వహిస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేశారన్నారు. దీంతో తమకు ఉపాధి లభిస్తుందని, ఉపాధి కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్న యువత సుదూర ప్రాంతాల నుండి మణుగూరు వచ్చిన నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళా కోసం ఆశగా ఎదురుచూసిన సింగరేణి అధికారులు ఏ కారణం చెపకుండానే కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రచార ఆర్భాటాలతో పోస్టర్లతో ప్రచార కార్యక్రమం చేపట్టిన అధికారులు జాబ్ మేళా రద్దుకు ఏకారణం చెప్పకుండా ఎలా రద్దు చేశారని ఆమె నిలదీశారు. ఇంత పెద్ద కార్యక్రమం నిలిచిపోయినా, ఏ ఒక్క మీడియా సంస్థ కూడా "ఎందుకు వాయిదా... ?" అనే ప్రశ్న అడగలేని పరిస్థితి నెలకొ నడం బాధాకరమని అభిప్రాయపడ్డారు. అధికారుల ఇచ్చే "చాయ్?బిస్కెట్ల" కోసం వాస్తవాలు పక్కన పెట్టి రాయడం సరైంది కాదని దుర్గ పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలనే బాధ్యత మీడియాపైన ఉందనే విషయాన్ని గ్రహించాలన్నారు. నిజాలను నిర్భయంగా ధైర్యంగా వెలుగులోకి తేవాలని, అంతేకానీ సింగరేణి అధికారులకు వత్తాసు పలుకుతూ కొమ్ము కాయటం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ఇప్పటికైనా మీడియా ప్రతినిధులు నిరుద్యోగ యువత కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఇకనైనా స్థానిక సింగరేణి జీయం, ఎమ్మెల్యే స్థానిక నిరుద్యోగ యువత ఉపాధి కోసం కృషి చేయాలని,జాబ్ మేళా సంగతి అలా ఉంచితే, స్థానిక ఓబీ కంపెనీ, ఎస్ఎంఎస్ ప్లాంట్, ఏషియన్ పెయింట్ బెల్ట్, సివిల్ వర్క్స్ టెండర్స్, కొత్తగా వచ్చే ఎస్ ఎన్ పి సి, గెస్ట్ హౌస్ టెండర్లలో ఉపాధి కల్పించడం వారికి మీరిచ్చే బహుమతిగా నిరుద్యోగులు భావిస్తారు అన్నారు.

# ఉత్తర విద్యుత్ పంపిణిలో జిల్లాకు ర్యాంకుల పంట

## - సూపరింటెండింగ్ ఇంజనీర్ గంగాధర్



పెద్దపల్లి ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ లో ఉన్న 16 జిల్లాలలో అక్టోబర్ నెలలో ఉత్తమ పని తీరు, ప్రతిభ కనబర్చిన సర్కిల్స్ , డివిజన్ లను చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి ర్యాంకులను వెల్లడించారు. ఇందులో పెద్దపల్లి జిల్లా కంపెనీలో ప్రథమ స్థానం దక్కించుకుందని పెద్దపల్లి జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు. పెద్దపల్లి డివిజన్ కంపెనీలో ద్వితీయ స్థానంలో దాసరి తిరుపతి, మంథని డివిజన్ తృతీయ స్థానంలో ప్రభాకర్ సాధించారని, అలాగే సబ్ డివిజన్ లలో ధర్మారం ప్రథమ, సుల్తానాబాద్ ద్వితీయ, కాల్వ శ్రీరాంపూర్ తృతీయ స్థానాల ను సాధించారు. కంపెనీలో మంచి స్థానాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని ఇది పెద్దపల్లి జిల్లాలో పని చేసిన ప్రతి ఒక్క ఉద్యోగి కృషి ఫలితమేనని సమష్టి కృషితోనే సాధ్యమైందని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల ను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ వాటిని సత్వరమే పరిష్కరిస్తూ, లో ఓల్టేజ్ సమస్యా లేకుండా అదనపు ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ బావులకు, బోర్లకు త్వరిత గతిన కనెక్షన్ లను ఇస్తున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్ లలో కరెంట్ పోయిన వెంటనే మరో ఫీడర్ నుండి కరెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. పెద్దపల్లి జిల్లా లో పని చేస్తున్న స్టాఫ్ అందరికి జిల్లాలో ర్యాంకులు సాధించిన ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# అమాయక నక్సలైట్ల చావులకు అర్బన్ నక్సల్స్ కారకులు

### మార్చిలోపు మావోయిజాన్ని అంతమొందిస్తాం

### హుజూరాబాద్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు




హుజురాబాద్, నవంబర్ 19 అమాయకపు నక్సలైట్లు అడవుల్లో చనిపోతుంటే.. అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్షులు, సోషల్మీడియా కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. దళిత, గిరిజన, ఆదివాసీ అమాయకులను రెచ్చగొట్టి నక్సలైట్లుగా మార్చిన అర్బన్ నక్సలైట్లే వారి చావులకు కూడా బాధ్యత వహించాలని అన్నారు. నక్సలైట్ల త్యాగాలపై అర్బన్ నక్సలైట్లు ఆస్తులు కూడగట్టుకుని ప్రభుత్వ నామినేటెడ్, కమిషన్ పదవుల్లో కొనసాగుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే తమ సిద్ధాంతమని పదేపదే చెప్పుకునే అర్బన్ నక్సలైట్లు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు పదవుల్లో కొనసాగుతున్నారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా లేకున్నా మావోయిజానికి బీజేపీకి వ్యతిరేకమని అన్నారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం అసాధ్యమని స్పష్టం చేశారు. అర్బన్ నక్సల్స్ చనిపోయిన కుటుంబాలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అర్బన్ నక్సల్స్ మాటలు నమ్మి మావోయిస్టులు మోసపోవద్దని, లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సాయం అందిస్తాయని, సంతోషంగా జీవించవచ్చని అన్నారు. అమిత్ షా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని, డెడ్ లైన్ కు ముందుగా నక్సలిజాన్ని అంతమొందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నెలకు రూ.2500 , వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి మరిస్తే అర్బన్ నక్సల్స్ ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు. మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆర్థిక ప్రగతిలో భారత్ ను 4వ స్థానానికి చేర్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొట్టమొదటి మహిళా ప్రధాననిగా దేశానికి ఎనలేని సేవలు

## - పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే విజయరామణారావు ఆమె చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ భారత దేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ విగ్రహాన్ని అవిష్కరించిన ఎంపి అనిల్

సికింద్రాబాద్ ఇందిరాగాంధీని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకుని రాంగోపాల్ పేట్ డివిజన్ నల్లగుట్ట ఇందిరానగర్ లో ఏర్పాటు చేసిన ఇందిరాగాంధీ నూతన విగ్రహానీ ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా ప్రధానిగా చేసిన సేవలను ఎప్పుడూ మరచిపోలేమని తెలిపారు. ప్రతి పేదవాడు, మధ్యతరగతి వారు మంచిగా ఉండడానికి ఆ రోజున వారు తీసుకున్న విధానాలు, బ్యాంకులను జాతీయం చేయడం, రోటీ కపడా లాంటి పథకాలను ప్రవేశపెట్టడమేనని పేర్కొన్నారు.

# నగర జీవనశైలితో ఫెర్టిలిటీ సమస్యలు

హైదరాబాద్ లో అధునాతన జీవనశైలి. వేగంగా మారుతున్న ట్రెండ్స్ కారణంగా.. ఫెర్టిలిటీ సమస్యలు అధికమవుతున్నాయని బిర్లా ఫెర్టిలిటీ– ఐవీఎఫ్ సెంటర్ సీఈఓ అభిషేక్ అగర్వాల్ అన్నారు. ఓవైపు కెరీర్లో ఒత్తిడి, మరోవైపు లేట్ మ్యారేజెస్ వంటివి దీనికి ప్రధాన కారణాలని తెలిపారు. బంజారాహిల్స్లో సేవలందిస్తున్న బిర్లా ఫెర్టిలిటీ ఐవీఎఫ్ సెంటర్ గచ్చిబౌలి వేదిక రెండో కేంద్రాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 30 నగరాల్లో 51 సెంటర్లతో సేవలు అందిస్తున్నామని, వారసత్వ వైభవానికి ప్రత్యేకంగా నిలిచే హైదరాబాద్లో బిర్లా మందిర్, బిర్లా ప్లానిటోరియం వంటి ప్రజాదరణ పొందిన వేదికలతో తమకు ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ స్థాయి ల్యాబ్ టెక్నాలజీ, క్లిని కల్ ప్రోటోకాల్స్ తో ప్రతి దశలో రోగికి స్పష్టమైన సమాచారం ఇవ్వడం తమ కేంద్రం ప్రత్యేకతని వివరించారు. భవిష్యత్ ప్రణాళికల దృష్ట్యా నగరంలో మిగతా వారితో పోల్చితే తక్కువ ధరలకే ఈ సేవలు అందిస్తున్నా మని, పారదర్శకమైన సేవలు అందించనున్నామని అన్నారు. ఐటీ ఉద్యో గులు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో ఎగ్ ఫ్రీజింగ్, ఫెర్టిలిటీ అసెస్మెం ట్స్పై ఆసక్తి పెరుగుతోందనీ.. ఈ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నగరంలోని జంటల్లో భయం, సందేహం ఎక్కువని, అందుకే మొదటి కన్సల్టేషన్ నుంచే అవగాహన కల్పించడం తమ లక్ష్యమని బంజారాహిల్స్ సెంటర్ హెడ్ డా. ఝాన్సిరాణి వివరించారు.

# జువెలరీ పేరుతో భారీ మోసం

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో నరేందర్ చౌదరి అనే జువెలరీ షాపు యజమాని ఘరానా మోసం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అజయ్ జువెలరీ పేరుతో కొన్నేళ్లుగా బంగారు నగల షాపు నిర్వహించి స్థానికులను నమ్మించి నట్టేటా ముంచి ఉడాయించాడు. నగలు చేయిస్తా అని కొందరి వద్ద, నగలు తనఖా పెట్టుకొని మరి కొందరి దగ్గర డబ్బులు నగలు తీసుకొని బోర్డు తిప్పేశాడు. రఘు అనే యువకుడు నగల కోసం తన పాత బంగారం తోపాటు కొన్ని డబ్బులు కూడా ఇవ్వగా... గత నాలుగు రోజులుగా షాపు తెరవకుండా, ఫోన్ కూడా ఎత్తకపోవడంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో నగల వ్యాపారి బాగోతం వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే 12 మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా... మరో వంద మంది బాధితులు ఉండవచ్చని, మొత్తం కలిపి దాదాపు 2 కోట్ల రూపాయలకూ పైగా మోసం చేసి ఉడాయించినట్టు తెలుస్తోంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు... సదరు నగల వ్యాపారి రాజస్థాన్ కు చెందిన వాడని, స్థానికుల నమ్మకాన్ని సొమ్ము చేసుకొని మోసానికి పాల్పడినట్టు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామని తెలిపారు.

# హైదర్ నగర్ లో సిసిబీటీ రోడ్ల మరమత్తు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి

హైదరాబాద్ కొంత మంది స్వార్ధపరులు జీవోలు లేకుండానే 60 ఫీట్ల రోడ్డుని 100 ఫీట్లదిగా చూపించి 30 అంతస్తులపైనే భవనాలు నిర్మించి అమ్ముకుని వెళ్లిపోయారని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పి ఎస్ సి చైర్మన్ అరికెపూడి గాంధీ మండిపడ్డారు. దీనివల్ల జేఎన్టీయూ, ప్రగతినగర్ మార్గంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హైదర్నగర్ డివిజన్లో రూ.1.83 కోట్లు విలువైన సిసిబీటీ రోడ్ల మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ అక్రమాల విషయాన్ని ఉఊఓఅ కమిషనర్కు వివరంగా తెలిపామని, కౌన్సిల్ సమావేశంలో కూడా ప్రస్తావించనున్నామన్నారు. హైదర్నగర్ డివిజన్లో 90% అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు త్వరలో ముగుస్తాయని గాంధీ చెప్పారు.



**సనత్ నగర్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మల్లెల కిరణ్ కుమార్ మరియు పొలిమేర సంతోష్ కుమార్

# బి.సి రిజర్వేషన్లు పెంచాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదు



ప్రజాబలం ప్రతినిధి:హైదరాబాద్ నవంబర్ 19 స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని 2 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఊరించి %-% ఊరించి చివరకు పాత జీవో ప్రకారం 22 శాతం అమలు చేస్తామని మొన్న క్యాబినెట్ లో నిర్ణయించడం అన్యాయం. ఈ నిర్ణయం ఉపసంహరించుకొని 42 శాతం అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ వేలాదిమంది విద్యార్థులు నేడు గ్రేటర్ హైదరాబాద్ హస్తినాపురం చౌరస్తా నుంచి ఎల్బీనగర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేష్ నాయకత్వం వహించారు. బి.సి ఐక్య వేదిక అధ్యక్షులు అనంతయ్య, రాష్ట్ర బి.సి సంఘం అధ్యక్షులు రాజేందర్ సమన్వయము చేశారు.ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని విమర్శించారు. 42శాతం అమలుకు, బీసీలకు చట్టబద్ధంగా ఇచ్చేందుకు మొదటి నుంచి ప్రభుత్వం చిత్తశుద్ధి కృషి చేయలేదు. రిజర్వేషన్ల కేసు హైకోర్టులో నడుస్తుండగా తీర్పు రాకముందే ఎన్నికలు జరగవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. సర్పంచ్ కాలపరిమితి ముగిసిన 2 సంవత్సరాలు గడిచిన ఈ రిజర్వేషన్ల సమస్య కోర్టులో తేలలేదు. ఇంకో నెల - రెండు నెలలో తీర్పు వస్తుంది. అప్పటివరకు ఎన్నికలు ఆపడానికి అభ్యంతరం ఏముందని ప్రశ్నించారు.ప్రభుత్వానికి ఈ రిజర్వేషన్లను చట్టబద్ధం చేయడానికి సమస్య పరిష్కారానికి అనేక ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ ఏ ప్రయత్నం చేయడం లేదు. అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి ప్రధానమంత్రి కలవడానికి ప్రయత్నం చేయడం లేదు. ఎందుకు ఈ చర్యలు తీసుకోలేదు. అలాగే పార్లమెంటులో లోక్ సభ లో కాంగ్రెస్ నాయకత్వం వహించే ఇండియా కూటమికి 240 మంది ఎంపీలు ఉన్నారు. ఒకనాడు కూడా ఈ కూటమి సభ్యులు బీసీ రిజర్వేషన్ల సమస్యపై పార్లమెంట్ లో ప్రశ్నించలేదు. వాకేట్ చేయలేదు. ఇతర అంశాలపై నెల తరబడి పార్లమెంటు బహిష్కరించారు. కాంగ్రెస్ ఎంపీలు బీసీల రిజర్వేషన్ల గురించి ఎందుకు నోరెత్తడం లేదు. ఇదే నా వీరి చిత్తశుద్ధి అన్నారు.నిన్న జరిగిన క్యాబినేట్ లో మొదటగా గ్రామ పంచాయితీ ఎన్నికలు జరుపుతాం అని ప్రకటించారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు పార్టీపరంగా ఉండవు. పార్టీ పరంగా 42 శాతం ఇస్తామని చెప్పడం ఎంతవరకు కూడా సమంజసం కాదు. ఇది పచ్చి మోసం %-% దగా యున్నారు. మార్చి లోపు ఎన్నికలు పూర్తి చేయకపోతే 3వేల కోట్లు వృథా అవుతాయని ముఖ్యమంత్రి అంటున్నారు. 3 వేల కోట్ల బడ్జెటు కంటే బి.సి రిజర్వేషన్ ముఖ్యం. ఎందుకంటే 3వేల కోట్లను సర్దిచేయడం సులువే కాని 2 కోట్ల మంది బి.సి సమాజం ఎదురుచూస్తున్నా రిజర్వేషన్లను పెంచక పోవడం అన్యాయం కాదాయన్నారు. మర్చి లోగా బడ్జెటు ఆగిపోతాయి అన్నారు. మార్చికి ఇంకా 4 నెలలు సమయం యున్నది. హై కోర్టు లో ఉన్న కేసు నెలలోపు పూర్తి అవుతుంది. ఇంతలో అఖిల రాజకీయ పక్షాలతో ప్రధానమంత్రితో చర్చలు జరిపి సమస్య పరిష్కారం చేయవచ్చు. అలాగే హై కోర్టులో కేసు గెలిచే అవకాశం యుంది. రాజ్యాంగాబద్ధంగా, చట్ట బద్ధంగా కేసు బలంగా యుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ఉ%6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది దాని ప్రకారం అసెంబ్లీ చట్టం చేశారు. అలాగే జనాభా లెక్కలు ఉన్నవి. అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినపుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు తీర్పు కూడా ఉన్నది. దీనిలో న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున కోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారు. భారీ ఎత్తున్న జరిగిన ఈ ప్రదర్శనకు పోలీస్ బందోబస్తు భారీగా చేసారు.ఈ ప్రదర్శనలో పగిళ్ల సతీష్, నీల వెంకటేష్, అనంతయ్య, రాజేందర్, రాజ్ కుమార్, అజయ్, అంజి గౌడ్, శివ యాదవ్, అఖిల్, ప్రేం, ప్రవీణ్, వంశీ, అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా భారతరత్న, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు.




వేములవాడ టౌన్ (ప్రజాబలం), బుధవారం రోజున వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉక్కు మహిళ భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను వేములవాడ పట్టణంలోని మహంకాళి ఆలయం దగ్గర ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత నారి శక్తిని చాటి చెప్పిన గొప్ప నాయకత్వం, విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని ముందుకు నడిపిన ధీరత్వం ఇందిరాగాంధీ స్వంతమని అన్నారు. సంక్షోభాలను, సవాళ్లను స్వీకరించి గెలిచిన సంకల్పం దేశ ప్రగతి పేదల అభ్యున్నతి చెరగని ముద్ర వేసిన భారత తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషదాయకమని అన్నారు. పేదరిక నిర్మూలన చేసి పేదవారు ఉండవద్దనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి రోటి, కప్పుడా, హౌ ర్ మకాన్ ఉండాలని చెప్పిన గొప్ప మహిళా నాయకురాలు ఇందిరా గాంధీ అని అన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి ధనికులే బ్యాంకులలో దాచుకోవడం కాకుండా ప్రతి ఒక్కరూ బ్యాంకులలో డబ్బులు దాచుకునే విధంగా చేసినటువంటి గొప్ప వ్యక్తురాలు ఇందిరాగాంధీ అని తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, అప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఈనాడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లే ప్రతి ఒక్క పేదల కళ్ళలో ఆనందం చూడాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇస్తున్నటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీది అని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ, పేదల సంక్షేమాన్ని కోరుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఇందిరమ్మ రాజ్యమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఎప్పుడు ప్రజల పక్షాన ఉండి ప్రజల కోసం పరితపించే కుటుంబం గాంధీ కుటుంబం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డ రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు బింగి మహేష్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, పులి రాంబాబు గౌడ్, ఇప్ప పూల అజయ్, తోట రాజు, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, వస్తాది కృష్ణ, సాబీర్, కోయల్ కార్ మస్తాన్, కోలకాని రాజు, నాగుల రాము, నాగుల విష్ణు, అబ్దుల్ రజాక్, సాయిని అంజయ్య, కట్కూరి శ్రీనివాస్, అంబటి చందు, న్యాత నవీన్, బొందిల మహేష్, ఇర్ఫాన్, షాహిద్, మరిపల్లి రాజు, వలి మహమ్మద్, మైలారం రాము, రమేష్, పోకల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ లక్కీ డ్రా పేరుతో భారీ సైబర్ మోసం

## యూట్యూబ్ వీడియోతో రూ. 56,299/- పోగొట్టుకున్న బాధితుడు




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 19:మందమర్రి మండలంలోని ఊరు రామకృష్ణాపూర్ నివాసి ఒకరు ఆకపడి, యూట్యూబ్లో ప్రసారమైన 'కేరళ లక్కీ డ్రా' పేరుతో చేసిన మోసపు వీడియోను చూసి ఏకంగా రూ. 56,299/- పోగొట్టుకున్న సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్.ఐ రాజశేఖర్ తెలిపారు.

బాధితుడు యూట్యూబ్లో కనిపించిన 'కేరళ లక్కీ డ్రా' వీడియోను చూసి, అందులోని వివరాల మేరకు కేవలం రూ. 20/- చెల్లించి ఫోన్‌పే ద్వారా లాటరీ టికెట్ కొనుగోలు చేశారన్నారు.అనంతరం బాధితుడి సెల్ కు గుర్తు తెలియని నెంబర్ నుండి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. అందులో 'లక్కీ డ్రా' ద్వారా భారీ మొత్తం రూ. 5,00,000/- గెలుచుకున్నట్లు తెలిపారు.ఈ బహుమతిని పొందాలంటే 'ప్రాసెస్ ఫీజు' క్రింద రూ. 4,999/- చెల్లించాలని కోరగా, బాధితుడు ఆ మొత్తాన్ని చెల్లించారు.ఆ తర్వాత, మోసగాళ్లు అదే నెంబర్ కి మరోసారి రూ. 10,000/- మరియు రూ. 20,000/- చెల్లించాలని ఒత్తిడి చేయగా, బాధితుడు ఆ డబ్బులు కూడా పంపారు. కొన్ని రోజుల తర్వాత, రూ. 9,500/- మరియు రూ. 9,000/- పంపమని ఒత్తిడి చేయడంతో, గెలుచుకున్న డబ్బులు వస్తాయనే ఆశతో బాధితుడు ఈ మొత్తాన్ని కూడా చెల్లించారు. చివరిగా రూ. 7,799/- కూడా పంపించడంతో, మొత్తం మీద మోసగాళ్లు బాధితుడి నుండి రూ. 56,299/- వసూలు చేశారన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రాజశేఖర్ పలు సూచనలు ప్రజలకు తెలిపారు. లాటరీ మెసేజీలను నమ్మవద్దని గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే 'మీరు లాటరీ/బహుమతి గెలిచారు' అనే సందేశాలను, కాల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకండన్నారు.ఫీజుల పేరుతో డబ్బు కట్టవద్దని బహుమతిని అందుకోవడానికి ప్రాసెసింగ్ ఫీజు, ట్యాక్స్, ఇన్సూరెన్స్ వంటి ఏ కారణంతో డబ్బు అడిగినా, అవి 100% మోసపూరితమైనవిగా గుర్తించండన్నారు. వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచాలని మీ బ్యాంక్ వివరాలు, %ఖా, జు...% వంటి అత్యంత ముఖ్యమైన వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియచేయవద్దన్నారు. ప్రజలు ఇలాంటి మోసాలకు గురైతే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని ఎస్.ఐ. రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత రాజకీయ ముసలం?



ప్రజాబలం ప్రతినిధి: హైదరాబాద్ నవంబర్ 19 రంగా రెడ్డి జిల్లాలో ఇంతకాలం ఎవ్వరికి వారే యమున తీరు గా ఉన్నా నాయకులు ఇప్పుడు ఐక్యరాగం ఆలపిస్తున్నారు. రంగా రెడ్డి జిల్లాకు సంబంధం లేని సీసాల రాజి రెడ్డి నీ, జిల్లా అధ్యక్షుడిగా ఖరారు చేస్తారనే ప్రచార నేపథ్యములో జిల్లా నాయకులు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల మీద భగ్గు మంటున్నారు. ఇప్పటికే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షు పదవి కోసం, వేణు గోపాల్, దేపా భాస్కర్ రెడ్డి, కొత్త కురమ శివ కుమార్, బొక్క చెన్న రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ నగర పాలక మాజీ మేయర్ చిగి రింత పారిజాత రెడ్డి వంటి స్థానికులు పోటీలు పడుతుంటే జిల్లాకు సంబంధం లేని రాజి రెడ్డి నీ ఏలా సిఫార్స్ చేస్తారని జిల్లా అధ్యక్షులు, పి సి సి ప్రెసిడెంట్ ను నిలతీస్తున్నారు. ఈ మేరకు జిల్లా నాయకులు రాజి రెడ్డి నియామకాని వ్యతిరేకిస్తూ సంతకాలతో కూడిన పిర్యాదు పత్రాన్ని అధిష్టానానికి పంపినట్లు తెలుస్తుంది. రాజిరెడ్డి అభ్యర్థిత్వాని ఏఐసీసీ లోని కీలక సభ్యుడు వ్యతిరేకించినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని రాజి రెడ్డి నియామమకా కాని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఇంతకు ఎవ్వరు రాజి రెడ్డి... జనగాం జిల్లాకు చెందిన రాజి రెడ్డి గతములో ఎల్ బి నగర్ నియోజక వర్గం కొత్త పేట డివిజన్ నుండి గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ కు పోటీ చేసి ఘోరంగా ఓడిపోయారు. కానీసం అప్పటినుండి ఐనా జిల్లా నాయకులతో సంభందాలు లేవ్వు. ఓటర్ ఐడి, ఆధార్ వంటివి జనగాం నియోజక వర్గములో వున్నావి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జనగాం అసెంబ్లీ టికెట్ ప్రయత్నం చేసిన వ్యక్తి రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎలా నియమామకం చేస్తారని అధిష్టాన్ని ప్రశ్నిస్తున్నారు.

# వెండితెరపైకి వనజీవి రామయ్య జీవిత చరిత్ర

# ఈనెల 21 న చిత్ర షూటింగ్ ఖమ్మంలో ప్రారంభం






ఖమ్మం (ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాబలం) ఖమ్మం కోటి మొక్కల రామయ్యగా వనజీవి రామయ్యగా ప్రసిద్ధుడైన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల రెడ్డిపల్లి గ్రామానికి చెందిన దరిపల్లి రామయ్య గురించి తెలియని వారందరు పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో ఆయనదో అండ్ పైలే వేరు వృక్షో రక్షతి రక్షితః అన్న నినాదంతో అనేక చెట్టు పెంచి వాటికి నీళ్ల వసతి కూడా కల్పించి ప్రజల మన్నలు పొందాడు మొదట్లో సడక ఊరూరూ తిరుగుతూ ఆయన గింజలు కలెక్ట్ చేసి వాటి నాటి నీటి వసతి కల్పించి వాటి సంరక్షణకు అనేక విధాలుగా తోడ్పడ్డాడు ఏ అధికారి కలిసిన ఏ మంత్రి ని కలిసిన ప్లకార్డులతో తగిలించుకొని తను చేసే సేవను ప్రజలకి నాయకులు అధికారులు తెలియజేశారు కల్పించి చేసిన పర్యావరణ పరిరక్షణ ప్రచారం అందరికీ తెలిసేవిధంగా శుభకార్యాలకు హాజరైన సందర్భాల్లో మొక్కలను బహుమతులు గా అందించడం ఆయన ప్రత్యేకం ఈ ఏడాది ఏప్రిల్లో ప్రకృతి ఒడిలో ఒదిగిపోయారు తన తుది శ్వాస వరకు పర్యావరణం కోసమే తపించిన వనజీవి చరిత్ర అందరికీ గుర్తుండిపోయేలా ఆయన జీవిత చరిత్ర ఇప్పుడు వెండితెరపైకి ఎక్కిస్తున్నారు మన ఖమ్మం జిల్లా బల్లేపల్లి ప్రాంతానికి చెందిన మ్యూజిక్ డైరెక్టర్ మోహన్ అనేక చిత్రాలకు సంగీతం అందించి ప్రజల మన్నలు పొందాడు తన జిల్లా చెందిన అంతేకాకుండా మొదటిసారి ఖమ్మం జిల్లా వ్యక్తి పద్మశ్రీ పొందిన దరిపల్లి వనజీవి రామయ్య జీవిత చరిత్ర సినిమాను చిత్రీకరించుచున్నాడు దీనికి సంబంధించిన వివరాలను చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న వేమగంటి సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్ తెలియజేశారు వేముగంటి దర్శకత్వంలో ప్రముఖ సినీ నటుడు బ్రహ్మాజీ రామయ్య పాత్రలో నటిస్తున్నారని తెలిపారు ఈ నెల 21న ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలోని నేచర్ వ్యాలీలో చిత్రీకరణ ప్రారంభమవు తుందని తెలిపారు రామయ్య జీవిత చరిత్ర భావి తరాలకు తెలియజేసి స్ఫూర్తిని కలిగించాలనే ఉద్దేశ్యంతో ఈ చిత్ర నిర్మాణం చేపట్టామని మొక్కల ప్రేమికుడు ప్రకృతి సహవాసి రామయ్యకు నివాళిగా చిత్రాన్ని సమర్పిస్తున్నామని తెలిపారు చిత్ర సంగీత దర్శకుడు మోహన్ సంగీతం అందించడం సినిమాకు హైలెట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి బల్లేపల్లి మోహన్ సింగర్ గా సంగీత రాష్ట్ర అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 19**జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి ఈ సందర్భంగ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడు రాచపల్లి రాజకుమార్ మాట్లాడుతూ భారత తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేకు కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.అదేవిధంగా దేశ తొలి మహిళా ప్రధాని, ధైర్య సాహసాలకు, భారతీయ మహిళా శక్తికి ప్రతీక, ఉక్కు మహిళ, జమిందారీ వ్యవస్థ రద్దు, బ్యాంకుల జాతీయకరణ, హరిత విప్లవం, భూ సంస్కరణలు, అణుశక్తి అభివృద్ధి, మహిళా సాధికారిత లాంటి ఇందిరాగాంధీ కీలక సంస్కరణలు దేశ అభివృద్ధికి నిదర్శనం దేశం కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా దేశానికి ప్రాణాలను అర్పించినటువంటి ఇందిరా గాంధీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినటువంటి తొలి మహిళ ఇందిరాగాంధీ కి ఘన నివాళులు అర్పిస్తూ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు పూదారి రేణుక శివకుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిని రవి జమ్మికుంట మండల అధ్యక్షులు వీరమని పరుశురాం, ఎండి సలీం, పాతకాల ప్రవీణ్ పాతకాల అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు







**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 19 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీ,మండల కాంగ్రెస్ పార్టీ నేతలు స్థానిక ఐబీ గెస్ట్ హౌస్‌లో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించరు,నేతలు ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, తదనంతరం నాయకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అరటిపండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తూ సామాజిక సేవకు ముందుకొచ్చారు. అవసరంలో ఉన్నవారికి సాయం చేయడం నిజమైన కర్తవ్యమని తెలియజేశారు,కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... ఇందిరా గాంధీ భారతదేశంపై చెరగని ముద్ర వేసిన నాయకురాలు.ఆమె తీసుకున్న నిర్ణయాలు దేశాభివృద్ధికి దిశగా ముందుకు నడిపించాయి. భారతీయ మహిళలకు ప్రాతినిధ్యం వహించిన తొలి ప్రధానమంత్రి, ఆయరన్ లేడీ గా దేశాన్ని ఎంతో ఆధునీకరించిన నేతగా,సమాజం కోసం, పేద ప్రజల కోసం ఎంతో కృషి చేసిన మార్గదర్శకురాలు ఇందిరా గాంధీ.ఆమె జీవితం నుండీ అందరూ స్ఫూర్తి పొందాలి.అని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్టిఏ మెంబెర్ అంకతి శ్రీనివాస్,మండల అధ్యక్షులు పింగళి రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేలా రాజు,మండల యూత్ అధ్యక్షులు బొప్పు సుమన్,మాజీ ఎంపీటీసీ మడిపెల్లి స్వామి,మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు అమీర్, రవీందేర్,హాజీ, సుగుణకర్,రాజమౌళి, నర్సింమ చారి,దుమ్మని సత్యం కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

## ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాబలం)** ఖమ్మం భారత దేశంలో తొలి మహిళా ప్రధాని గా ఇందిరా గాంధీ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ సేవలను కొనియాడారు. నాటి నుండి కూడా కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని అందులో భాగంగానే నేడు మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలకు మహిళా పేరుతోనే పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా ఇందిరమ్మ జయంతి సందర్భంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.



ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు బాలసాని లక్ష్మీనారాయణ నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు పుచ్చకాయల వీరభద్రం, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, జిల్లా కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్న కృష్ణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ నగర కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ బేగ్,గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, నూకారపు వేంకటేశ్వరరావు, కాళంగి కనకరాజు జహీర్ జాకీర్ హుస్సేన్,యాసబోయిన శ్రీశైలం రాంబాబు కొంటెముక్కల నాగేశ్వరరావు, కిలారి అనిల్ భూక్యా సురేష్ నాయక్ వసీం మహమూద్ బెజ్జం గంగాధర్ లింగాల రవికుమార్ జాని ఫరీద్ ఖాద్రి భవానీ సుకన్య లక్ష్మీ ఉమాదేవి శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు



# ఇస్లాంలో అలా లేదు: ఒవైసీ

హైదరాబాద్ ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ నబీ ఆత్మాహుతి బాంబు దాడిని సమర్థిస్తున్న వీడియో వైరల్ అయ్యింది. దీనిపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇస్లాంలో ఆత్మహత్య, అమాయకులను చంపడం ఘోరమైన పాపం. ఇలాంటి చర్యలు దేశ చట్టాలకు కూడా పూర్తి విరుద్ధం. దీన్ని తప్పుగా అర్థం చేసుకోవడానికి ఏమీ లేదు. ఇది ముమ్మాటికే ఉగ్రవాదమే' అని ఒవైసీ పేర్కొన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యం పెంపొందించుకోవాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాబలం)** ఖమ్మం విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యం పెంపొందించుకోవాలని గ్రంథాలయాలలో విస్తృతమైన పరిజ్ఞానం కలిగే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. నిన్న ఖమ్మంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ఆరవ రోజు విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన సర్వసాలని పుస్తకాలు వార్త పత్రికలు చదివి జ్ఞానం పెంచుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఖమ్మం నగరం కి చెందిన పలు ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ గ్రంథాలయ వారోత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కరుణ కుమారి గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు సెక్రటరీ ఇమామ్ గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ సిహెచ్ శ్రీనివాస్ ఎస్ లలిత కుమారి అఖిల్ సుమలత విజయ కుమారి నాగలక్ష్మి రవిబాబు భూక్యా బాబు రోహిత్ తదితరులు పాల్గొన్నారు



# స్మశాన వాటిక సాధన కోసం సంతకాల సేకరణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 19**మందమర్రి పట్టణంలోని యాపల్ అంగడి బజార్, పాత బస్టాండ్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న స్మశాన వాటిక లేమిపై 'స్మశాన వాటిక సాధన కమిటీ' బుధవారం రోజు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. తమ ప్రాంతంలో స్మశానం లేకపోవడం వల్ల దశాబ్దాలుగా పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టమని తెలిపారు

ఏడు దశాబ్దాల సమస్య

యాపల్ అంగడి బజార్, పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల ప్రజలు గత సుమారు 70 సంవత్సరాలుగా స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కేకేటు ప్రాంతం వద్ద ఉన్న స్థలాన్ని స్మశాన వాటిక కోసం ఉపయోగించారు. అయితే, ఇటీవల ఆ స్థలం కూడా కబ్జాకు గురి కావడంతో సమస్య మరింత జటిలమైంది.

వెయ్యికి పైగా సంతకాలు సేకరణ

ప్రజలు ఈ దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు స్మశాన వాటిక సాధన. కమిటీ సభ్యులు వాడవాడలా తిరిగి, పాత బస్టాండ్ ప్రాంతంలో ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేసి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000కి పైగా సంతకాలను స్వీకరించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ఎమ్మార్వో కార్యాలయంలో వినతి

సేకరించిన ఈ సంతకాలను ఎం.ఆర్.వో కార్యాలయంలో అందజేసి, సమస్య తీవ్రతను తెలియజేయాలని కమిటీ సభ్యులు నిర్ణయించుకున్నారు. స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ప్రజల నుంచి విస్తృత మద్దతు పొందారు. స్మశాన వాటిక కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108 వ జయంతి వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 19** మందమర్రి పట్టణంలో ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ 108 వ జయంతి వేడుకలను బుధవారం కార్మిక మైనింగ్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ ప్రధాని శ్రీమతి శ్రీ ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ లు మాట్లాడుతూ ఇందిరా గాంధీ మన భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధాని అని మన భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారి కుమార్తె ఇందిరా గాంధీ గారని నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఇందిరా గాంధీ ప్రధానికి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేసిన గొప్ప నాయకురాలు అన్నారు.

శ్రీమతి శ్రీ ఇందిరా గాంధీ ప్రధానమంత్రి గా ఉన్న సమయంలో ఈ దేశంలో పేద ప్రజలు ఉండద్దనే ఉద్దేశంతో గరీబ్ హఠావో అనే నినాదంతో పేద ప్రజల్లోకి వెళ్లి వారికి అవసరమైనటువంటి రోటి కపడ మఖాన్ ప్రజలకు తిండికి బట్టకు ఇల్లుకు ఎలాంటి లోటు ఉండదనే ఉద్దేశంతో వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించిన ఘనత శ్రీమతి శ్రీ ఇందిరా గాంధీకి దక్కుతుందన్నారు. వారి కుటుంబం పేద ప్రజల కుటుంబం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకురాలు కుటుంబం ఇందిరా గాంధీ గారిది కావున ప్రతి ఒక్కరు ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు

ఎండి జమీల్

పైడిమల్ల నర్సింగ్ కనకం రాజు

ఎండి సుకూర్ జమాల్పూర్ నర్సోజి

మాయ తిరుపతి మహంతు అర్జున్ సట్ల సంతోష్ గౌడ్ వడ్లూరి సునీల్ కుమార్ బేర వేణుగోపాల్ నూతి అంజి ఓరుగంటి సురేందర్ తూముల శ్రీనివాస్ ధనుకు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎగ్ డే



**రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 19 (ప్రజాబలం ప్రతినిధి)**ఈరోజు బివి రావు వెంకటేశ్వర హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ పుట్టినరోజు, ఎన్ ఇ సి సి డే సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూ నగర్ లో 170 మంది విద్యార్థులకు ,ఉపాధ్యాయులకు ఒక్కొక్కరికి రెండు కోడిగుడ్లను వెన్ కాబ్ బ్రాంచ్ మేనేజర్ రాజి రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ బివి రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, కోడుగుడ్డు లోని పోషక విలువలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకాబ్ మార్కెటింగ్ ఇన్చార్జ్ , స్టాఫ్ , ఉపాధ్యాయులు రజిత, లావణ్య, ప్రవళిక, చందన,కరుణ పాల్గొన్నారు.

# కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 19 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం లో జిల్లా కబడ్డీ అసోసిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా జూనియర్ కబడ్డీ శిక్షణ శిబిరాన్ని,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కబడ్డీ మ్యాటును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలో క్రీడాకారులు ముందుకు వస్తే రాష్ట్ర స్థాయిలో క్రీడలను నిర్వహించడానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఇటీవల క్రికెట్ క్రీడాకారులకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానాలు కేటాయించడం జరిగిందన్నారు. గతంలో కబడ్డీ క్రీడాకారులకు ఇచ్చిన మాట ప్రకారం కబడ్డీ మ్యాట్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..

# అపెరల్ పార్క్ లో పరిశ్రమలు సందర్శించిన ఇంచార్జి కలెక్టర్

## వస్త్ర ఉత్పత్తుల తయారీ పరిశీలన



**రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ – 19(ప్రజాబలం ప్రతినిధి)**సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో ఏర్పాటు చేసిన గ్రీన్ నీడిల్, టెక్స్ పోర్ట్ పరిశ్రమలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమల్లో వస్త్ర తయారీ దశలను మొత్తం పరిశీలించారు. ఎక్కడికి ఎగుమతి చేస్తారో వివరాలు తెలుసుకున్నారు.వాటిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడారు. ఎంత మంది పనిచేస్తున్నారు? ఎక్కడి నుంచి వస్తున్నారు? ఎన్ని గంటలు పని చేస్తారు? ఎంత వేతనం అందుతుంది? ఇక్కడి దాకా ఎలా వస్తారు తదితర అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం అపెరల్ పార్క్ లో ఉన్న వీవింగ్ షెడ్లను పరిశీలించారు. ఎంత విస్తీర్ణంలో కట్టారో చేనేత జౌళి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, తహసిల్దార్ మహేష్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం కుప్పలు ఢీకొని ఒకరు మృతి

## అల్లాదుర్గం మండల పరిధిలోని జాతీయ రహదారి 161 పైన



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** రోడ్డుపై ఆరబోషన ధాన్యం కుప్పల కారణంగా ఆటో బోల్తాపడి,ఒకరు అక్కడికక్కడే మృతి చెందిన , సంఘటన అల్లాదుర్గం మండలం లో,రాత్రి జరిగింది, స్థానికుల వివరాల ప్రకారం, పెద్ద శంకరంపేటకు చెందిన అహ్మద్ హుస్సేన్(55) అల్లాదుర్గంలోని ఎల్లమ్మ తల్లి దర్శనం ముగించుకొని, తిరుగు ప్రయాణంలో ఆటోలో వస్తున్నానరు , రాంపూర్ శివారులో, రోడ్డుపై ఆరబోసిన ధాన్యం కుప్పల, పైకి ఆటో ఎక్కి బోల్తా పడింది, దీంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు.......

# రైల్వే లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

## హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ – 19(ప్రజాబలం ప్రతినిధి)**కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు. కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి బుధవారం హాజరయ్యారు.కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ జిల్లాలో 40 కిలోమీటర్ల మేర ఉందని వివరించారు. కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా భూసేకరణ, అటవీ శాఖ అనుమతి ఇతర పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్సులో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన ఎస్సై టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్న ప్రజలు

## మెదక్ జిల్లా టెక్మాల్ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారుల రైడ్

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 19, (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా,** టేక్మాల్ పోలీస్ స్టేషన్ పై ఎసిబి అధికారుల దాడి, ఎస్సై రాజేష్ 50,వేల లంచం తీసుకుంటుండగా, రెడ్ హ్యాండెడ్ గా







పట్టుకున్న ఏసీబీ అధికారులు, ఏసీబీ అధికారుల చేతుల నుంచి తప్పించుకొని పారిపోయిన ఎసఐ,వ్యవసాయ పొలాల వద్ద ఎస్సై రాజేష్ ను పట్టుకున్న ఏసీబీ అధికారులు, ఎస్సై రాజేష్ పోలీస్ స్టేషన్ కు తరలించి, విచారిస్తున్న ఏసీబీ అధికారులు, ఎస్సై రాజేష్ ఏసీబీకి చిక్కడంతో, టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్న ప్రజలు,ఎస్సై రాజేష్, రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా,రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు, టేక్మాల్ శివారులోని వ్యవసాయ పొలాల వద్ద ఎస్సై రాజేష్ ను పట్టుకున్న ఏసీబీ అధికారులు, ఎస్సై రాజేష్,ను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారిస్తున్న ఏసీబీ అధికారులు,ఎస్సై రాజేష్,ఏసీబీకి చిక్కడంతో టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్న ప్రజలు.

# వేములవాడ పట్టణ సెల్ పాయింట్ అసోసియేషన్ అధ్యక్షునిగా కోనమ్మ గారి రాము ఏకగ్రీవ ఎన్నిక.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ పట్టణ సెల్ పాయింట్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ సెల్ పాయింట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కోనమ్మ గారి రామును సెల్ పాయింట్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా పబ్బా ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా అంబటి మహేష్, నేరెళ్ల సాయి, కోశాధికారిగా నాగుల వెంకటేశం, సంయుక్త కార్యదర్శులుగా తాటికొండ శ్రీనివాస్, చేపూరి ప్రాణవ్, సాదిక్, బత్తిని సంతోష్, కార్యవర్గ సభ్యులుగా ఏ దిగ తిరుపతి, దెబ్బేటి సంతోష్, ఎం. సాయి, బి .సురేందర్, షఫీ, పెంట రాజు, సలహాదారులుగా మంచాల శ్రీనివాస్, సిరిపురం శ్రీనివాస్, ఎల్ల మల్లేశం లను ఎన్నుకున్నారు.

# జూపేట ప్రాథమిక పాఠశాలలో నీటి ఎద్దడి

## త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న చిన్నారులు

## బాత్రూంకి పోవాలన్న నీటి సౌకర్యం లేదు

## పాఠశాలలకు సంబంధించిన నల్లకు వేరొక ఇంటికి కీ కలెక్షన్ ఇచ్చిన మునిసిపల్ సిబ్బంది





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** జోగిపేట పట్టణంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు, నీటి ఎద్దడి పెద్ద సమస్యగా మారింది, ఈ బడిలో సుమారు 152 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు, ఇదే పాఠశాలలో ఉన్నటువంటి ఉర్దూ మీడియం లోనూ 32, మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు, ఇందులో భాగంగా అంగన్వాడి కేంద్రంలో 15 మంది పిల్లలు స్కూలుకు వస్తున్నారు, సుమారు200 మంది పిల్లలకు, సరిపడా నీరు ఉండడం లేదు, మునిసిపల్ శాఖకు, పాఠశాల యాజమాన్యం, చెప్పిన దానిపై చర్య లెదు అని వాపోయారు, ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే రోజుల్లో, ఇంకా ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని, పాఠశాల యాజమాన్యం తెలియజేశారు, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి,నీటి కష్టాలను తీర్చాలని వారు కోరారు, స్కూల్ కు వచ్చే పైపులైన్ కు, టీ,తో వచ్చినా కనెక్షన్ తొలగించాలని, మున్సిపల్ కమిషనర్ కు తెలియజేయడం జరిగిందన్నారు అయినప్పటికీ అట్టి కలెక్టర్ మునిసిపల్ సిబ్బంది, తీసి వేయలేదని అన్నారు, దీనిపై వెంటనే స్పందించి, నీటి ఎద్దడిని తొలగించాలని పాఠశాల యాజమాన్యం కోరుతున్నారు.......

## ఇందిరా గాంధీకి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ నివాళులు

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎర్రగడ్డ డివిజన్ ఆనంద్ నగర్ లోనీ ఉన్న దివంగత భారతదేశపు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్. అనంతరం జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. భారతదేశ అభ్యున్నతి కోసం ఇందిరా గాంధీ గారు చేసిన అపూర్వ సేవలను జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ గారు కొనియాడారు.. దేశ నిర్మాణంలో ఆమె పాత్ర అమోఘమైందని..ప్రజల సంక్షేమమే ఆమె రాజకీయ జీవితం ప్రధాన ధ్యేయమైందని ఆయన అన్నారు..ఇందిరా గాంధీ నాయకత్వంలో జాతీయ భద్రత బలోపేతం కావడంతో పాటు.. వ్యవసాయ రంగం సహా పలు కీలక రంగాల్లో భారతదేశం స్వావలంబన దిశగా అడుగులు వేసిందని వారు పేర్కొన్నారు..

# వేములవాడ పట్టణ సెల్ పాయింట్ అసోసియేషన్ అధ్యక్షునిగా కోనమ్మ గారి రాము ఏకగ్రీవ ఎన్నిక.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ పట్టణ సెల్ పాయింట్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ సెల్ పాయింట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కోనమ్మ గారి రామును సెల్ పాయింట్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా పబ్బా ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా అంబటి మహేష్, నేరెళ్ల సాయి, కోశాధికారిగా నాగుల



వెంకటేశం, సంయుక్త కార్యదర్శులుగా తాటికొండ శ్రీనివాస్, చేపూరి ప్రాణవ్, సాదిక్, బత్తిని సంతోష్, కార్యవర్గ సభ్యులుగా ఏ దిగ తిరుపతి, దెబ్బేటి సంతోష్, ఎం. సాయి, బి .సురేందర్, షఫీ, పెంట రాజు, సలహాదారులుగా మంచాల శ్రీనివాస్, సిరిపురం శ్రీనివాస్, ఎల్ల మల్లేశం లను ఎన్నుకున్నారు.

# ఉద్యమకారుల గొంతుక అవ్వాలి
# గత ప్రభుత్వం విస్మరించింది

### ఈ ప్రభుత్వం నమ్మించి మోసం చేస్తుంది..
### మీరైనా స్పందించండి..
### జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు
### ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాబలం)** కవితమ్మ మీరైనా మా గొంతుక అవ్వండి.. మా వాయిస్ ను ప్రభుత్వానికి వినిపించేలా చూడండి అని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మెమొరాండం అందించారు. ఖమ్మంలోని అమరవీరుల స్థూపం వద్దకు వచ్చిన కవితతో కలసి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఉద్యమకారుల తరుపున తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య మాట్లాడుతూ.. ఉద్యమ నాయకుడిగా ఉన్న కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే అందరి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించాం.. ఉద్యమకారులను వాడుకోవాల్సిన కాడికి వాడుకుని వదిలేశారు. కనీసం అమరవీరుల కుటుంబాలను పలకరించిన పాపాన కూడా పోలేదు అని సోమయ్య అన్నారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన ఉద్యమ నాయకుడు నట్టేట వదిలేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మమల్ని గెలిపిస్తే ఉద్యమకారుల సమస్యలు తప్పక పరిష్కరిస్తామని, ఇళ్ల స్థలాలతో పాటు.., పింఛన్లు ఇస్తామని హామీ ఇస్తే.. రేవంత్ రెడ్డిని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కూడా నమ్మినం.. కానీ ఎవరో చెప్పిన మాటలు నమ్మి ఇతను కూడా కేసీఆర్ పందా లోనే ప్రయాణం చేస్తున్నాడు అని ఆరోపించారు. సుందరీకరణ పేరుతో మూసి నదిలో కోట్ల రూపాయలు పోస్తున్నారు. ఆదాల పోటీల పేరుతో లక్షల కోట్లు ఆగం చేయడానికి డబ్బులు ఉంటాయి. ఎవరైనా ఏదైనా అడిగితే కేసీఆర్ చేసిన అప్పులను గుర్తు చేస్తుంటారు అని, ఆరు గ్యారంటీలు అని తెలంగాణ ప్రజను మోసం చేస్తున్నారు అని ఆరోపించారు. ఉద్యమకారుల కుటుంబాలకు ఇవ్వడానికి మాత్రం చిల్లీ గవ్వ ఉండదు. ఇప్పటికైనా ప్రభుత్వం మెడలు వంచి మీరైనా మా తరుపున పోరాటం చేసి అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు న్యాయం జరిగేలా చూడాలని బత్తుల సోమయ్య కవితను కోరారు. వారి ఆవేదనను సానుకూలంగా విన్న కవిత మాట్లాడుతూ.. సోమన్న మీరు చెప్పిన ప్రతి విషయం నిజమే.. తప్పక మీ పక్షాన నిలబడతానని, మరోసారి కలసి ఎలా ముందుకు వెళ్ళాలో కార్యాచరణ చేద్దామని హామీ ఇచ్చారు. అనంతరం ఉద్యమకారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కృష్ణ, జంపాని అంజయ్య, తునికిపాటి చారి, కుక్క సత్యం, వడిత్యా రాజేష్ నాయక్, అంగిడి బిక్షం, అశోక్ సింగ్, ఉల్లోజు వెంకన్న, షేక్ అబ్జల్, బొలికొండ పాపయ్య, కుర్రి ముత్తయ్య, మంగీలాల్, ఎల్. రామస్వామి, సీతమ్మ, రామాంజనేయులు, మీగడ రామారావు, నేలపట్ల వీరబాబు, కాలింగ్ గురవయ్య, కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు సంక్షేమ ఫలాలు.

### వేములవాడలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.
### ముఖ్యఅతిథిగా పాల్గొన్న
### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.









**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ అర్బన్, రూరల్, మరియు వేములవాడ పట్టణ పరిధిలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది (సీఎంఆర్ఎఫ్), కళ్యాణ లక్ష్మి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. వేములవాడ అర్బన్ మండలానికి చెందిన 19 మందికి, రూరల్ మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అర్బన్ మండల పరిధిలో 23 మంది లబ్ధిదారులకు 9 లక్షల 10 పదివేల రూపాయలు , పట్టణ పరిధిలో 27 మంది లబ్ధిదారులకు 12 లక్షల 87 వేలు, రూరల్ పరిధిలో 27 మంది లబ్ధిదారులకు 9 లక్షల 97 వేల రూపాయల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు. దేశం కోసం ఇందిరమ్మ తన ప్రాణ త్యాగం చేశారని, ఆమె ఆలోచనల స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తున్నారని అని తెలిపారు. ఇందిరా అంటే ఇండియాల ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని కొనియాడారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు కేంద్రాలు నేటికి కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఉచిత విద్యుత్తు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, 10 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ పథకం, ఏకకాలంలో రైతులకు రుణమాఫీ ఇవ్వండి హామీలను అమలు చేయడం జరిగిందని వివరించారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో శ్రీరాంసాగర్, జూరాల, శ్రీశైల ప్రాజెక్టులు, నాగార్జునసాగర్, ఓ ఆర్ ఆర్, ఎయిర్పోర్ట్ వంటి అనేక కీలక ప్రాజెక్టులను కాంగ్రెస్ పార్టీ నిర్మించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో 60 సంవత్సరాల లో సుమారు 20 మంది ముఖ్యమంత్రులు చేయలేని అప్పును కెసిఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని, రాష్ట్రంలో 8 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, ప్రస్తుతము మహిళా స్వశక్తి సంఘ సభ్యులకు ఇందిరమ్మ చీరలను కూడా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని మోసం చేసిందని, కనీసం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఇండ్లు లేని వారికి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ కమిటీ సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాను ఆనాడు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నేడు అండగా నిలబడుతున్నానని వేములవాడ రాజన్న ఆలయాన్ని, పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నానని వెల్లడించారు. రానున్న రోజులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు ప్రతి ఒక్కరు అనగా నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల బిల్లులు అమలులో ఇచ్చిన హామీ విస్మరిస్తే, అసెంబ్లీని, ఎంపీల ఇండ్లను ముట్టడిస్తాం.

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం
### అధ్యక్షుడు పొలాస నరేందర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ నెలలో పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు సోమవారం జరిగిన తెలంగాణ క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడాన్ని బీసీ సాధికారిత సంఘం వ్యతిరేకిస్తూ బుధవారం రోజు ఉదయం 11 గంటలకు వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డులో గల ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో జిల్లా బిసి ముఖ్య నేతల సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా పోలాస నరేందర్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక ఎన్నికలలో, విద్య, ఉపాధి, ఉద్యోగాలలో చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా 42% రిజర్వేషన్లను కల్పించి తీరుతామని వాగ్దానాలు చేశారని, ఇప్పుడు కేంద్రం, కోర్టులు అడ్డుపడుతున్నాయని, ఇప్పటికిప్పుడు చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లతో ఎన్నికలు జరపడం అసాధ్యమని సోమవారం రోజున జరిగిన తెలంగాణ క్యాబినెట్లో పంచాయతీ ఎన్నికలు పార్టీ పరా రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా బీసీ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని, పార్టీపర రిజర్వేషన్లతో ఎన్నికలు వద్దే వద్దని, క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేనియెడల ఈనెల 21వ తేదీ నుండి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పొలాస నరేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ఈనెల 21న భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పిస్తామని, 23వ తేదీన అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామని, 25వ తేదీన పెద్ద ఎత్తున ధర్నా, రాస్తా రోకో వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అసెంబ్లీని, జాతీయ పార్టీల ఎంపీల ఇండ్లను ముట్టడిస్తామని, ఎంపీ పదవులకు రాజీనామాలకు ఒత్తిడి తెస్తామని, అవసరమైతే బిసి జేఏసీ ఆధ్వర్యంలో సామాజికవేత్తలు, కవులు, కళాకారులు, రచయితలు, మేధావులతో ఢిల్లీని దిగ్బంధిస్తామని పొలాస నరేందర్ అన్నారు.

పార్టీపర రిజర్వేషన్లతో పంచాయతీ ఎన్నికలు జరపాలన్న ఆలోచనను విరమించుకొని, అసెంబ్లీ సాక్షిగా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని, ప్రధానిని, రాష్ట్రపతిని కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఢిల్లీకి తీసుకువెళ్లి ఒత్తిడి పెంచి డిసెంబర్ 1 నుండి జరగనున్న పార్లమెంటు సమావేశాలలో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంటును స్తంభింపజేసి బీసీ బిల్లులు చట్టబద్ధంగా ఆమోదం పొందేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర సాధనల, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్, బిందేశ్వరి మండల్ ప్రసాద్ కమిషన్ స్ఫూర్తితో బీసీ ఉద్యమం ఉధృతం అవుతుందని నరేందర్ హెచ్చరించారు.

ఈ సమావేశంలో పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు తూప్కారి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు ఉయ్యాల భూమయ్య గౌడ్, చింతలకోటి రామస్వామి గౌడ్, ముద్రకొల గణేష్, కనపర్తి సుధాకర్, ఉడుతల లింగయ్య, బుర్ర లక్ష్మీరాజం, కత్రోజు ప్రభాకర్, లింగంపల్లి భీమ్రావు, రాజు, మ్యాన రాజేష్, కుంభం రవీందర్, ముద్ర కోల నరసయ్య, ముద్రకొల లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కు మావోయిస్టుల తరలింపు

ఏలూరులో 15 మంది మావోయిస్టులు అరెస్ట్ చేసిన ఘటనలో ఈరోజు ఉదయం ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ నుంచి విజయవాడ తరలించారు. ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ కు 15 మంది మావోయిస్టులను తరలించారు. వారికి మహిళా పోలీస్ స్టేషన్లో మెడికల్ టెస్ట్ లు నిర్వహించారు. తరువాత ఏలూరు జిల్లా కోర్టులో 15 మంది మావోయిస్టులను హాజరుపరిచారు.

## దాదాపు ఆరేళ్ళ తర్వాత...
## నాంపల్లి కోర్ట్ కు వైఎస్ జగన్

హైదరాబాద్ నవంబర్ 20న ఉదయం, 10:30గం లకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వ్యక్తిగతంగా నాంపల్లి కోర్ట్ కు హాజరు అవుతారని సమాచారం. తాను ముఖ్యమంత్రిగా ఉన్న ఐదు సంవత్సరాలు, ప్రతిపక్ష నాయకుడిగా గడచిన సంవత్సర కాలంగా... సెక్యూరిటీ, ట్రాఫిక్ వంటి కారణాలతో కోర్టుకు ఆయన హాజరు కాలేదు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com